RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రెంరెడ్డి

www.localguidenews.com

LGTV

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.

ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,287 | పేజీలు -12 | బుధవారం - 11 - నవంబర్ - 2026 | వెల రూ.2/-

ఐఓఏ కమిషన్ చైర్‌పర్సన్‌గా సింధు.. గర్వంగా ఉందన్న మంత్రి నారా లోకేశ్



సింధుకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన మంత్రి లోకేశ్

రెండుసార్లు ఒలింపిక్ పతక విజేతగా ఒక తరానికి స్ఫూర్తిగా నిలిచారని ప్రశంస

2లో



2లో

తెలంగాణలో పెరిగిన చలి తీవ్రత..

29 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

తెలంగాణలో రానున్న మూడు రోజుల పాటు తీవ్ర చలిగాలులు


కొన్ని జిల్లాల్లో 12 డిగ్రీల వరకు పడిపోనున్న రాత్రి ఉష్ణోగ్రతలు

ఈశాన్య దిశ నుంచి వీస్తున్న శీతల గాలులే ఉష్ణోగ్రతల పతనానికి కారణం

ప్రపంచ సంక్షోభాల్లో భారత్ వైపే చూపు..

మోదీ నాయకత్వంపై బీజేపీ వ్యాఖ్యలు

- మోదీకి ప్రపంచ నేతల్లో విస్తృత ఆదరణ ఉందన్న బీజేపీ
- గత 12 ఏళ్లలో భారత్ ప్రతిష్ఠ పెరిగిందని వెల్లడి
- విదేశాంగ అంశాలపై జాగ్రత్తగా మాట్లాడాలన్న కాంగ్రెస్
- భారత్-ఉక్రెయిన్ సంబంధాల బలోపేతంపై జెలెన్‌స్కీ-మోదీ చర్చ




ఢిల్లీ: ప్రపంచ దేశాల మధ్య యుద్ధాలు, ఉద్రిక్తతలు నెలకొన్నప్పుడు అందరి దృష్టి భారత్‌పైనే ఉంటోందని బీజేపీ పేర్కొంది. ప్రధాని నరేంద్ర మోదీకి ప్రపంచ నేతల్లో విస్తృత ఆదరణ ఉందని తెలిపింది. ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ మిగతా 2 లో

ఢిల్లీలో ప్రధాని మోదీ.. ఫాంహౌస్‌లో కేడీ..

అందులో కొట్టుకుపోవాలి

పాలమూరు జిల్లా ప్రాజెక్టులను పదేళ్లు పడావు పెట్టిండు

- పోలేపల్లి ఎల్లమ్మ మీద ఆన... ఎవరు అడ్డం పడ్డా తొక్కుకుంటూ వెళ్లి కొడంగల్ పాలాలు తడిపి తీరుతా..
- కేసీఆర్ చేసిన అప్పులు, తప్పులతో ఏడాదికి రూ.80 వేల కోట్లు వడ్డీకే...
- సీఎంగా బాధ్యత ఇచ్చినా పాలమూరు జిల్లా గుండెలపై తన్ని గజ్వేల్‌కు పోయిండు
- డిసెంబర్ నాటికి కృష్ణా జలాలు తెచ్చి కొడంగల్
- బీడు భూములను తడుపుతాం... ఏడాదికి సరిపడా బియ్యం ఉన్నాయి.. నీళ్లనే పాదుపుగా వాడండి



వికారాబాద్: 'సంక్రాంతి నుంచి నిర్వహించే ప్రజాబలం కార్యక్రమంతో సునామీ సృష్టిస్తా.. ఢిల్లీలోని మోదీ.. ఫామ్‌హౌస్‌లోని కేడీ ఇందులో కొట్టుకుపోవాలి. కొడంగల్ ప్రజల ఆశీర్వాదం ఉంటే మోదీనైనా.. కేడీనైనా ఎదిరిస్తా.. తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతా' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సోమ వారం సాయంత్రం పోలేపల్లి ఎల్లమ్మను దర్శించుకున్న ఆయన ఆలయం నుంచి రెండు కిలోమీటర్ల మేర పాదయాత్రగా వికారాబాద్ జిల్లా కొడంగల్ పరిధిలోని మిగతా 2 లో



2లో

మోదీ బస్తర్ ప్రసంగంపై రాహుల్ వ్యాఖ్యలకు బీజేపీ కౌంటర్.. రాంచందర్ రావు తీవ్ర విమర్శలు

- సాయుధ దళాలను గౌరవించడంలో కాంగ్రెస్, రాహుల్ వరుసగా విఫలమవుతున్నారన్న రాంచందర్ రావు
- నక్సల్స్ హింసను గానీ, పుల్వామా దాడిని గానీ ఖండించే ధైర్యం రాహుల్‌కు లేదని విమర్శ
- విదేశాలకు పారిపోకుండా పార్లమెంట్‌కు వచ్చి చర్చలో పాల్గొనాలని సూచన



2లో

ఓయూ వీసీ ప్రభుత్వానికి గులాంగిరి చేస్తున్నారు: కవిత

- ఉస్మానియా యూనివర్సిటీలో నాన్ టీచింగ్ ఉద్యోగుల మహాధర్నా
- సిబ్బంది ఆందోళనకు మద్దతు తెలిపిన కవిత
- వర్సిటీకి ఇస్తానన్న రూ.1,000 కోట్ల నిధులు ఎక్కడంటూ ప్రభుత్వాన్ని నిలదీసిన వైనం

హైదరాబాద్: హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ భవనం ఎదుట నాన్‌టీచింగ్ ఉద్యోగులు చేపట్టిన మిగతా 2 లో

రాజీవ్ రాజకీయాల్లోకి రావొద్దని వేడుకున్నా..

రాహుల్ విషయంలో అడ్డుకోలేదు

సోనియా 'బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్' పుస్తకం విడుదల

చిన్నప్పటి నుంచే రాహుల్‌కు రాజకీయాలంటే ఆసక్తి అని వెల్లడి

ముప్పని తెలిసినా రాజీవ్ రాజకీయాల్లో కొనసాగాడని వ్యాఖ్య

తండ్రి నిర్ణయాలను రాహుల్ గౌరవించేవాడని రాసిన సోనియా

అమేథీతో రాహుల్, ప్రియాంకకు ప్రత్యేక అనుబంధం ఉందని వెల్లడి



ఢిల్లీ: భర్త రాజీవ్ గాంధీ రాజకీయాల్లోకి రావడాన్ని తాను తీవ్రంగా వ్యతిరేకించానని, ఆయన ఆ రంగంలోకి వెళ్లవద్దని వేడుకున్నానని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ మిగతా 2 లో



2లో

కేసు కొట్టివేయాలని కోరుతూ హైకోర్టులో జగన్ పిటిషన్

పులివెందుల కేసును క్వాష్ చేయాలంటూ ఏపీ హైకోర్టులో జగన్ పిటిషన్


స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ రోజున ధర్నా చేసినందుకు నమోదైన కేసు

జగన్, అవినాశ్ రెడ్డి సహా సుమారు 70 మందిపై కోడ్ ఉల్లంఘన ఆరోపణలు

యువతకు భారీగా ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం

ఏపీ కేబినెట్ నిర్ణయాలు.. పలు ప్రాజెక్టులకు ఆమోదముద్ర

- సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ భేటీ
- కొత్త పారిశ్రామిక పాలసీలకు గ్రీన్ సిగ్నల్
- భారీ పరిశ్రమలకు ఏపీ కేబినెట్ ఆమోదముద్ర
- రూ.31,387 కోట్లతో ఏఎం ఇంటెలిజెన్స్ ఆధ్వర్యంలో 512 మెగావాట్ల గ్రీన్ ఇంటిగ్రేటెడ్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు
- భోగాపురంలో రిలయన్స్ గిగా స్కేల్ ఏఐ డేటా సెంటర్‌కు 25 ఎకరాలు, తిరుపతిలో డిక్సన్ టెక్నాలజీస్‌కు స్థలం కేటాయింపునకు ఆమోదం



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన వెలగపూడిలోని సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం లభించింది. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి, పెట్టుబడుల ఆకర్షణ, యువతకు భారీగా ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా కేబినెట్ పలు ప్రధాన ప్రాజెక్టులకు ఆమోద ముద్ర వేసింది. ఈ సమావేశంలో ఏపీజీసీ-ఎక్స్‌ఆర్ పాలసీ 2026-31, ఏపీ రోబోటిక్స్ - ఫిజికల్ ఏఐ విధానాలతో పాటు సెమీ కండక్టర్ పాలసీ సవరణలకు మిగతా 2 లో




2లో

పవన్ కల్యాణ్ వ్యక్తిగత వ్యవహారంపై టీడీపీ, వైసీపీ ప్రకటన.. పార్టీ కేడర్లకు కీలక ఆదేశాలు!

- పవన్ కల్యాణ్, అన్నా కొణిదెల విడిపోతున్నట్లు అధికారిక ప్రకటన
- ఇది తమ వ్యక్తిగత విషయమని, గోప్యతకు గౌరవం ఇవ్వాలని విజ్ఞప్తి
- ఈ అంశంపై స్పందించవద్దని కేడర్‌కు ఐటీడీపీ ఆదేశం
- వ్యక్తిగత విమర్శలు చేయొద్దంటూ వైసీపీ కూడా ప్రకటన
- రాజకీయాల్లో హుందాతనాన్ని ప్రదర్శించిన ప్రధాన పార్టీలు

ఏపీ వైపు మరో అల్పపీడనం.. దక్షిణ కోస్తా, రాయలసీమకు వర్షసూచన



2లో

- ఈనెల 13న ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడనున్న అల్పపీడనం
- 24 గంటల్లో బలపడి వాయుగుండంగా మారే అవకాశం
- దక్షిణ కోస్తా రాయలసీమ ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు
- నవంబర్ 14 మరియు 15 తేదీల్లో మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరిక
- తెలంగాణలో క్రమంగా పడిపోతున్న రాత్రి ఉష్ణోగ్రతలు

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com

ఐఓఏ కమిషన్ ఛైర్‌పర్సన్‌గా సింధు..
గర్వంగా ఉందన్న మంత్రి నారా లోకేశ్

అమరావతి: ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి, తెలుగు తేజం పీవీ సింధుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) అథ్లెట్స్ కమిషన్ ఛైర్‌పర్సన్‌గా సింధు ఎన్నికైన సందర్భంగా ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. "రెండు పర్యాయాలు ఒలింపిక్ పతకాలు సాధించి, బ్యాడ్మింటన్ కోర్టులో నవతరానికి స్ఫూర్తిగా నిలిచిన పీవీ సింధు.. ఇప్పుడు భారత క్రీడారంగంలో కీలక నాయకత్వ బాధ్యతలను చేపట్టడం గర్వకారణం. సింధూ, మీ విజయాలను చూసి ఆంధ్రప్రదేశ్ గర్విస్తోంది" అని లోకేశ్ తన సందేశంలో కొనియాడారు. క్రీడాకారిణిగా అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో మైలురాళ్లను అధిగమించిన ఆమె, ఇప్పుడు క్రీడా పరిపాలనలోనూ విజయవంతంగా రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కీలక బాధ్యతల్లో సింధు ఘన విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు లోకేశ్ పేర్కొన్నారు. సింధు ఈ నూతన పదవిని చేపట్టడం భారత క్రీడారంగానికి శుభపరిణామమని పలువురు క్రీడాభిమానులు, ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


కేసు కొట్టివేయాలని కోరుతూ హైకోర్టులో జగన్ పిటిషన్

అమరావతి: వైసీపీ అధినేత జగన్ రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు. పులివెందులలో తనపై నమోదైన క్రిమినల్ కేసును రద్దు చేయాలని (క్వాష్) కోరుతూ ఆయన న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ రోజున పులివెందుల మున్సిపల్ కార్యాలయం ఎదుట జగన్ నిరసన వ్యక్తం చేశారు. వైసీపీ పోలింగ్ ఏజెంట్లను బూత్‌లలోకి అనుమతించకుండా అడ్డుకుంటున్నారనే ఆరోపణలతో ఆయన అక్కడ ధర్నా చేపట్టారు. అయితే, ఎన్నికల ప్రవర్తనా నియమావళి (కోడ్) అమల్లో ఉన్న సమయంలో అనుమతి లేకుండా ఆందోళన నిర్వహించారంటూ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో జగన్‌తో పాటు కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి, సుమారు 70 మందిపై నిబంధనల ఉల్లంఘన కింద అభియోగాలు మోపారు. రాజకీయ కారణాలతోనే ఈ కేసు నమోదు చేశారని, అందువల్ల దీనిని కొట్టివేయాలని జగన్ తన పిటిషన్‌లో కోరారు. మరోవైపు, వైసీపీకి చెందిన పలువురు ఎమ్మెల్సీలు కూడా హైకోర్టులో క్వాష్ పిటిషన్లు దాఖలు చేశారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్‌ఈసీ) కార్యాలయం వద్ద నిరసన తెలిపినందుకు గాను ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, కల్పలతారెడ్డి, మురుగుడు హనుమంతరావు, రుహుల్లాలపై సూర్యారావుపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. తమపై పెట్టిన కేసును కూడా కొట్టివేయాలని వారు కోర్టును అభ్యర్థించారు. జగన్ దాఖలు చేసిన పిటిషన్‌తో పాటు వైసీపీ ఎమ్మెల్సీల పిటిషన్లపై ఏపీ హైకోర్టు విచారణ చేపట్టనుంది.

తెలంగాణలో పెరిగిన చలి తీవ్రత..
29 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

హైదరాబాద్: తెలంగాణ వ్యాప్తంగా చలి తీవ్రత ఒక్కసారిగా పెరిగింది. రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతలు వేగంగా పడిపోతుండటంతో ప్రజలు చలికి వణికిపోతున్నారు. రానున్న మూడు రోజుల పాటు రాష్ట్రంలో చలిగాలుల తీవ్రత మరింత ఎక్కువగా ఉండే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని 29 జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. వాతావరణ శాఖ వివరాల ప్రకారం... జోగులాంబ గద్వాల, ఖమ్మం, సూర్యాపేట, జనగామ మినహా మిగిలిన అన్ని జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 15 డిగ్రీల కంటే తక్కువకు పడిపోయే అవకాశం ఉంది. ముఖ్యంగా సంగారెడ్డి, మెదక్, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, నిర్మల్, వనపర్తి జిల్లాల్లో చలి తీవ్రత మరింత అధికంగా ఉంటుందని, అక్కడ ఉష్ణోగ్రతలు దాదాపు 12 డిగ్రీల వరకు పడిపోవచ్చని అధికారులు పేర్కొన్నారు. ఇప్పటికే ఆదిలాబాద్ జిల్లాలోని నేరెడుగొండలో అత్యల్పంగా 14.7 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డైంది. దేశంలోని ఈశాన్య ప్రాంతాల నుంచి తక్కువ ఎత్తులో వీస్తున్న చల్లని గాలుల ప్రభావం వల్లే రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. ఈ మూడు రోజుల పాటు తెల్లవారుజాము నుంచి ఉదయం వరకు పలు ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కమ్ముకునే అవకాశముంది. దీనివల్ల దృశ్యమానత (విజిబిలిటీ) తగ్గి రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని అధికారులు తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, అటవీ మార్గాల్లో రాకపోకలు సాగించే వాహనదారులు ఉదయం వేళల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

క్లింటన్ ఆకర్షణీయమైన మహిళలను దొంగచాటుగా
గమనించడం చూశాను: సోనియా గాంధీ



ఢిల్లీ: కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ (సీపీపీ) ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ తన ఆత్మకథ 'బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్'లో కుటుంబ, వ్యక్తిగత, అంతర్జాతీయ అంశాలపై ఎన్నో కీలక విషయాలను పంచుకున్నారు. 2000 సంవత్సరంలో అప్పటి అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ భారత పర్యటనకు సంబంధించిన పలు ఆసక్తికర జ్ఞాపకాలను కూడా సోనియా గాంధీ పుస్తకంలో ప్రస్తావించారు. అప్పట్లో ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి ఏర్పాటు చేసిన అధికారిక విందులో క్లింటన్ ప్రవర్తనను ఆమె గమనించిన తీరును వివరించారు. అప్పటికే మోనికా లెవిన్స్కీ వివాదం సద్దుమణిగినప్పటికీ, 'పాత అలవాట్లు అంత త్వరగా పోవు' అన్నట్లుగా విందులో ఉన్న ఆకర్షణీయమైన మహిళలను క్లింటన్ చాటుగా గమనిస్తూ ఉండటాన్ని తాను చూశానని ఆమె రాశారు. అలాగే కశ్మీర్ అంశాన్ని క్లింటన్ ఒక ప్రమాదకరమైన 'న్యూక్లియర్ ఫ్లాష్‌పాయింట్'గా అభివర్ణించారని తెలిపారు. వీరితో పాటు 2008లో ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు నికోలస్ సర్కోజీ భారత్ పర్యటన, ఆ తర్వాత ఆయన కార్లా బ్రూనీతో కలిసి వచ్చిన సందర్భాలను, బ్రిటన్ ప్రిన్సెస్ డయానాతో తనకు గల పరిచయాన్ని కూడా సోనియా ఈ పుస్తకంలో విస్తృతంగా వివరించారు. ముఖ్యంగా 1992లో భారత్ వచ్చినప్పుడు డయానాలోని విషాదం, తన తల్లితో డయానా ఇటాలియన్‌లో మాట్లాడిన తీరు, లండన్‌లోని ఓ హెయిర్ డ్రెస్సర్ వద్ద డయానాను అనుకోకుండా కలిసినప్పుడు జరిగిన చిన్నపాటి సంభాషణలను సోనియా గాంధీ తన ఆత్మకథలో నెమరువేసుకున్నారు. ముఖ్యంగా తన తోడికోడలు, ప్రస్తుత బీజేపీ నాయకురాలు మేనకా గాంధీతో ఉన్న సంబంధాలు, కాలక్రమంలో అవి ఎలా క్షీణించాయనే విషయాన్ని ఆమె వివరంగా ప్రస్తావించారు. 1973 చివరి నాటికి సంజయ్ గాంధీ ద్వారా మేనక కుటుంబానికి పరిచయమయ్యారని, అప్పట్లో ఆమె ఎంతో ఉత్సాహవంతురాలైన చురుకైన అమ్మాయి అని సోనియా పేర్కొన్నారు. ఏడాది తిరిగేసరికి 18 ఏళ్ల వయసులో మేనక, సంజయ్ వివాహం జరిగిందని, తొలినాళ్లలో మేనక రాక ఇంట్లో ఎంతో ఆహ్లాదకరమైన మార్పు తెచ్చిందని గుర్తుచేసుకున్నారు. ప్రియాంకా గాంధీ తరచూ తన పిన్ని గదికి వెళ్లి ఆమె చెప్పే కథలను ఎంతో ఆసక్తిగా వినేవారని తెలిపారు. అయితే క్రమంగా ఇంట్లోని పరిస్థితులు మారడం ప్రారంభించాయని సోనియా వివరించారు. ఇంట్లోని సిబ్బంది తనను 'బహురాణి' అని, మేనకను 'ఛోటీ బహు' అని పిలిచేవారని, అత్తగారు ఇందిరా గాంధీ ఇద్దరినీ సమానంగా చూసినప్పటికీ, మేనక ఆ సంబోధనలను తనను కించపరిచేలా ఉన్నట్లు భావించేవారని తెలిపారు. సంజయ్, మేనకల మధ్య మనస్పర్థలు క్రమంగా తీవ్రస్థాయికి చేరి, నాలుగు గోడల దాటి బయటకు వచ్చేవని రాశారు. కోపం వచ్చినప్పుడు మేనక ఇందిరా గాంధీ సమక్షంలోనే ఇంట్లో మాట్లాడకూడని అసభ్య పదజాలాన్ని ఉపయోగించేవారని, అది తమకు తీవ్ర దిగ్భ్రాంతి కలిగించేదని పేర్కొన్నారు. 1977 ఎమర్జెన్సీ తర్వాత జరిగిన ఎన్నికల్లో ఇందిరా గాంధీ, సంజయ్ గాంధీ ఓటమి పాలైన నేపథ్యంలో మేనక ప్రభావం వల్ల రాజీవ్, సంజయ్ సోదరుల మధ్య దూరం పెరిగిందని సోనియా వివరించారు. సంజయ్ మొండితనం, తొందరపాటు నిర్ణయాలే ఆ ఘోర పరాజయానికి కారణమని రాజీవ్ ఆగ్రహం వ్యక్తం చేయగా, మేనక జోక్యం చేసుకోవడంతో కుటుంబంలో విభేదాలు మరింత పెరిగాయన్నారు.

1980 జూన్ 23న విమాన ప్రమాదంలో సంజయ్ గాంధీ మరణించిన తర్వాత పరిస్థితులు మరింత విషమించాయి. కేవలం 23 ఏళ్ల వయసు ఉన్న మేనకకు అప్పుడే క్రియాశీల రాజకీయ బాధ్యతలు అప్పగించడం తొందరపాటు అవుతుందని, పైగా మూడు నెలల పసికందు ఉన్నందున ఓపిక పట్టాలని ఇందిరా గాంధీ భావించారు. కానీ 1981 మార్చిలో ఆరెస్సెస్, రాజకీయ ప్రత్యర్థులకు చెందిన వసుంధర రాజే ఇంట్లో వరుణ్ గాంధీ మొదటి పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం వివాదానికి దారితీసింది. ఆ తర్వాత ఇందిరా గాంధీ లండన్ పర్యటనలో ఉండగానే మేనక తన సామాన్లు సర్దుకుని, ఇందిరపై తీవ్ర ఆరోపణలు చేస్తూ ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయారని సోనియా పేర్కొన్నారు.

తొలి బిడ్డ మరణం.. గుండె పగిలిన విషాదం

తోడికోడలితో విభేదాల అంశాన్ని ప్రస్తావించిన అనంతరం, తన వైవాహిక జీవితంలో ఎదురైన అత్యంత తీవ్రమైన వ్యక్తిగత విషాదాన్ని సోనియా గాంధీ గుర్తుచేసుకున్నారు. రాహుల్ గాంధీ పుట్టడానికి ఏడాది ముందు, అంటే 1969 జనవరి 18న నెలలు నిండకుండానే తమకు తొలి సంతానంగా పండంటి మగబిడ్డ జన్మించాడని తెలిపారు. నల్లటి జుట్టు, సన్నటి వేళ్లతో ఎంతో అందంగా కనిపించిన ఆ బిడ్డను చూసి తాము ఎంతగానో మురిసిపోయామని, అయితే ఆ ఆనందం కొన్ని గంటలకే ఆవిరైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంక్యుబేటర్‌లో ఉన్న ఆ చిన్నారి హఠాత్తుగా కన్నుమూశాడన్న వార్త తమను తీవ్ర దిగ్భ్రాంతికి, శోకసంద్రానికి గురిచేసిందని పేర్కొన్నారు. ఆ వార్త వినగానే తాను, రాజీవ్ గాంధీ తట్టుకోలేక కన్నీరుమున్నీరయ్యామని, అప్పటికే ప్రధానిగా అధికారిక పర్యటనల్లో ఉన్న ఇందిరా గాంధీ వెంటనే పర్యటనలను రద్దు చేసుకుని ఆసుపత్రికి చేరుకున్నారని తెలిపారు. కళ్లు వాచిపోయి, ఎర్రబడిన స్థితిలో ఇందిర తమను హత్తుకుని ఓదార్చారని రాశారు. ఆ సమయంలో సంప్రదాయం ప్రకారం బిడ్డ భౌతికకాయాన్ని నదిలో కలపడానికి తాను అంగీకరించలేదని, దీంతో దక్షిణ ఢిల్లీలోని మెహ్రౌలీలో ఉన్న ఫిరోజ్ గాంధీ వ్యవసాయ క్షేత్రంలో బొగన్‌విల్లా పూల చెట్టు కింద ఖననం చేశామని వెల్లడించారు. చాలా కాలం పాటు తాము అక్కడికి వెళ్లిన ప్రతిసారీ ఆ చెట్టు వద్ద ఒక పువ్వును ఉంచి నివాళులర్పించేవారమని ఆమె గుర్తుచేసుకున్నారు.

ఢిల్లీలో ప్రధాని మోదీ.. ఫాంహౌస్‌లో కేడీ.. అందులో కొట్టుకుపోవాలి

వికారాబాద్: 'సంక్రాంతి నుంచి నిర్వహించే ప్రజాబలం కార్యక్రమంతో సునామీ సృష్టిస్తా.. ఢిల్లీలోని మోదీ.. ఫామ్‌హౌస్‌లోని కేడీ ఇందులో కొట్టుకుపోవాలి. కొడంగల్ ప్రజల ఆశీర్వాదం ఉంటే మోదీనైనా.. కేడీనైనా ఎదిరిస్తా.. తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతా' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం పోలేపల్లి ఎల్లమ్మను దర్శించుకున్న ఆయన ఆలయం నుంచి రెండు కిలోమీటర్ల మేర పాదయాత్రగా వికారాబాద్ జిల్లా కొడంగల్ పరిధిలోని లగచర్లలో ఏర్పాటు చేసిన రైతు మహాసభకు చేరుకుని మాట్లాడారు. ఈ సందర్భంగా రూ.9,100 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. 'ఆనాడు పార్లమెంటు ఎన్నికల్లో గెలిపించిన కేసీఆర్ పాలమూరు ప్రాజెక్టులు పూర్తి చేస్తారని నమ్మాం.. తెలంగాణ రావాలని.. కష్టాలు తీరాలని కనిపించిన దేవుడికల్లా దండం పెట్టాం.. తెలంగాణ వచి?చనా.. ముఖ్యమంత్రిగా బాధ్యత ఇచ్చినా పాలమూరు జిల్లా గుండెలపై తన్ని గజ్వేల్‌కు పోయిండు. భుజాలపై మోసిన పాలమూరు జిల్లా ప్రాజెక్టులను పదేళ్లు పడావు పెట్టిండు. కక్షగట్టి పాలమూరు అభివృద్ధిని అడ్డుకున్నాడు. కేసీఆర్ చేసిన అప్పులకు, తప్పులకు ప్రతీ సంవత్సరం రూ.80 వేల కోట్లు చెల్లిస్తున్నాం. 34 నెలల్లో రూ.2 లక్షల కోట్లకుపైగా వడ్డీ చెల్లించాం' అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. 'కేసీఆర్ మాట్లాడదాం అంటే రాడు.. ఆయన తింటే బకాసురుడు.. పంటే కుంభకర్ణుడు.. మక్తల్--నారాయణపేట--కొడంగల్ ఎత్తిపోతల పనులు మేం మొదలుపెడితే.. కేసీఆర్, కేటీఆర్ అడ్డుకుంటామంటున్నారు. ఆనాడు కొడంగల్ బిడ్డలు చదువుకోవాలంటే పక్క జిల్లాలకు, పక్క రాష్ట్రాలకు వెళ్లాల్సి ఉండేది... ఉపాధి కోసం పుణే, ముంబైకి వలసలు వెళ్లేవారు. కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా చేసి.. ఉన్నత చదువులకు కొడంగల్ వచ్చేలా చేసుకుంటున్నం. కొడంగల్ అభివృద్ధి జరుగుతుంటే కొందరు ఏడుపులు మొదలు పెట్టిండ్రు.. ఇవాళ రూ.9 వేల కోట్లతో కొడంగల్‌లో అభివృద్ధి పనులు ప్రారంభించుకున్నం. రాబోయే రోజుల్లో వేల కోట్ల పెట్టుబడులు తెచ్చి అభివృద్ధి పథంలో నడిపిస్తాం' అని రేవంత్‌రెడ్డి చెప్పారు. జర్నలిస్టులు అధైర్యపడొద్దని, మీ సమస్యలు, సాదకబాదకాలు తనకు తెలుసని వాటిని పరిష్కరించే బాధ్యత తనదేనని సీఎం హామీ ఇచ్చారు. 'ఇన్నేళ్లు ఏ దేవుడూ మన కష్టాలు వినలేదు... 2023లో ముక్కోటి దేవతల ఆశీస్సులతో.. కొడంగల్ బిడ్డల ఆత్మగౌరవాన్ని నిలబెట్టే అవకాశం దక్కింది. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన క్షణం నుంచి ఏ ఒక్కరోజైనా సెలవు తీసుకోలేదు. పదేళ్లలో కేసీఆర్ రూ.8 లక్షల 11 వేల కోట్లు అప్పు పెట్టి ఫామ్‌హౌస్‌లో పడుకున్నడు. నాకు అప్పు చేసే అలవాటు లేదు.. అబద్ధాలు చెప్పే అలవాటు అసలే లేదు.. ప్రభుత్వ ఉద్యోగుల కష్టాలు చూసి 11 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తారీఖున జీతాలు ఇవ్వాలని ఆలోచన జేసినం. 2024 జనవరి నుంచి ప్రతీ నెల మొదటి తారీఖున జీతాలు పడుతున్నాయి' అని రేవంత్‌రెడ్డి చెప్పారు. 'మేం లిఫ్ట్ ఇరిగేషన్ పనులు చేసుకుంటే మీకు కడుపుమంట ఎందుకు? డిసెంబర్ నాటికి కృష్ణా జలాలు తెచ్చి కొడంగల్ బీడు భూములను తడుపుతాం. కొడంగల్ భూముల్లో పచ్చని పంటలు పండేలా చేసే బాధ్యత నాది.. ఇది పోలేపల్లి ఎల్లమ్మతల్లిపై ఆన.. ఎవరు అడ్డమొచ్చినా.. అడ్డు వచ్చిన వారిని తొక్కుకుంటూ కొడంగల్‌కు కృష్ణా జలాలు తెస్తాం.. లక్ష ఎకరాల రైతు భూములు పారిస్తాం' అరని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

'జెడ్పీటీసీ చేసిన.. ఎమ్మెల్సీ చేసిన.. ఎమ్మెల్యే చేసిన .. జెడ్పీటీసీ నుండి సీఎం వరకు నా ప్రజలు నాకు అన్నీ ఇచ్చారు.. ఇక తిరిగి ఇచ్చే బాధ్యత నాది.. వారికి కష్టాలు తీరుస్తా.. అండగా ఉంటా.. వారికి కావాల్సినవన్నీ ఇచ్చి వారి రుణం తీర్చుకుంటా. బూర్గుల రామకృష్ణారావు నుంచి ఇప్పటివరకు ఎంతో మంది పాలమూరు జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించినా ఈ ప్రాంతంలో వలసలు ఆగలేదు. మన ప్రాజెక్టులు పూర్తి కాలేదు. మన పొలాలకు నీళ్లు అందించలేదు. ఈ 75 ఏళ్లలో ఒకరిని అడిగే పరిస్థితే తప్ప కావాల్సింది చేసే సమయం రాలేదు' అని సీఎం తెలిపారు. ఎల్‌నినోను కలిసి కట్టుగా ఎదుర్కొందామని, ఎవరు అధైర్య పడవద్దని పిలుపునిచ్చారు. కరువు కాలంలో మీతో ఉంటా.. ప్రతి నియోజకవర్గంలో ఇలాంటి మీటింగులు పెడతానని చెప్పారు. ఏడాదికి సరిపడా బియ్యం మనకు అందుబాటులో ఉన్నాయని, నీళ్లనే కాస్త పొదుపుగా వాడుకోవాలని సూచించారు.

రాజీవ్ రాజకీయాల్లోకి రావొద్దని వేడుకున్నా.. రాహుల్ విషయంలో అడ్డుకోలేదు

ఢిల్లీ: భర్త రాజీవ్ గాంధీ రాజకీయాల్లోకి రావడాన్ని తాను తీవ్రంగా వ్యతిరేకించానని, ఆయన ఆ రంగంలోకి వెళ్లవద్దని వేడుకున్నానని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ వెల్లడించారు. అయితే కుమారుడు రాహుల్ గాంధీ రాజకీయాల్లోకి రావాలనుకున్నప్పుడు మాత్రం తాను అడ్డుకోలేదని తెలిపారు. తన జీవిత ప్రయాణాన్ని వివరిస్తూ రాసిన 'బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్' పుస్తకంలో ఈ విషయాలను ప్రస్తావించారు. ఈ పుస్తకం మంగళవారం ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది. రాహుల్‌కు చిన్నప్పటి నుంచే రాజకీయాలపై ఆసక్తి ఉండేదని సోనియా గుర్తుచేసుకున్నారు. ముప్పు ఉందని తెలిసినా రాజీవ్ ధైర్యంగా రాజకీయాల్లో కొనసాగిన తీరును రాహుల్ గౌరవించేవారని తెలిపారు.

రాజీవ్ రాజకీయాల్లోకి వెళ్లవద్దని దశాబ్దాల క్రితమే తాను వేడుకున్నానని, ఆ నిర్ణయం వల్ల కుటుంబం కూడా ప్రమాదకరమైన పరిస్థితుల్లోకి వెళ్లాల్సి వస్తుందని ఆందోళన చెందానని పుస్తకంలో రాశారు. తండ్రి రాజకీయాల్లో కొనసాగడంపై రాహుల్ విభేదించిన సందర్భాలు కూడా ఉన్నాయన్నారు. అయినప్పటికీ రాజీవ్ విలువలు, ధైర్యం పట్ల ఆయనకు ఎంతో గౌరవం ఉండేదని పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని అమేథీ నియోజకవర్గంతో రాహుల్, ప్రియాంక గాంధీ వాద్రాలకు విడదీయలేని అనుబంధం ఉందని సోనియా తెలిపారు. రాహుల్‌ను చిన్నతనంలోనే రాజీవ్ పలుమార్లు అమేథీకి తీసుకెళ్లారని, గ్రామీణ ప్రాంతాల వాస్తవ పరిస్థితులను దగ్గరగా పరిచయం చేసేందుకు కూడా ప్రయత్నించారని గుర్తుచేసుకున్నారు. ప్రియాంక కూడా కుటుంబం పోటీ చేసిన ప్రతి ఎన్నికలో అమేథీలోనే ఉండి పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు దగ్గరయ్యారని చెప్పారు. అయితే ఆ సమయంలో ప్రియాంక ప్రధానంగా తన పిల్లల పెంపకం, బౌద్ధ అధ్యయనాల్లో పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లొమా పూర్తి చేయడంపై దృష్టి పెట్టారని సోనియా వివరించారు. రాహుల్ విదేశాల నుంచి భారత్‌కు వచ్చినప్పుడల్లా తాను లేదా ప్రియాంకతో కలిసి అమేథీకి వెళ్లేవారని తెలిపారు. ఆ పర్యటనల సమయంలోనే అక్కడి ప్రజలతో మరింతగా మమేకమై, వారి తరఫున పనిచేయాలనే ఆసక్తి రాహుల్‌లో పెరిగిందని పేర్కొన్నారు. కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో రాహుల్ ఎంఫిల్ కోసం డెవలప్‌మెంట్ స్టడీస్ ఎంచుకున్నారని సోనియా తెలిపారు. విదేశాల్లో ఉద్యోగం చేస్తున్న సమయంలోనూ భారత్‌లో రాజకీయ పరిణామాలను నిశితంగా గమనించేవారని చెప్పారు. రాహుల్ క్రియాశీల రాజకీయాల్లోకి రావాలని పార్టీ నేతలు బలంగా కోరారని, ఆ నిర్ణయం తీసుకుంటే ఆయన జీవన విధానం పూర్తిగా మారిపోతుందని వివరించారు. ప్రజా జీవితంలోకి వచ్చాక ప్రతి అడుగునా పరిశీలన, విమర్శలు ఎదుర్కోవాల్సి ఉంటుందని రాహుల్‌కు తెలుసన్నారు. తనతో, ప్రియాంకతో చర్చించిన తర్వాత, చాలాసేపు ఆలోచించి ఆయన రాజకీయాల్లోకి రావాలని నిర్ణయించుకున్నారని సోనియా వెల్లడించారు. 2004 మార్చిలో అమేథీ నుంచి పోటీ చేస్తానని రాహుల్ ప్రకటించారు. సోనియా గాంధీ పక్కనే ఉన్న రాయ్‌బరేలీ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగారు. తొలి ఎన్నికలోనే రాహుల్ భారీ మెజార్టీతో గెలిచారని సోనియా పేర్కొన్నారు. అనంతరం తన బాధ్యతలను ఉత్సాహంగా స్వీకరించి, రాజీవ్ గాంధీ తరహాలో గ్రామీణ అమేథీలో పరిశ్రమలు, వ్యాపార సంస్థల ఏర్పాటుకు కృషి చేశారని తెలిపారు.

యువతకు భారీగా ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన వెలగపూడిలోని సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం లభించింది. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి, పెట్టుబడుల ఆకర్షణ, యువతకు భారీగా ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా కేబినెట్ పలు ప్రధాన ప్రాజెక్టులకు ఆమోద ముద్ర వేసింది. ఈ సమావేశంలో ఏవీజీసీ-ఎక్స్‌ఆర్ పాలసీ 2026-31, ఏపీ రోబోటిక్స్ - ఫిజికల్ ఏఐ విధానాలతో పాటు సెమీ కండక్టర్ పాలసీ సవరణలకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విశాఖ జిల్లా భీమునిపట్నంలో రూ.31,387 కోట్లతో ఏఎం ఇంటెలిజెన్స్ ఆధ్వర్యంలో 512 మెగావాట్ల గ్రీన్ ఇంటిగ్రేటెడ్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. నాయుడుపేటలో రూ.4,000.20 కోట్లతో కార్బన్ కాస్మో బ్యాటరీ మెటీరియల్ తయారీ ప్లాంట్ ఏర్పాటుకు మార్గం సుగమమైంది. అలాగే భోగాపురంలో రిలయన్స్ గిగా స్కేల్ ఏఐ డేటా సెంటర్‌కు 25 ఎకరాలు, తిరుపతిలో డిక్సన్ టెక్నాలజీస్‌కు స్థలం కేటాయింపునకు ఆమోదం లభించింది. అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో రూ.570.20 కోట్లతో ఈపాక్ యూనిట్ కు ఆమోదముద్ర వేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా 2,565 మందికి ఉపాధి లభించనుంది. పశ్చిమ గోదావరిలో రూ.236.92 కోట్లతో రవళి స్పిన్నర్స్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ ప్రాజెక్టు ద్వారా 1,569 మందికి ఉపాధి లభించనుంది. నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్కులో హెటిరో సంస్థలకు 173.82 ఎకరాలు కేటాయించారు. మరోవైపు, రాష్ట్రంలో రోడ్డు భద్రత కోసం డీజీపీ ఆధ్వర్యంలో ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటు, తిరుమల శ్రీవారి ఆలయంలో 'ప్రధాన సన్నిధి యాదవ', 'సన్నిధి యాదవ' పోస్టుల సృష్టికి కేబినెట్ నిర్ణయించింది. థర్మల్ విద్యుత్‌కు ప్రత్యామ్నాయంగా ఎస్‌ఎంఆర్ టెక్నాలజీతో అణు విద్యుత్ ప్లాంట్ల సాధ్యాసాధ్యాల పరిశీలనకు, రాజధాని పరిధిలోని శాఖమూరులో కేంద్రీయ విద్యాలయానికి భూ కేటాయింపునకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది.

ప్రపంచ సంక్షోభాల్లో భారత్ వైపే చూపు..
మోదీ నాయకత్వంపై బీజేపీ వ్యాఖ్యలు

ఢిల్లీ: ప్రపంచ దేశాల మధ్య యుద్ధాలు, ఉద్రిక్తతలు నెలకొన్నప్పుడు అందరి దృష్టి భారత్‌పైనే ఉంటోందని బీజేపీ పేర్కొంది. ప్రధాని నరేంద్ర మోదీకి ప్రపంచ నేతల్లో విస్తృత ఆదరణ ఉందని తెలిపింది. ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్స్కీతో మోదీ ఫోన్‌లో మాట్లాడిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేసింది. బీజేపీ ఎంపీ ప్రవీణ్ ఖండేల్వాల్ మాట్లాడుతూ.. గత 12 ఏళ్లలో భారత ప్రతిష్ఠను మోదీ పెంచారని అన్నారు. ప్రపంచంలో ఏ సంక్షోభం తలెత్తినా, రెండు దేశాల మధ్య యుద్ధ పరిస్థితులు ఏర్పడినా అంతర్జాతీయ సమాజం భారత్ వైపు చూస్తోందని చెప్పారు. జెలెన్స్కీతో తాజా సంభాషణ దీనికి నిదర్శనమని పేర్కొన్నారు. అయితే ఈ అంశంపై కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ మసూద్ భిన్నంగా స్పందించారు. అంతర్జాతీయ రాజకీయాల్లో భారత్ ఉన్న స్థానం దృష్ట్యా ఇలాంటి అంశాలపై చాలా జాగ్రత్తగా మాట్లాడాలని సూచించారు. జెలెన్స్కీతో సోమవారం ఫోన్‌లో మాట్లాడిన వివరాలను మోదీ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. భారత్-ఉక్రెయిన్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని ఇరువురు నేతలు నిర్ణయించినట్లు తెలిపారు. ఉక్రెయిన్‌లో కొనసాగుతున్న యుద్ధం, మానవతా సమస్యలు, శాంతి ప్రయత్నాలపై చర్చించినట్లు పేర్కొన్నారు. యుద్ధానికి శాంతియుత పరిష్కారం లభించేలా భారత్ అన్ని విధాలా సహకరిస్తుందని స్పష్టం చేశారు. మరోవైపు, అబుదాబిలో జరగనున్న శాంతి చర్చలకు ముందు తాజా పరిణామాలను మోదీకి వివరించినట్లు జెలెన్స్కీ తెలిపారు. చర్చల కోసం ఉక్రెయిన్ సిద్ధమవుతోందని చెప్పారు. ఉద్రిక్తతలు తగ్గించేందుకు రష్యా కూడా ముందుకు రావాలని కోరారు. యుద్ధాన్ని కొనసాగించడం కంటే ముగించడమే ముఖ్యమని మోదీ గతంలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు చెప్పారని గుర్తుచేశారు.

పవన్ కల్యాణ్ వ్యక్తిగత వ్యవహారంపై టీడీపీ, వైసీపీ ప్రకటన.. పార్టీ కేడర్లకు కీలక ఆదేశాలు!

అమరావతి: ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్, ఆయన అర్ధాంగి అన్నా కొణిదెల తమ వైవాహిక బంధానికి ముగింపు పలుకుతున్నట్లు ప్రకటించడం తెలిసిందే. తాము పరస్పర అంగీకారంతో, గౌరవంతో విడిపోవాలని నిర్ణయించుకున్నామని ఒక ప్రకటనలో తెలిపారు. తమ పిల్లల పట్ల బాధ్యతాయుతమైన తల్లిదండ్రులుగా కొనసాగుతామని, స్నేహితులుగా ఉంటామని స్పష్టం చేశారు. ఈ సున్నితమైన సమయంలో తమ వ్యక్తిగత గోప్యతను గౌరవించాలని వారు కోరారు. పవన్ కల్యాణ్ వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఈ పరిణామంపై అధికార కూటమిలో భాగమైన తెలుగుదేశం పార్టీ అనుబంధ విభాగం ఐటీడీపీ (ఋణూ) స్పందించింది. ఎవరి వ్యక్తిగత జీవితంపైనా స్పందించవద్దని పేర్కొంది. కూటమి పార్టీల నేతలతో పాటు వైసీపీ నేతల వ్యక్తిగత జీవితాలపై కూడా ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేసినా సహించేది లేదని స్పష్టం చేసింది. ఐటీడీపీకి అనుబంధంగా ఉన్న ఏ సోషల్ మీడియా ఖాతా నుంచైనా ఇలాంటి వ్యాఖ్యలు వస్తే కఠిన క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఇతరులను కించపరిచేలా చేసే వ్యక్తిగత అభిప్రాయాలతో తమకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసింది. అటు ప్రధాన ప్రతిపక్షమైన వైసీపీ కూడా హుందాగా స్పందించింది. రాజకీయ నాయకుల వ్యక్తిగత జీవితాలపై ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దని తమ పార్టీ నేతలు, కార్యకర్తలు, సోషల్ మీడియా విభాగాలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందనేది ఆ ప్రకటన సారాంశం. "ఒక రాజకీయ నాయకుడి వ్యక్తిగత విషయానికి సంబంధించిన చర్చలు సోషల్ మీడియాలో జరుగుతున్నట్లు గమనించాము. ఇది పూర్తిగా వారి వ్యక్తిగత విషయం. కాబట్టి సంబంధిత వ్యక్తుల గోప్యతను గౌరవించాలి. బహిరంగ వేదికలపై మాట్లాడేటప్పుడు విచక్షణ పాటించాలి. ఈ విషయంలో పార్టీ నేతలు, ప్రతినిధులు, కేడర్, సోషల్ మీడియా కార్యకర్తలు కొన్ని సూచనలు పాటించాలి" అని ఆ ప్రకటనలో పేర్కొంది. సాధారణంగా రాజకీయ ప్రత్యర్థుల వ్యక్తిగత జీవితాలను లక్ష్యంగా చేసుకుని విమర్శలు, ట్రోలింగ్స్ జరిగే ప్రస్తుత రాజకీయాల్లో పవన్ విషయంలో వైసీపీ, టీడీపీ తీసుకున్న ఈ నిర్ణయం ఏపీ రాజకీయాల్లో ఒక కొత్త, ఆరోగ్యకరమైన సంప్రదాయానికి తెరలేపినట్లుగా రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. వ్యక్తిగత దాడులకు దూరంగా ఉంటూ, విధానపరమైన అంశాలపైనే దృష్టి సారించాలనే సందేశాన్ని ఈ పార్టీలు తమ కేడర్‌కు బలంగా పంపినట్లయింది.

ఓయూ వీసీ ప్రభుత్వానికి గులాంగిరి చేస్తున్నారు: కవిత

హైదరబాద్: హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ భవనం ఎదుట నాన్‌టీచింగ్ ఉద్యోగులు చేపట్టిన మహాధర్నాకు తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మంగళవారం మద్దతు తెలిపారు. కాంట్రాక్ట్ సిబ్బంది సర్వీసుల క్రమబద్ధీకరణతో పాటు దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు చేపట్టిన ఈ ఆందోళనలో ఆమె స్వయంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించిన కవిత... రాష్ట్ర ప్రభుత్వంపై, విశ్వవిద్యాలయ ఉపకులపతి (వీసీ)పై తీవ్ర విమర్శలు గుప్పించారు. విశ్వవిద్యాలయ పరిపాలన తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ... ఉద్యోగులను ఓయూ వీసీ పట్టించుకోవడం లేదని, ఆయన ప్రభుత్వానికి గులాంగిరి చేస్తున్నారంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. దాదాపు ఏడాదిన్నర కాలంగా ఉద్యోగులు నిరసనలు తెలుపుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయమని కవిత అన్నారు. సుమారు 35 ఏళ్లుగా ఉద్యోగులు వివిధ ప్రభుత్వాల హయాంలో దోపిడీకి గురవుతున్నారని పేర్కొన్నారు. నాన్‌టీచింగ్ సిబ్బంది పోరాటానికి పర్మినెంట్ ఉద్యోగులు కూడా మద్దతు తెలపడాన్ని ఆమె ప్రశంసించారు. విశ్వవిద్యాలయానికి ఛాన్సలర్‌గా వ్యవహరిస్తున్న రాష్ట్ర గవర్నర్ వెంటనే ఈ అంశంలో జోక్యం చేసుకోవాలని, నాన్‌టీచింగ్ సిబ్బంది న్యాయమైన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా ఆదేశాలు ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు. ఉస్మానియా యూనివర్సిటీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇస్తానన్న రూ.వెయ్యి కోట్లు ఎక్కడ? అని ఆమె సూటిగా ప్రశ్నించారు. నిధులు మంజూరు చేస్తామని ప్రకటించి నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఎలాంటి పురోగతి లేదని తప్పుబట్టారు.

ఏపీ వైపు మరో అల్పపీడనం.. దక్షిణ కోస్తా, రాయలసీమకు వర్షసూచన

అమరావతి: ఆగ్నేయ బంగాళాఖాతంలో ఈనెల 13న కొత్తగా అల్పపీడనం ఏర్పడే అవకాశముందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. ఇది ఏర్పడిన 24 గంటల్లోనే మరింత బలపడి తీవ్ర అల్పపీడనంగా, ఆపై వాయుగుండంగా మారే సూచనలు ఉన్నాయని అధికారులు తెలిపారు. అనంతరం ఇది పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ నవంబర్ 18 లేదా 19 నాటికి ఉత్తర తమిళనాడు తీరానికి చేరుకునే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్‌పై ప్రభావం

ఈ అల్పపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో వర్షాలు కురిసే సూచనలు కనిపిస్తున్నాయి. అయితే భారీ వర్షాల కంటే ఎక్కువగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు మాత్రమే నమోదయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం ఉత్తర కోస్తాంధ్ర, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ పరిసరాల్లో ఉపరితల ద్రోణి కొనసాగుతుండటంతో రాబోయే మూడు రోజుల పాటు రాష్ట్రంలో పొడి వాతావరణమే ఉంటుందని వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది.

తుపానుగా మారే అవకాశం తక్కువే

ప్రస్తుత సమాచారం ప్రకారం ఈ అల్పపీడనం తుపానుగా మారే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. అయితే ఇటీవలే వచ్చిన అర్నబ్, మురసు తుపానుల ప్రభావంతో రాష్ట్రంలో పంటలు, రహదారులు, విద్యుత్ స్తంభాలకు భారీ నష్టం వాటిల్లిన నేపథ్యంలో అధికారులు తాజా పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తున్నారు. రానున్న రోజుల్లో బంగాళాఖాతంలో మరిన్ని తుపానులు లేదా తీవ్ర అల్పపీడనాలు ఏర్పడే పరిస్థితులు లేకపోలేదని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు.

మత్స్యకారులకు హెచ్చరికలు

తాజా అల్పపీడన పరిణామాలతో అండమాన్ సముద్రం, ఆగ్నేయ బంగాళాఖాతంలో వాతావరణం అలజడిగా మారనుంది. సముద్రంలో అలల ఉధృతి పెరగడంతో పాటు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో నవంబర్ 14, 15 తేదీల్లో మత్స్యకారులు ఎవరూ సముద్రంలోకి వేటకు వెళ్లకూడదని విపత్తు నిర్వహణ అధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

తెలంగాణలో పెరుగుతున్న చలి

మరోవైపు తెలంగాణ రాష్ట్రంలో చలి తీవ్రత క్రమంగా పెరుగుతోంది. సోమవారం రాత్రి రాష్ట్రంలోని దాదాపు 16 జిల్లాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు 14.7 డిగ్రీల నుంచి 15 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయాయి. అత్యల్పంగా ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండలో 14.7 డిగ్రీల రాత్రి ఉష్ణోగ్రత నమోదైంది. రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ అల్పపీడనం ఇంకా ప్రారంభ దశలోనే ఉన్నందున, దాని గమనం మరియు తీవ్రతలో మార్పులు జరిగే అవకాశం ఉంది. పరిస్థితిని బట్టి వాతావరణ శాఖ ఎప్పటికప్పుడు తాజా బులెటిన్ల ద్వారా స్పష్టత ఇవ్వనుంది.

మోదీ బస్తర్ ప్రసంగంపై రాహుల్ వ్యాఖ్యలకు
బీజేపీ కౌంటర్.. రాంచందర్ రావు తీవ్ర విమర్శలు

హైదరాబాద్: ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ పర్యటనలో ప్రధానమంత్రి మోదీ చేసిన ప్రసంగంపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశ సాయుధ దళాలు, పారామిలిటరీ బలగాలు, సైన్యాన్ని గౌరవించడంలో కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ వరుసగా విఫలమవుతూనే ఉన్నారని ఆయన విమర్శించారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బస్తర్ ప్రాంతంలో విధి నిర్వహణలో ఉన్న సీఆర్‌పీఎఫ్ జవాన్లతో కలిసి ప్రధాని నరేంద్ర మోదీ దీపావళి వేడుకలు జరుపుకుని వారిలో నైతిక స్థైర్యాన్ని నింపారని రాంచందర్ రావు పేర్కొన్నారు. అయితే గతంలో బస్తర్ ప్రాంతంలో సీఆర్‌పీఎఫ్ జవాన్లు అమరులైనప్పుడు ఆ ఘటనలను కాంగ్రెస్ పార్టీ ఏనాడూ ఖండించలేదని దుయ్యబట్టారు. బస్తర్‌లో నక్సలైట్ల హింసను గానీ, పుల్వామాలో జవాన్ల వీరమరణాన్ని గానీ, ఉగ్రవాద దాడులను గానీ ఖండించే ధైర్యం రాహుల్ గాంధీకి ఎన్నడూ లేదని, కనీసం బాధితులకు సానుభూతి కూడా తెలపలేదని ఆరోపించారు. ఇటీవల బస్తర్ పర్యటనలో మోదీ మాట్లాడుతూ... ఆయుధాలు పట్టిన నక్సలిజం అంతమవుతున్నప్పటికీ, వివిధ సంస్థల్లో చొరబడిన "మేధో నక్సల్స్" రూపంలో ఇంకా ముప్పు పొంచి ఉందని వ్యాఖ్యానించారు. దీనిపై రాహుల్ గాంధీ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందిస్తూ... విపక్షాలను ప్రధాని నక్సల్స్‌గా ముద్రవేస్తున్నారని ఆరోపిస్తూ, దేశద్రోహి ఎవరో చర్చించేందుకు రావాలని బహిరంగ సవాల్ విసిరారు. ఈ సవాల్‌పై రామచందర్ రావు స్పందిస్తూ... రాహుల్ గాంధీ వియత్నాం, రష్యా, అమెరికా వంటి దేశాలకు పారిపోకుండా, నేరుగా పార్లమెంట్‌కు వచ్చి ప్రజాస్వామ్యబద్ధంగా చర్చలో పాల్గొనాలని హితవు పలికారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకృష్ణ రెండెళ్లి

క్రీడాకారునికి అభినంద న,నగదు బహుమతి



నారాయణపేట నవంబర్ 10: మధ్యప్రదేశ్ లో జరిగిన ఎస్ జి ఎఫ్ అండర్14 లో జాతీయ హ్యాండ్ బాల్ పోటీలో అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శన చేసిన చెన్నకేశవ ను మంగళవారం ఘనంగా అభినందించి 2 వేల నగదు బహుమతిని కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సాయిబాబాఅందజేశారు. ఈ సందర్భంగా అంతర్జాతీ య స్థాయిలో రాణించి నారాయణపేట కు తెలంగా ణ రాష్ట్రానికి పేరు ప్రతిష్ట లు తీసుకురావాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి రమణ,కోచ్ లు విష్ణువర్ధన్, హారిక తదిత రులు పాల్గొన్నారు.

ఎన్ ఎచ్ ఎం ల డిమాం డ్లను పరిష్కరించాలి

కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు



నారాయణపేట నవంబర్ 10 : రాష్ట్ర వ్యాప్తంగా నెల రోజులుగా ఎన్ ఎచ్ ఎం కాంట్రాక్ట్ ఉద్యో గులు నిరవ ధిక సమ్మె కొనసాగిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయ వాది నందు నామాజీ ఒక ప్రకటనలో తీవ్రంగా విమ ర్శించారు. కాంగ్రెస్ మేని ఫెస్టో లో ఎన్ ఎచ్ ఎం కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇప్పటికీ నిలబెట్టుకోలేదనీ విమర్శించారు.ఇప్పటికైన సీఎం సానుకూలంగా స్పందించి, ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలనీ డిమాండ్ చేశారు. 7 రాష్ట్రాల్లో కాంట్రాక్ట్ ఉద్యోగులను, రెగ్యులరైజ్ చేశారనీ తెలిపారు.కాంట్రాక్ట్ ఉద్యోగుల న్యాయమైన అన్ని డిమాండ్లను ప్రభు త్వం అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. ఉద్యోగులు ప్రజారోగ్యం కాపాడేందుకు అనేక సేవలు అందిస్తున్నారనీ అన్నారు.ప్రసూతి మరణా ల రేటు 25 శాతం నుంచి 19శాతానికితగ్గించారనీ,నవజాత శిశువుల మరణాల రేటు 15 శాతం నుంచి 5 శాతానికి గణనీయంగా తగ్గించారనీ కొనియాడారు. ఉద్యోగులు కృషితో 70 శాతం కాన్పులు హాస్పిటల్ లోజరుగుతున్నాయన్నారు.టీబీ ముక్త్ భారత్ లో ప్రజలకు అవగాహన కల్పిం చి, టీబీ నివారణ కోసం పని చేస్తున్నారనీ,అయినా ఉద్యోగులకు ప్రసూతి సెల వుల ఇవ్వడం లేదన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులకు జీతాలు సమయానికి ఇవ్వ డం లేదనీ విమర్శించారు.ఎన్ ఎచ్ ఎమ్మెల్యేకు బిజెపి అండగా ఉంటుందని స్పష్టం చేశారు.


పదో వార్డ్ గాంధీ రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ



పెద్దపల్లి జిల్లా నవంబర్ 10 (లోకల్ గైడ్) : సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలో పదో వార్డ్ గాంధీ నగర్ లో తన కార్యాలయంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత ఆధ్వర్యంలో రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి రమేష్, జిపిఓ మహేందర్ రెడ్డి,వార్డ్ ఆఫీసర్ రమేష్, కాంగ్రెస్ పార్టీ వార్డు అధ్యక్షులు గోరే, పల్లె సురేష్, అర్హులైన లబ్ధిదారు తదితరులు పాల్గొన్నారు.

థాంగ్ టా జాతీయ పోటీల్లో పాల్గొన్న ఐపీఎస్ విద్యార్థి

విద్యార్థిని అభినందించిన పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ



పెద్దపల్లి జిల్లా నవంబర్ 10 (లోకల్ గైడ్) : ఢిల్లీలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్జీఎఫ్ఐ) ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి థాంగ్ టా పోటీల్లో ఇండియన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థి పాల్గొని ప్రతిభ చాటాడు. 17 సంవత్సరాల బాలుర విభాగంలో పదో తరగతి చదువుతున్న టి. మనోజ్ కార్తి జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని ప్రశంసాపత్రం అందుకున్నాడు.ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ మాటేటి కృష్ణప్రియ విద్యార్థికి పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనడం అభినందనీయమని అన్నారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ ఆసక్తి కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. మనోజ్ కార్తి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ సునీత, మేనేజర్ శివ, రజిత, వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పల్లెదవాఖానాను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్



పెద్దపల్లి జిల్లా నవంబర్ 10 (లోకల్ గైడ్) : సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో గల పల్లెదవాఖానాను మున్సిపల్ చైర్పర్సన్ బిరుదు రాధాకృష్ణ, స్థానిక కౌన్సిలర్ ఉట్ల వర ప్రదీప్, సుల్తానాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బయ్య గౌడ్ కలిసి పరిశీలించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు ప్రత్యేక చొరవతో నిధులు కేటాయించబడిన నేపథ్యంలో, పల్లె దవాఖానాలో చేపడుతున్న అభివృద్ధి పనుల నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. విజ్ఞన్న సహకారంతో అభివృద్ధి ఈ కార్యక్రమంలో ఊట్లప్రదీప్, అబ్బయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

అవినీతి మయం కృష్ణ విద్యుత్ కార్యాలయం

చేయి తడపనిదే పనులు కావంటున్న రైతులు

రియల్టర్లు కు అడిగిన వెంటనే మీటర్లు



కృష్ణ నవంబర్ 10: కృష్ణ మండలం కేంద్రములోని విద్యుత్ శాఖ కార్యాలయం అవినీతికి అడ్డాగా మారిందని మండల ప్రజలు రైతులు ఆరోపిస్తున్నారు.రైతులు డి డి లు కట్టి చెప్పులరిగేలా కార్యాలయం చుట్టూ తిరిగిన మీటర్లు కనెక్షన్లు ఇవ్వని అధికారులు రియల్టర్లు,రైస్ మిల్లర్లు అడిగిన వెంటనే ఇస్తున్నారని వాపోతున్నారు.మండల విద్యుత్ శాఖ అధికారుల అధికారుల పనితీరు పై అవినీతి ఆరోపణలు , విమర్శలు వస్తున్నాయి. సాధారణంగా విద్యుత్ లైన్ మెన్, ఇన్స్పెక్టర్లు, ఏ ఈ నిధులు హాజరు కాకుం డా, వచ్చేది తడువుగా వెళుతు రైతులునుండి అడ్డగోలు వసూలు చేస్తూ, రెండుచేతులో సంపాదన చేస్తూ, జిల్లా ఉన్నత అధికారులు చేతులు తడుపుతూ అక్రమంగా వసూలు చేసి పోగుచే స్తూనట్లు రైతులు ఆరో పణలు చేస్తున్నారు. మండ లం విద్యుత్ అధికారులు ఆడిందే అట పాడిందే పాటగా మారింది అని మండల రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలం కేంద్రం సబ్ స్టేషన్ ప్రారంభించిన నాటి నుండి నేటివరకు ఇదే తంతుగా కొనాసాగుతున్నా ఉన్నత అధికారులు పర్య వేక్షణ లేక పోవడము తో,మూడు పువ్వులు, ఆరుకాయలుగా చాప కింద నిరులా అవినీతి, అక్రమ సంపాదన, వసులు చేస్తూ రైతులు నోట్లో మట్టికొడుతు న్నారు.కృష్ణ బీమా నదులు పరివాహక ప్రాంతంలో సుకూరు లింగపలి, కూసుమూర్తి, తంగడిగి, హిందూపూరు, ముడుమా ల్, మురహర్ దొడ్డి, గుడెబా ల్లూరు గ్రామల శివారులోని వేల ఎకరాలు పొలాలకు సాగు చేస్తూ జీవనోపాది పొందుతూ కాలం గడుపు తున్నారు. నదిలో సాగు నీరుకు ప్రైవేట్ మోటార్లు ద్వారా వరి పంటలు సాగు చేస్తూ, బీడు బడిన భూములు సైతం సేద్యం నిర్వహించుకునె రైతులు నది ఒడ్డున మోటారు బిగించికోవాలి, అందుకు అవసరమైన విద్యుత్ అనుమతి కోసం మక్తల్ నియోజకవర్గంలోని విద్యు త్ సబ్ స్టేషన్ అనుమతి కోసం ఎస్టిమింట్ తీసుకుని డిడి చెలించి, నెలలు తరబడి విద్యుత్ ఏ ఈ అప్పగించి, కాంటాక్ట్ ర్స్వారా స్థంభలు విద్యుత్ వైర్లు కోసం అధికారులు చుట్టూ తిరిగి విసుగు చెంది, అడిగినంత చెల్లించి విద్యుత్ సదుపాయాలు పొందే వరకు పై ఉన్న దేవుడే కిందకు దిగి వచ్చేం త అవస్థ అవుతుంది అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మండలం సారవంతమైన నల్ల రేగడి భూములో నాలా పట్టా పొందిప్లాటు చేసి రియల్ ఎస్టేట్ దందాలు నిర్వహిం చే, రైస్ మిల్లర్లు యాజమా న్యం వద్దా విద్యుత్ అధికా రులు పరుగులు పెట్టి విద్యుత్ సౌకర్య పనులు నిర్వహిస్తారన్నారు.రియల్ ఎస్టేట్స్, రైస్ మిల్లర్లు సంబం దించిన అధికారులకు చేతి నిండా గాంధీ నోట్లు చెల్లిస్తుండడంతో చక చకా పనులు నిర్వహిస్తున్న రంటున్నారు.ఒక్క పక్కన దేశానికి అన్నం పెట్టె రైతు లు నడికి ప్రైవేట్ మోటార్లు ద్వారా వ్యవసాయం చేసే రైతులకు విద్యుత్ ట్రాన్స ఫర్లు, వైర్లు, స్థాంభలు ఇచ్చి న విద్యుత్ శాఖలో లైన్ మెన్ గా విధులు నిర్వహి స్తూనే ప్రైవేట్ కాంటాక్ట్ ర్లు గా మారి రైతులు, రియా ల్టార్, రైస్ మిల్లర్ యాజ మాన్యం వద్దా అధిక మొత్తంలో వసులు చేస్తూ, విద్యుత్ కలెక్షన్ ఇస్తూ రెండు చేతులో సంపాదన చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.గుడే బాల్లూరు గ్రామానికి చెందినపొలం వద్దా కృష్ణ నదికి మోటార్లు ద్వారా నీరు కోసం విద్యుత్ కలెక్షన్ కోసం కట్టిన డిడిలకు నేటికీ కూడా విద్యుత్ ట్రాన్సఫర్, వైర్లు, స్థాంభలు ఇవ్వకుండా విద్యుత్ కలెక్షన్ ఇవ్వకుం డా రైతులను వేదిస్తున్నా రంటే, విద్యుత్ శాఖల అధికారులుపనితీరు,పరిస్థితులు అర్థం చేసుకోవచ్చన్నారు. విద్యుత్ శాఖలో ప్రవైట్ కాంట్రాక్టర్ లైసన్స్ పొంది, లైన్ మెన్ గా విధులు నిర్వహిస్తు కాంటాక్ట్ వద్ద పనులు చేస్తూ రైతులు నోట్లో మట్టి కొడుతూ నట్టేట ముంచు తున్నారు.రైతులకు అవ సరం ఉన్న విద్యుత్ కలెక్షన్ కోసం డీడీలు కట్టిన పరికరా లు అందించకుండా, రైస్ మిల్లర్లు యాజమాన్యం డి డీలు కట్టిన కొద్దిరోజులో విద్యుత్ అధికారులు పనులు చెపడాతారని తెలిపారు .రైతులు డీడీలు కట్టిన ఏడాది పాటు వేదిస్తూ కాలయాపన చేస్తున్నారు, ఎందుకు ఇవ్వరని రైతులు ప్రశ్నిస్తున్నారు.గత 15 ఏళ్ల క్రితం ఏర్పాట్లు చేసిన 11/33కెవి సబ్ స్టేషన్ తో పాటు గుండెబాల్లూరు, తంగడిగి నిర్మాణం చేసిన నేటికీ సబ్ స్టేషన్లకు , మెంటన్స్ చేయకుండా, సబ్ స్టేషనన్లు వచ్చే ప్రతి ఏడాదికి ఒక సారి వచ్చే నిధులు,ఎక్కడికివెళుతున్నాయో? ఎవరికీ వెళుతు న్నాయో అని లైన్ మెన్ల గుసగుసలు వినిపిస్తు న్నాయి.తంగడిగి సబ్ స్టేషన్ ముళ్ల కాంచేలో ఉన్న నేటికీ ముళ్ల చెట్లు తొలగించకుండా నిర్లక్ష్యం వహిస్తూ రాత్రిపూట విధు లు నిర్వహించే లైన్ మెన్ ఇబ్బంది పడుతున్నారు.అదేవిదంగా సబ్ స్టేషన్లో ప్రాంగణంలో ఉన్నా విద్యు త్ ట్రాన్సఫర్లు, వైర్లు, స్థంభాలు రైతులకు ఇచ్చిన వాటి వివరాలు సంబందిం చిన పుస్తకములో నమోదు చేయకుండా ఇష్టా నుసా రంగా వ్యవరిస్తూ పెత్తనం చెలాహిస్తూన్నారు. ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ శాఖ పై అధికా రులు, సబ్ స్టేషన్ పరిశీ లించి, లైన్ మెన్, ప్రవైట్ కాంటాక్ట్ లైసెన్స్ పొంది అక్రమ సంపాదనకు అలవాటు పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలని మండలం ప్రజలు రైతులు కోరుతున్నారు.

క్షేత్రస్థాయి భూమే భూ రీ-సర్వేకు ప్రమాణికం... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

అధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భూ రీ-సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలి

రైతుల సమక్షంలో పారదర్శకంగా సర్వే తో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

రీ-సర్వే సమయంలో రైతులు అందుబాటులో ఉండి అధికారులకు సహకరించాలి

ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి గ్రామంలో కాల్వగట్ల పై బైక్ పై ప్రయాణించి నిర్వహించి భూ రీ సర్వే ను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, నవంబర్ - 10: లోకల్ గైడ్ బ్యూరో : రీ సర్వే ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు ఖచ్చితమైన రికార్డులను రూపొందించడం కోసం చేపట్టిన భూ రీ-సర్వేకు క్షేత్రస్థాయిలో ఉన్న భూమే ప్రామాణికమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి రెవెన్యూ గ్రామంలో పొలం కాల్వగట్ల పై ద్విచక్ర వాహనం లో ప్రయాణించి కొనసాగుతున్న భూ రీ-సర్వే పనులను జిల్లా కలెక్టర్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతులు, భూ యజమానుల సమక్షంలో రోవర్, ట్యాబ్ తదితర ఆధునిక సాంకేతిక పరికరాలతో నిర్వహిస్తున్న డిజిటల్ సర్వే ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించారు. సర్వే నిర్వహిస్తున్న విధానం, ఇప్పటివరకు పూర్తయిన, మిగిలిన ప్రక్రియ పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.కలెక్టర్ రైతులతో నేరుగా మాట్లాడుతూ, భూ రీ-సర్వే ఉద్దేశ్యం, సర్వే నిర్వహణ విధానం, భూ రికార్డుల క్రమబద్ధీకరణకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. రైతులు అడిగిన సందేహాలు, అనుమానాలను తెలుసుకుని వాటిని నివృత్తి చేశారు. సర్వే ప్రక్రియలో ఎలాంటి అపోహలకు తావులేకుండా ప్రతి అంశాన్ని రైతుల సమక్షంలో పరిశీలించి, వాస్తవాలను మాత్రమే నమోదు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, భూమి ఉండి పట్టాదారు పాస్బుక్లు లేని వారు, పట్టాదారు పాస్బుక్లు ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలోని భూ విస్తీర్ణం, హద్దులు, ఇతర వివరాలు రికార్డులతో సరిపోని వారు, అలాగే రికార్డుల్లో భూమి వివరాలు నమోదు కాని సందర్భాలను రీ-సర్వే ద్వారా గుర్తించి, నిబంధనల ప్రకారం పరిష్కరించే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు.భూమి హద్దుల విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు, వివాదాలు తలెత్తకుండా రీ-సర్వే ప్రక్రియను పూర్తి పారదర్శకతతో, పకడ్బందీగా నిర్వహించాలని స్పష్టం చేశారు. రీ-సర్వేలో ప్రస్తుతం క్షేత్రస్థాయిలో ఎవరు భూమిని సాగు చేస్తున్నారు, వారి పేరుపై ఎంత విస్తీర్ణం నమోదై ఉంది, పట్టాదారు పాస్బుక్ ఉందా లేదా, రికార్డుల్లో నమోదైన వివరాలు క్షేత్రస్థాయి పరిస్థితులతో సరిపోతున్నాయా అనే అంశాలను సమగ్రంగా పరిశీలించాలని అధికారులకు సూచించారు.పట్టాదారు పాస్బుక్లో నమోదైన విస్తీర్ణానికి, క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ విస్తీర్ణానికి మధ్య తేడా ఉంటే, చుట్టుపక్కల రైతుల సమక్షంలో కొలతలు నిర్వహించి వాస్తవ పరిస్థితిని నిర్ధారించాలని అన్నారు. అవసరమైన సందర్భాల్లో పంచనామా నిర్వహించి వివరాలను నమోదు చేయాలని అన్నారు.సర్వే సందర్భంగా సంబంధిత భూ యజమానికి వివరాలను తెలియజేసి, నిబంధనల ప్రకారం వారి సమ్మతిని నమోదు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతుల వద్ద ఉన్న పట్టాదారు పాస్బుక్లు, పాత పహాణీలు, రిజిస్ట్రేషన్ పత్రాలు, సాగుకు సంబంధించిన ఇతర ఆధారాలను పరిశీలించి అవసరమైన వివరాలను సేకరించాలని అధికారులను ఆదేశించారు.సర్వే నోటీసు అందించినట్లు రసీదు తీసుకోవడం, ఫోటోలతో కూడిన పంచనామా రూపొందించడం, ఆధార్, మొబైల్ నంబర్ తదితర అవసరమైన వివరాలను నమోదు చేయడం వంటి ప్రక్రియలను తప్పనిసరిగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రతి భూమికి సంబంధించిన వాస్తవ విస్తీర్ణం, హద్దులు, సర్వే నంబర్లు, పట్టాదారు వివరాలను పాత రికార్డులతో సరిపోల్చి ఖచ్చితంగా నమోదు చేయాలని అన్నారు.ఏ ఒక్క అర్హుడి భూమి వివరాలు కూడా రీ-సర్వేలో తప్పిపోకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. రికార్డుల్లోని వివరాలకు, క్షేత్రస్థాయిలో కనిపిస్తున్న వాస్తవ పరిస్థితులకు మధ్య ఉన్న తేడాలను సాంకేతికంగా పరిశీలించి, మ్యాప్లు, సర్వే నంబర్లు, క్షేత్రస్థాయి కొలతలను సమన్వయం చేస్తూ భవిష్యత్లో భూ వివాదాలకు అవకాశం లేకుండా పక్కా రికార్డులను రూపొందించాలని సూచించారు.అధునాతన రోవర్, ట్యాబ్ తదితర సర్వే పరికరాలను సమర్థవంతంగా వినియోగించి ప్రతి భూమిని క్షేత్రస్థాయిలో ఖచ్చితంగా పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. అర్హులైన భూ యజమానులు, సాగుదారులకు భూ హక్కులపై స్పష్టత కల్పించే విధంగా రీ-సర్వేను పారదర్శకంగా పూర్తి చేసి, అర్హులకు పట్టాదారు పాస్బుక్లు అందేలా భూ రికార్డులను క్రమబద్ధీకరించాలని ఆదేశించారు.రీ-సర్వే సమయంలో రైతులు తమ భూముల వద్ద అందుబాటులో ఉండి, తమ వద్ద ఉన్న సంబంధిత భూ పత్రాలను అధికారులకు అందజేస్తూ సర్వే ప్రక్రియకు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. రైతుల భాగస్వామ్యంతో పారదర్శకంగా నిర్వహించే రీ-సర్వే ద్వారా భవిష్యత్లో భూ వివాదాలను తగ్గించి, భూ రికార్డుల్లో మరింత స్పష్టత తీసుకురావచ్చని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ వినయేందర్ రెడ్డి, సంబంధిత అధికారులు, సర్వే సిబ్బంది, రైతులు, భూ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

వెలుగుమట్ల మోడల్ కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి ...

జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్

అంతర్గత రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తి కావాలి

నవంబర్ నెలాఖరుకు మౌళిక సదుపాయాలతో పాటు అన్ని పనులు పూర్తి చేయాలి

వెలుగుమట్ల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, నవంబర్ - 10: లోకల్ గైడ్ : ఖమ్మం నగరపాలక సంస్థ 15వ డివిజన్ పరిధిలోని వెలుగుమట్ల మోడల్ కాలనీలో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులతో పాటు అన్ని రకాల మౌళిక వసతుల పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ అధికారులను ఆదేశించారు. వెలుగుమట్ల మోడల్ కాలనీని క్షేత్రస్థాయిలో సందర్శించిన కలెక్టర్, పనుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వెలుగుమట్ల మోడల్ కాలనీలో మొత్తం 300 ఇళ్లకు మంజూరు ఇవ్వడం జరిగిందని తెలిపారు. క్షేత్రస్థాయి పరిశీలన నివేదిక ప్రకారం ఇప్పటికే 22 ఇళ్ల నిర్మాణాలు పూర్తిగా ముగిసి ఫినిషింగ్ దశకు చేరగా, 119 ఇళ్లకు స్లాబ్ పనులు పూర్తయ్యాయని వివరించారు. అలాగే 59 ఇళ్లు రూఫ్ లెవల్, 98 ఇళ్లు బేస్మెంట్ స్థాయిలో ఉన్నాయని, మిగిలిన ఇళ్ల పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయిస్తున్నామని అన్నారు. లబ్ధిదారులకు ఆర్థిక ఇబ్బందులు కలగకుండా ఇళ్ల నిర్మాణ స్టేజీని బట్టి ప్రతి సోమవారం నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు వివిధ దశల్లో ఉన్న 205 ఇళ్లకు సంబంధించిన పేమెంట్లు పూర్తయ్యాయని, మిగిలిన పెండింగ్ బిల్లులను కూడా వెంటనే విడుదలయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇళ్ల నిర్మాణ వేగాన్ని పెంచేందుకు ఇప్పటివరకు 133 మంది లబ్ధిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు అందించామని తెలిపారు. కాలనీ వాసులకు అవసరమైన ఆరోగ్య, విద్యా సదుపాయాలు కల్పించడంలో భాగంగా నిర్మిస ్తున్న బస్తీ దవాఖానా, ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడీ కేంద్రాల భవన నిర్మాణాలను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం కాలనీలో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ పనులు వేగంగా పురోగతిలో ఉన్నాయని, ఈ నెలాఖరు నాటికి అన్ని పనులనూ పూర్తి చేసి, కాలనీని మోడల్గా తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు. నాణ్యతా ప్రమాణాలలో ఎలాంటి రాజీ పడకూడదని, ఇంజనీరింగ్ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయి పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. కలెక్టర్ తనిఖీ సమయంలో హౌజింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, డీఈ కె. జగ్రామ్, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ డీఈ నవ్యజ్యోతి, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ జయచంద్ర, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాలకపల్లి రెండెళ్లి

అసంపూర్తిగా ఉన్న రెండు పడక గదుల ఇళ్లను ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అందించాలి... జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్

లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా చేపట్టాలి

రెండు పడక గదుల ఇళ్ల ను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, నవంబర్ -10: లోకల్ గైడ్ బ్యూరో : ఖమ్మం జిల్లాలో వివిధ దశల్లో అసంపూర్తిగా నిలిచిపోయిన రెండు పడక గదుల ఇళ్ల ను యథాస్థితిలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అందజేతకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. మంగళవారం క్షేత్రస్థాయిలో పలు మండలాల్లోని రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం గ్రామంలో 30, సింగిరెడ్డిపాలెం గ్రామంలో 48, శంకరగిరి తండా గ్రామంలో 30, కూసుమంచి మండలం మల్లెపల్లి గ్రామంలో 16, ఖమ్మం అర్బన్ మండలం దంసలాపురంలో 192 అసంపూర్తిగా ఉన్న రెండు పడక గదుల ఇళ్లను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇళ్ల నిర్మాణాలను ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయో అదే స్థాయి నుంచి పూర్తి చేసుకునేందుకు అంగీకారంతో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గుర్తించి వారికి కేటాయించవలసిందిగా అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, పూర్తిగా పారదర్శకమైన విధానాన్ని అవలంబించాలని తెలిపారు. ఇళ్ల సముదాయాల వద్ద విద్యుత్, శానిటరీ, త్రాగునీటి సరఫరా తదితర మౌళిక సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, తహశీల్దార్ లు రాంప్రసాద్, సైదులు, విజయేందర్ రెడ్డి, జయచంద్ర, హౌజింగ్ డీఈ కె. జగ్రామ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

పేద రోగులకు మెరుగైన వైద్య సేవలు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

ఆసుపత్రిలో ఆహారం, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

ప్రతి రోగికి ఆరోగ్య కార్డులు, వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకోవాలి

వైద్యులు, సిబ్బంది ఇదే అంకితభావంతో సేవలందించాలి

పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి జిల్లానవంబర్ 10 (లోకల్ గైడ్) : పెద్దపల్లిలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రిలో ఆహారం, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పెద్దపల్లిలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ప్రతి ఓపీ వార్డు, లేబర్ రూమ్, క్యాజువాలిటీ విభాగం, ఆపరేషన్ థియేటర్, ఐసీయూ తదితర విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆయా విభాగాల్లో అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలు, రోగులకు అందిస్తున్న చికిత్స, వైద్యులు, సిబ్బంది విధుల నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సకాలంలో మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఆసుపత్రిలో అవసరమైన వైద్య పరికరాలు, మందులు, ఇతర సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని, రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విభాగాలు సమన్వయం తో పని చేయాలని ఆదేశించారు.ఆసుపత్రిలో వైద్యులు, వైద్య సిబ్బంది అందిస్తున్న సేవలు, విధుల పట్ల చూపుతున్న అంకితభావాన్ని అభినందించారు. ఇదే స్ఫూర్తితో మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు.ఆహారం, పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం ఉండకూడదు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు అందించే ఆహారం నాణ్యంగా, పరిశుభ్రంగా ఉండాలని స్పష్టం చేశారు. వంటశాల, ఆహార తయారీ ప్రాంతాలు, భోజన ప్రదేశాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, రోగులకు నాణ్యమైన ఆహారం అందుతున్నదీ లేదో అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.ఆసుపత్రి వార్డులు, మరుగుదొడ్లు, పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణ పక్కాగా ఉండాలని, ఎక్కడా అపరిశుభ్రత కనిపించకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పారిశుద్ధ్య సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉంటూ ఆసుపత్రి ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ప్రతి రోగికి ప్రభుత్వ వైద్య పథకాల ప్రయోజనాలు అందించాలి పేద, నిరుపేద రోగులకు ప్రభుత్వ పథకాల ద్వారా అందాల్సిన వైద్య సహాయం సకాలంలో అందేలా చూడాలని, అవసరమైన మార్గదర్శకత్వం కల్పించాలని ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే రోగుల సమస్యలను సానుకూలంగా స్వీకరించి, వాటిని వెంటనే పరిష్కరించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆసుపత్రిలోని అన్ని విభాగాల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, వైద్య సేవల నాణ్యతను మరింతమెరుగుపరిచేందుకు అధికారులు, వైద్యులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ తనిఖీలో ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ శ్రీధర్ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై టౌన్ పోలీసుల దాడి

నలుగురు పట్టివేత, కేసు నమోదు

టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు



నారాయణపేట నవంబర్ 10 : నారాయణపేట పట్టణంలోని పేరపల్ల రోడ్డులో ఉన్న నిర్మానుష్య ప్రదేశంలో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంగళవారం పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను పోలీసులు పట్టుకోగా, మరో ఐదుగురు అక్కడి నుంచి పరారయ్యారు.పట్టుబడిన వారి వద్ద నుంచి పేకాటకు సంబంధించిన రూ.5,025 నగదు, 4 సెల్‌ఫోన్లు, 6 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లుమాట్లాడుతూపేకాట ఆడుతూ పట్టుబడిన నలుగురిపై గేమింగ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పరారైన వారి వివరాలను సేకరించి తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.జిల్లాలో చట్టవిరుద్ధ కార్యకలాపాల కు పాల్పడితే ఉపేక్షించేది లేదని, పేకాట, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాల ని ఎస్ఐ సూచించారు.


ప్రభుత్వ డిగ్రీ కళాశాలను నూతనంగా నిర్వహించాలి

పి డి ఎస్ యు డిమాండ్



నారాయణపేట నవంబర్ 10 : నారాయణపేట జిల్లా కేంద్రంలో శ్రీ చిట్టే నర్సిరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నూతన భవనం నిర్మించాలని పి డి ఎస్ యు నాయకులు డిమాండ్ చేశారు.ఈ నెల 11న కాలేజీకి స్టేట్ ఎడ్యు కేషన్ సెక్రెటరీ యోగితరణ రావడన్ని స్వాగతిస్తూ పి.డి.ఎస్.యు కాలేజ్ కమిటీ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. పి.డి.ఎస్.యు నాయకులు వెంకటేష్ మాట్లాడుతూ మా కాలేజ్ పూర్తిగా అసౌక ర్యంగా ఉందని మేము రేకుల షెడ్ లో కూర్చొని చదువుకోవాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. అలాగే క్లాస్ రూమ్ లో ఫ్యాన్స్ కూడా సరిగా లేవు అనీ దాని కారణంగా మా క్లాస్ రూమ్స్ వేడిగా ఉంటుందని దీనివల్ల మేము చదువుకో వడంలో శ్రద్ధను కోల్పోవా ల్సి వస్తుందని వారు అన్నారు. అంతేకాకుండా వాష్రూమ్స్ కూడా అసౌక ర్యంగా ఉన్నాయని, దీని కారణంగా విద్యార్థులు బయటకు పోయే పరిస్థితి ఉందని అన్నారు. ఇది ఒకటే కాకుండా ల్యాబ్ కానీయండి అలాగే లైబ్రరీ, బ్లాక్ బోర్డ్ ఇంకా ఇతర సమస్యలతో విద్యార్థులు చదువుకుంటున్న పరిస్థితి కొనసాగుతుందని అన్నా రు. దీని కారణంగా అనేక మంది విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అడ్మిషన్ వేయడంలో వెనుకడు చేస్తు న్నారని దీనితో ప్రైవేట్ కాలేజీ వారికి ప్రయోజనా న్ని అందిస్తున్నారని అన్నా రు. అంతేకాకుండా మా కాలేజీలోనే ఎగ్జామ్ నిర్వహించుకునే విధంగ మా కాలేజీని అటానమస్ హోదాగా మా కాలేజ్ కి మార్చాలని దానికి కావా ల్సిన పూర్తి అర్హతలు మా కాలేజీకి ఉందని వారు అన్నారు. దీని కారణంగా మాకు కొంత నిధులు కేటా యించుకోవడం కాకుండా మాకు మేము సమస్యలు పరిష్కరించుకోవడం కోసం కాస్త సులువుగా మారుతుందని వారు సూచించారు. రేపు మా కాలేజీ సమస్యల పైన మాట్లాడి ని నిర్ణయాన్ని తీసుకొని మా కాలేజీ నూతనంగా నిర్మించడం కోసం గాను అలాగే మా కాలేజ్ అటానమస్ హోదాగాకాలేజ్ మార్చే విధంగా గాను మాట్లాడి హామీ ఇవ్వాలని వాళ్ళు డిమాండ్ చేశారు. ఒకవేళ లేని పక్షంలో విద్యార్థులతో కలిసి ధర్నాలు చేపడతామ ని హెచ్చరించారు.సమా వేశంలో పి.డి.ఎస్.యు నాయకులు శివ,నాగరాజు, మానస,నవనీత,రేఖ,ప్రియా, మహేష్ లు పాల్గొ న్నారు.

132వ రోజు కొనసాగిన లయన్స్ క్లబ్ నిత్య 'అన్న దానం'



నారాయణపేట నవంబర్ 10 : మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయ న్స్ క్లబ్ ఆఫ్ నారాయణ పేట ఆధ్వ ర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న అన్నదానము కార్యక్రమ ములో భాగంగా మంగళవారం నాటికి 132 వరోజులకు చేరింది. అన్నదాన కార్యక్రమాన్ని లయన్ భించందర్ గౌడ్,లయన్ చందు మెదక్ స్పాన్సర్ చేశారు.అన్నదాన కార్యక్రమంసత్యనారాయణస్వామి చౌరస్తాలో నిర్వ హించా రు.ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ గౌడ్ మాట్లాడు తూ సమా జంలో అవసర మైన వారికి అండగా నిల వడం, సామా జిక బాధ్యత గా భావి స్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొన సాగిస్తున్నామని తెలి పారు.ఈ కార్యక్ర మంలో యిలయన్స్ సరిత బట్టాడ్ , శ్రీనివాస్ లాహోటి, కన్నా జగదీష్, పుత్పాక్ రమేష్, డాక్టర్ సచిన్ , కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గారి చేతుల మీదుగా కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ..!!



సత్తుపల్లి: లోకల్ గైడ్: మండలానికి చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల కింద మంజూరైన చెక్కులను సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అందజేశారు. సత్తుపల్లి పట్టణం: 27 మంది లబ్ధిదారులకు రూ.27,03,132 విలువైన చెక్కులు. సత్తుపల్లి మండలం: 36 మంది లబ్ధిదారులకు రూ.36,04,17 6 విలువైన చెక్కులు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ఆవశ్యకతను వివరించారు. మహిళల సంక్షేమం, ఆర్థిక భరోసా కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. మహిళలకు అండగా నిలుస్తూ, వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ చల్లగుళ్ల నరసింహారావు గారు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుబ్బారెడ్డి గారు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నారావు గారు, మున్సిపల్ చైర్మన్ రిహాన్ కమల్ పాషా గారు, కౌన్సిలర్లు, మండల కాంగ్రెస్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బాధితుల వద్దకే వెళ్లి ఆన్‌సైట్ ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలి

ఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట నవంబర్ 10 : నారాయణపేట జిల్లా పరిధిలో బాధితులకు సత్వర న్యాయం అందిం చేందుకు, పోలీస్ స్టేషన్‌కు రాలేని పరిస్థితుల్లో ఉన్న, ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చిన వారి వద్దకే వెళ్లి ఆన్‌సైట్‌లో ఫిర్యాదు స్వీకరించి ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ పోలీసు అధికారులకుఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకట నలో మాట్లాడుతూ ప్రజలు తమకు ఏవైనా సమస్యలు, ఇబ్బందులు లేదా నేరానికి సంబంధించిన ఫిర్యాదులు ఉంటే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి. సమాచారం అందిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించి, అవసరమైన సందర్భాల్లో అక్కడికక్కడే ఆన్‌సైట్ ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టాలి అని ఆయన తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు, అనారోగ్యంతో ఉన్నవారు, గాయపడిన బాధితులు, పిల్లలు/మైనర్లు, అత్యవస ర పరిస్థితుల్లో ఉన్నవారు, అలాగే దూరప్రాంతాల్లో ఉన్న బాధితులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. బాధితుల భద్రత, గౌరవం, గోప్యతకు ప్రాధాన్యతనిస్తూ ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించి, బాధితులకు న్యాయం జరిగేలా చూడాల ని ప్రజలకు పోలీస్ శాఖ పై నమ్మకం మరింత పెరిగేలా ప్రతి పోలీస్ అధికారి సిబ్బందిబాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి అని ఎస్పీ తెలిపారు.

పత్తి రైతులపై నిర్లక్ష్యమెందుకు

కామేపల్లి మండలంలో తక్షణమే సీసీఐ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి -- తెలంగాణ రైతు సంఘం నాయకురాలు ఏపూరి లతాదేవి

కారేపల్లి, నవంబర్ 10 (లోకల్ గైడ్ న్యూస్) : పత్తి రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకొని కామేపల్లి మండల కేంద్రంలో తక్షణమే కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా మహిళా నాయకురాలు ఏపూరి లతాదేవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కారేపల్లి క్రాస్‌రోడ్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. పత్తి కొనుగోలు కేంద్రం లేకపోవడంతో రైతులు ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించి తక్కువ ధరలకు పత్తిని విక్రయిస్తూ తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి సీసీఐ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్‌తో పాటు సంబంధిత అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు అందించినా ఇప్పటివరకు సమస్య పరిష్కారం కాలేదన్నారు. రైతు సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టి అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పాలకులు స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికే అకాల వర్షాలతో పంట దిగుబడులు తగ్గి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు ప్రభుత్వ నిర్లక్ష్యం మరింత భారంగా మారిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పత్తి రైతులు పండించిన పంటను తేమ శాతం నిబంధనలతో సంబంధం లేకుండా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష ప్రతినిధి బృందాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్ర ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకెళ్లాలని సూచించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కామేపల్లి మండలంలో సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి పత్తి రైతులకు అండగా నిలవాలని ఏపూరి లతాదేవి కోరారు. ఈ సమావేశంలో కామేపల్లి మండల రైతు సంఘం నాయకులు, సీపీఐ మండల కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు, రైతు సంఘం ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

పొంగులేటి ఆదేశాలు.. నరేష్ కుమార్ చొరవ..

వైజాగ్ స్టీల్ ప్లాంట్ యాజమాన్యానికి రెవెన్యూ నోటీసులు!

భూ నిర్వాసిత కార్మికుల ఉపాధి అవకాశాలు యథాతథంగా కొనసాగించాలి

-- బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని హామీ ఇచ్చిన కాంగ్రెస్ నేత అజ్మీర నరేష్ కుమార్





కారేపల్లి(సింగరేణి), నవంబర్ 10 (లోకల్ గైడ్ న్యూస్): మాదారం వైజాగ్ స్టీల్ ప్లాంట్ భూ నిర్వాసిత కార్మికుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తక్షణమే స్పందించారు. మాదారం కాంగ్రెస్ నాయకుడు అజ్మీర నరేష్ కుమార్ కార్మికుల పక్షాన చేసిన చొరవతో జిల్లా రెవెన్యూ యంత్రాంగం కదిలింది. భూ నిర్వాసిత కుటుంబాలకు న్యాయం చేయాలనే డిమాండ్‌పై స్పందించిన మంత్రి అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. భూ నిర్వాసిత కార్మికులకు గతంలో కల్పించిన ఉపాధి అవకాశాలను యథాతథంగా కొనసాగించాలని, వారి కుటుంబాలకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూడాలని అజ్మీర నరేష్ కుమార్ నేతృత్వంలో సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సమస్యను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి జిల్లా రెవెన్యూ అధికారులను చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు ఖమ్మం ఆర్డీవో శ్రీనివాసరావు సూచనలతో సింగరేణి మండల తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు మాదారం వైజాగ్ స్టీల్ ప్లాంట్ యాజమాన్యానికి నోటీసులు జారీ చేశారు. దీంతో భూ నిర్వాసిత కార్మికుల సమస్య పరిష్కారంపై ఆశలు చిగురించాయి. ఈ సందర్భంగా అజ్మీర నరేష్ కుమార్ మాట్లాడుతూ భూములు కోల్పోయిన నిర్వాసిత కుటుంబాలకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటానని, కార్మికుల ఉపాధి అవకాశాలు, హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. కార్మికుల సమస్యను మానవతా దృక్పథంతో పరిశీలించి వెంటనే స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాసరావుకు, సింగరేణి మండల తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లుకు భూ నిర్వాసిత కుటుంబాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్మికుల కన్నీళ్లు తుడవడమే లక్ష్యంగా.. భూ నిర్వాసిత కుటుంబాలకు న్యాయం జరిగే వరకు తన పోరాటం కొనసాగుతుందని అజ్మీర నరేష్ కుమార్ స్పష్టం చేశారు.

అయ్యప్ప స్వామి దేవాలయ నూతన అధ్యక్షునిగా: దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి చౌటుప్పల్ నవంబర్ 10 (లోకల్ గైడ్) : చౌటుప్పల పట్టణ కేంద్రం లోని శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో పాత కమిటి ఆధ్వర్యం లో నూతన అధ్యక్ష, కార్యదర్శి లను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా దేవర పల్లి గోవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా తూర్పాటి శంకర్ లు నియమితులయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో దేవాలయ నిర్మాణం జరిగిందని నూతన బాధ్యతలు స్వీకరించిన వారు అందరిని కలుపుకొని ఆలయ అభివృద్ధి కోసం కృషి చేయాలని తన వంతు గా మున్సిపల్ పాలకవర్గం దేవాదాయ అభివృద్ధి కి అండగా ఉంటుందని దేవాలయ అభివృద్ధి విషయంలో తన వ్యక్తిగత సహకారం కూడా ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి, మాజీ దేవాలయ అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్, చింతల సాయిలు, దాచేపల్లి ప్రకాష్, కామిశెట్టి చంద్రశేఖర్, కంచర కుంట్ల వెంకటరెడ్డి, అంజనేయులు, అంతటి రాము గౌడ్, తాడూరి పరమేష్, తీరం దాసు జగన్నాథ్, మలిగే శ్రీను, పెద్దగోని రమేష్ గౌడ్ అర్చకులు ఓంకార్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

కరెంటు పునరుద్ధరణలో విద్యుత్ కార్మికుల సేవా దృక్పథం మరువ లేనిది.

ఎస్.సి. బి.నవీన్ కుమార్.

నారాయణపేట నవంబర్ 10 : ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో అర్నాబ్ తూఫా న్ ప్రభావిత ప్రాంతాల్లో తుఫాను ప్రభావం తో విద్యుత్ పోల్స్ విరిపోయి అక్కడి గ్రామాలు చీకటి తో ఉన్నందున తెలంగాణ రాష్ట్రం నారాయణపేట సర్కిల్ నుండి వెళ్ళి మన విద్యుత్ ఏ.ఈ. లు నాగశే ఖర్ రెడ్డి (డి.పి.) , కన్స్ట్ రక్షన్ ఏ.ఈ. బానోదయ్ లు వీరి వెంబడి కాంట్రాక్టర్ కృష్ణ మరో 23 మంది కార్మికులు వెళ్ళి పునరుద్ధరణ పనులు చేసి నందున నారాయణ పేట సర్కిల్ తరపున సూప రింటెండెంట్ ఇంజనీర్ బి.నవీన్ కూమార్ ఆధ్వ ర్యంలో మంగళవారం శాలువా, సర్టిఫికెట్ తో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఈ. నవీన్ కుమార్ మాట్లాడుతూ ఆపద సమయంలో ప్రక్క రాష్ట్రం ప్రజలు ఇబ్బందుల తో ఉన్నప్పుడు మానవతా దృక్పథంతో మా పై అధికా రుల ఆదేశం మేరకు ఇక్కడి నుండి నారాయణపేట సర్కిల్ తరపున మా వంతు అక్కడ ప్రజలకు కరెంటు సరఫరా అందించేం దుకు వెళ్ళిన సిబ్బందికి అభినందన సభ ఏర్పాటు చేసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆపరేషన్ డి.ఈ శ్రీనివాస్ మాట్లాడు తూ తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో ప్రతి రోజు పునరుద్ధరణ పనుల్లో కార్మి కులు మంచిగా పని చేసి అక్కడి ప్రజల మన్ననలు పోదటం మన రాష్ట్రానికి గర్వకారణం అన్నారు. ప్రతి ఉద్యోగి తన విధినిర్వహ ణలో ప్రకృతి విపత్తులో పాల్గోనటం పూర్వజన్మ సుకృతం అని డి.ఈ.టి. సభావత్ రాజు నాయక్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏ.డి. ప్రదీప్ కుమార్, ఏఈ మహేష్ గౌడ్, రూరల్ ఏఈ సాయినాథ్ రెడ్డి, ఏ.ఈ.టి. వెంకటకృష్ణ రెడ్డి, సతీష్, జె.ఏ.ఓ. గోవర్దన్ , సర్కిల్, ఈ.ఆర్.ఓ. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

రైతు సంఘం జాతీయ మహాసభలు జయప్రదం చేయండి.

రైతు పోరాటాలకు కార్మిక వర్గం మద్దతు.

పెదగడియారం సెంటర్లో మానవహారం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ : నవంబర్ 15 నుండి 18 వరకు జరుగు అఖిలభారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభల సందర్భంగా బహిరంగ సభలో కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి జిల్లా కార్యదర్శి ఎండి సలీం పిలుపునిచ్చారు. నల్గొండ పట్టణ ఎగుమతి దిగుమతి హమాలి వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రైతు మహాసభలు జయప్రదం చేయాలని పెదగడియారం సెంటర్లో మానవహారం నిర్మించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక భూమిక పోషించిన నల్లగొండ జిల్లా కేంద్రంలో 36వ జాతీయ రైతు మహాసభలు జరగడం అభినందనీయమని అన్నారు రైతాంగం చేస్తున్న పోరాటాలకు కార్మిక వర్గం సంపూర్ణ మద్దతు ఉంటుందని కార్మిక కర్షక మైత్రితో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలపై నికరమైన పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. సిఐటియు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అనేక ఐక్య పోరాటాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. నలగొండ నగరానికి వస్తున్న జాతీయ నాయకులకి స్వాగతం పలుకుతూ కార్మిక వర్గం బహిరంగ సభలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా కార్యదర్శి సయ్యద్ హాశం, జిల్లా ఉపాధ్యక్షులు లకపాక రాజు, దండెంపల్లి సత్తయ్య పట్టణ కన్వీనర్ అవుట రవీందర్ ,జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ నల్గొండ పట్టణ ఎగుమతి దిగుమతి హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు అవురేశు మారయ్య కార్యదర్శి లక్ష్మిపతి మాజీ కార్యదర్శులు వీరయ్య ,రవి సభ్యులు అంజయ్య దూదిమెట్ల వెంకన్న జగదీష్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలిగా మూడవసారి గోపగాని మాధవి ఎన్నిక.





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ : నల్లగొండ జిల్లా మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలిగా గోపగాని మాధవిని మూడవసారి నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ నియామక ఉత్తర్వులు అందజేశారు. గోపగాని మాధవి గత రెండు పర్యాయాలు జిల్లా మహిళా అధ్యక్షురాలుగా జిల్లాలో మహిళా కాంగ్రెస్ ను విస్తృతపరిచి పార్టీ కార్యక్రమాలను పార్టీ పిలుపును అనుసరించి అనేక కార్యక్రమాలు విజయవంతం చేశారు. ఆమె పార్టీకి చేసిన సేవలను గుర్తించిన అధిష్టానం మూడోసారి కూడా అధ్యక్షురాలుగా ప్రకటించారు.ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆదేశానుసారం పార్టీని బలోపేతం చేస్తూ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ కాంగ్రెస్ పార్టీ మరోసారి అధికారంలోకి రావడానికి నిరంతరం పనిచేస్తామన్నారు. కాగా మాధవి నియామకం పట్ల పలువురు కాంగ్రెస్ నాయకులు అభిమానులు హర్షం వ్యక్తం చేశారు

పుట్టినరోజు సందర్భంగా వేముల గోపీనాథ్ ఆశీర్వదించిన పున్నా కైలాస నేత .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ : తెలంగాణ మలిదశ విద్యార్థి ఉద్యమకారుడు , తుంగతుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వేముల గోపీనాథ్ జన్మదినం సందర్భంగా నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత ని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.. ఈ సందర్భంగా తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, స్నేహితులు, ఆత్మీయులు పెద్దలు పలువురు వేముల గోపీనాథ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటూ ప్రజా సేవలో ముందుకు సాగాలని పలువురు కోరారు. అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పలువురు పెద్దలు సూచించారు. జిల్లా అధ్యక్షుల్ని కలిసిన వారిలో శాలి గౌరారం మండల సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు తోటకూరి పరుశురాం, శాలి గౌరారం మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇంధనూరి శ్రీను, ఉప సర్పంచ్ అంబాల హరీష్, నాగార్జున ,బన్నీ, వినీత్, సందీప్, శరత్,తదితరులు ఉన్నారు..

అభివృద్ధి పూచీ నాది...అండగా నిలవండి

18న నితిన్ నబిన్ మహాపాదయాత్రకు హాజరై మద్దతివ్వండి

దేశవ్యాప్తంగా 'కరీంనగర్' పేరు మారుమోగేలా "మహా పాదయాత్ర"ను సక్సెస్ చేయండి

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ విజ్ఞప్తి

50వ డివిజన్ లో రూ.79 లక్షల వ్యయంతో డ్రెయిన్, కల్వర్ట్ పనులకు శంకుస్థాపన చేసిన కేంద్ర మంత్రి



కరీంనగర్ నవంబర్ 11 లోకల్ గైడ్ ప్రతినిధి : "కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసే పూచీ నాది. కేంద్ర, రాష్ట్రాల సహకారంతో అభివృద్ధి చేస్తున్నా. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ సహకారంతో కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులు తెస్తున్నా. అండగా నిలిచి మరింత ఆదరించండి"అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో "సర్" పేరిట రాజ్యాంగ సంస్థలపై విపక్షాలు చేస్తున్న దాడిని తిప్పికొట్టి ప్రజలకు వాస్తవాలు తెలియజేసేందుకు బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ ఈనెల 18న కరీంనగర్ వస్తున్నారని, ఆరోజు నిర్వహించే మహాపాదయాత్రకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ప్రతి ఒక్కరూ హాజరై మద్దతు తెలపాలని కోరారు. ఈరోజు ఉదయం 50 వ డివిజన్ లోని జ్యోతినగర్ ఎక్స్‌ప్లోరికా స్కూల్ సమీపంలో రూ. 79.20 లక్షల మునిసిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న ఆర్.సి.సి. డ్రైన్, స్లాబ్ కల్వర్ట్ నిర్మాణ పనులకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, స్థానిక కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ రావులతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానికులతో కాసేపు ముచ్చటించారు. "కరీంనగర్ పార్లమెంట్ ను అన్ని విధాలా అభివృద్ధి చేసే పూచీ నాది. మోదీ, అమిత్ షా, నితిన్ నబిన్ సహకారంతో కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులు తెస్తున్నా. అభివృద్ధి పనులు చేస్తున్నా. ఈనెల 18న నితిన్ నబిన్ తొలిసారి కరీంనగర్ కు వస్తున్నారు. ఈ నేపథ్యంలో నిర్వహిస్తున్న "మహా పాదయాత్ర"కు కరీంనగర్ పార్లమెంట్ నుండి ప్రతి ఒక్కరూ హాజరై సంఘీభావం తెలిపండి."అని కోరారు.

కలం అమ్మకానికి కాదు! నకిలీ జర్నలిజానికి కళ్లెం ఎప్పుడు

సంపాదకీయం । వనం రామకృష్ణ



కలం అంటే కేవలం అక్షరాలు కాదు.. అది బాధ్యత. కెమెరా అంటే కేవలం దృశ్యాలు కాదు.. అది సమాజానికి సాక్ష్యం. మైక్ అంటే కేవలం గొంతు కాదు.. ప్రజల తరఫున ప్రశ్నించే హక్కు. అందుకే జర్నలిజాన్ని ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా అభివర్ణిస్తారు. కానీ ఆ స్తంభానికే కొందరు స్వార్థపరుల చేతుల్లో పగుళ్లు వస్తున్నాయంటే ఆందోళన చెందాల్సిందే. పత్రికా రంగంలో నిజాయితీగా పనిచేసే వారి సంఖ్య తక్కువేమీ కాదు. ప్రతికూల పరిస్థితుల్లోనూ ప్రజల సమస్యలను వెలుగులోకి తెచ్చే విలేకరులు ఎందరో ఉన్నారు. అధికారుల ఒత్తిళ్లను, రాజకీయ ప్రభావాలను, ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ వాస్తవాలను ప్రజల ముందుంచే జర్నలిస్టులు ఉన్నారు. అయితే కొద్దిమంది చేస్తున్న దుర్వినియోగం మొత్తం వృత్తి విశ్వసనీయతను ప్రశ్నార్థకంగా మారుస్తోంది.జర్నలిజం ప్రశ్నించాలి.. కానీ బెదిరించకూడదు. వార్త వెలుగులోకి తేవాలి.. కానీ వార్త పేరుతో వసూలు చేయకూడదు. అధికారాన్ని నిలదీయాలి.. కానీ వ్యక్తిగత లాభం కోసం అధికారాన్ని దుర్వినియోగం చేయకూడదు. ఈ ప్రాథమిక గీత చెరిగిపోయినప్పుడే అసలు ప్రమాదం మొదలవుతుంది. గుర్తింపు కార్డు ఉంటే చాలు?ఇటీవల మీడియా రంగంలో వచ్చిన సాంకేతిక విప్లవం సమాచార ప్రసారాన్ని ప్రజాస్వామ్యీకరించింది. ఒక చిన్న గ్రామం నుంచి వచ్చిన సమస్య కూడా క్షణాల్లో రాష్ట్రవ్యాప్తంగా చర్చకు వస్తోంది. సామాజిక మాధ్యమాలు సామాన్యుడికి గొంతుకను ఇచ్చాయి. ఇది స్వాగతించాల్సిన పరిణామమే. అయితే ఇదే అవకాశాన్ని కొందరు దుర్వినియోగం చేస్తున్నారు.ఒక వెబ్‌సైట్ ప్రారంభించడం.. ఒక సోషల్ మీడియా పేజీ పెట్టడం.. కెమెరా పట్టుకోవడం.. మెడలో ఓ గుర్తింపు కార్డు వేసుకోవడం.. వెంటనే 'మీడియా' పేరుతో తిరగడం. వృత్తిపరమైన శిక్షణ, సంస్థాగత బాధ్యత, వార్తా ధ్రువీకరణ, నైతిక ప్రమాణాలు లేకుండానే జర్నలిస్టులమని చెప్పుకునే ధోరణి పెరగడం ఆందోళనకరం.కానీ ఇక్కడ మరో విషయాన్ని స్పష్టంగా చెప్పాలి. విద్యార్హత ఒక్కటే జర్నలిస్టుకు ప్రమాణం కాదు. అనుభవం, వార్తా సేకరణ సామర్థ్యం, వాస్తవ నిర్ధారణ, నైతికత, ప్రజా ప్రయోజనం పట్ల నిబద్ధత కూడా అంతే ముఖ్యమైనవి. కాబట్టి సమస్యను 'ఎవరు జర్నలిస్టులు ' అనే ప్రశ్నకే పరిమితం చేయకుండా 'ఎవరు జర్నలిజం పేరును దుర్వినియోగం చేస్తున్నారు?' అన్న దిశలో చూడాలి.వార్తా బెదిరింపా ఒక అధికారి తప్పు చేస్తే ప్రశ్నించాలి. ఒక వ్యాపారి చట్టాన్ని ఉల్లంఘిస్తే వార్తగా రాయాలి. ఒక ప్రజాప్రతినిధి అవినీతికి పాల్పడితే ఆధారాలతో బయటపెట్టాలి. ఇవన్నీ జర్నలిజం బాధ్యతలే.కానీ అదే అంశాన్ని వ్యక్తిగత ప్రయోజనం కోసం ఉపయోగించడం మొదలైతే?'డబ్బు ఇవ్వకపోతే వార్త వేస్తాం'..'మా మాట వినకపోతే మీ పరువు తీస్తాం'..'మాకు సహకరించకపోతే వరుస కథనాలు వస్తాయి'..ఇలాంటి ధోరణి నిజమైతే అది జర్నలిజం కాదు. వార్తను ఆయుధంగా మార్చి వ్యక్తిగత ప్రయోజనం పొందే ప్రయత్నం.ప్రజలకు ప్రశ్నించే హక్కు ఉంది. జర్నలిస్టుకు కూడా ప్రశ్నించే హక్కు ఉంది. కానీ ఎవరి గౌరవాన్ని, జీవనోపాధిని, ప్రతిష్ఠను దెబ్బతీస్తానని బెదిరించి ప్రయోజనం పొందే హక్కు ఎవరికీ లేదు.నిజమైన జర్నలిస్టుకు నష్టంనకిలీ జర్నలిజం వల్ల మొదట నష్టపోయేది నిజమైన జర్నలిస్టే.ప్రజా సమస్యల కోసం అధికారుల కార్యాలయాల చుట్టూ తిరిగే విలేకరిని కూడా అనుమానంగా చూడటం మొదలవుతుంది. నిజమైన వార్తతో వెళ్లినప్పుడు 'ఇది కూడా ఏదైనా డిమాండ్ కోసమేనా?' అనే అనుమానం వస్తుంది. ఒకరు చేసిన తప్పుకు మరొకరు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.ఇది కేవలం జర్నలిస్టుల సమస్య కాదు. ప్రజాస్వామ్య సమస్య.ఎందుకంటే మీడియాపై ప్రజలకు నమ్మకం లేకపోతే అవినీతి వెలుగులోకి రావడం కష్టం. అధికార దుర్వినియోగంపై ప్రశ్నలు తగ్గుతాయి. బాధితుల గొంతుక బలహీనమవుతుంది. ప్రజలకు చేరాల్సిన కీలక సమాచారం మధ్యలోనే ఆగిపోవచ్చు.ప్రభుత్వానిదీ బాధ్యతేనకిలీ జర్నలిజాన్ని అరికట్టే బాధ్యత కేవలం మీడియా సంస్థలపై నెట్టివేయడం సరిపోదు. ప్రభుత్వ వ్యవస్థ కూడా తన వంతు బాధ్యత నిర్వర్తించాలి.అక్రెడిటేషన్ ప్రక్రియ పారదర్శకంగా ఉండాలి. నిజంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు గుర్తింపు, భద్రత, అవసరమైన సౌకర్యాలు అందాలి. అదే సమయంలో మీడియా పేరుతో మోసం, బెదిరింపులు, బలవంతపు వసూళ్లు జరిగితే చట్టం తన పని తాను చేయాలి.అయితే ఈ చర్యల పేరుతో ప్రభుత్వాన్ని విమర్శించే స్వతంత్ర మీడియాపై ఒత్తిడి పెంచే అవకాశం కూడా ఉండకూడదు.నకిలీ జర్నలిజాన్ని అరికట్టాలి.. స్వతంత్ర జర్నలిజాన్ని కాదు.ఈ రెండింటి మధ్య తేడాను గుర్తించడమే అసలు పరిపాలనా పరీక్ష.మీడియా యాజమాన్యాలు మేల్కొనాలిపత్రికా సంస్థలు తమ ప్రతినిధుల విషయంలో మరింత బాధ్యత వహించాల్సిన సమయం వచ్చింది. గుర్తింపు కార్డు ఇచ్చి బాధ్యత పూర్తయిందనుకోవడం సరికాదు.ప్రతినిధులకు వృత్తిపరమైన శిక్షణ, నైతిక ప్రమాణాలపై అవగాహన, వార్తా ధ్రువీకరణ పద్ధతులు, చట్టపరమైన పరిజ్ఞానం అవసరం. సంస్థ పేరు ఉపయోగించి ఎవరు ఏమి చేస్తున్నారనే దానిపై పర్యవేక్షణ ఉండాలి.సంస్థ పేరు ప్రతినిధికి కవచం కాదు.. సంస్థకు ప్రతినిధి బాధ్యత.తప్పు చేసినప్పుడు వ్యక్తిని మాత్రమే కాకుండా వ్యవస్థలో ఎక్కడ లోపం జరిగిందో కూడా పరిశీలించాలి.జర్నలిస్టు సంఘాల పాత్ర ఎక్కడపత్రికా సంఘాలు కేవలం సభ్యత్వాలు ఇవ్వడం, కార్యక్రమాలు నిర్వహించడం వరకే పరిమితం కాకూడదు. వృత్తి గౌరవాన్ని కాపాడే స్వీయ నియంత్రణ వ్యవస్థలను బలోపేతం చేయాలి.తప్పుడు గుర్తింపులు, వృత్తి పేరుతో మోసాలు, బెదిరింపులు వంటి అంశాలపై ఫిర్యాదులు వస్తే వాటిని పరిశీలించే అంతర్గత విధానాలు ఉండాలి. అదే సమయంలో జర్నలిస్టులపై వచ్చే తప్పుడు ఆరోపణల నుంచి నిజమైన విలేకరులను కాపాడే వ్యవస్థ కూడా అవసరం.ప్రజలూ జాగ్రత్తపడాలిసమాచార విప్లవం ప్రజలకు శక్తిని ఇచ్చింది. అదే సమయంలో బాధ్యతను కూడా పెంచింది.సోషల్ మీడియాలో వచ్చిన ప్రతి సమాచారం వార్త కాదు. వైరల్ అయిన ప్రతి వీడియో నిజం కాదు. మైక్ పట్టుకున్న ప్రతి వ్యక్తి జర్నలిస్టు కాదు. ఎవరి మీదైనా ఆరోపణలు చేసే సమాచారాన్ని ధ్రువీకరించకుండా పంచుకోవడం ద్వారా మనమే తప్పుడు ప్రచారానికి వాహకులమవుతాం.చదివే ముందు ఆలోచించాలి.నమ్మే ముందు నిర్ధారించాలి.పంచే ముందు బాధ్యత గుర్తుంచుకోవాలి.ఇది నేటి డిజిటల్ సమాజానికి తప్పనిసరి పౌర ధర్మం.కలానికి గౌరవం రావాలంటే..జర్నలిజాన్ని కాపాడేది చట్టం ఒక్కటే కాదు. జర్నలిస్టు నైతికత, మీడియా సంస్థల బాధ్యత, ప్రభుత్వ పారదర్శకత, ప్రజల అప్రమత్తత.. ఈ నాలుగూ కలిసినప్పుడే నమ్మకమైన మీడియా వ్యవస్థ నిర్మాణమవుతుంది.కలం శక్తివంతమైనది. అందుకే దాన్ని ఎవరి చేతిలో పడితే వారి చేతిలో ఆయుధంగా మారనివ్వకూడదు.ప్రశ్నించే కలాన్ని రక్షించాలి.బెదిరించే కలానికి కళ్లెం వేయాలి.నిజాన్ని వెలిగించే మైక్‌కు గౌరవం ఇవ్వాలి.వార్త పేరుతో స్వార్థం నడిపే ముసుగులను తొలగించాలి.ఎందుకంటే జర్నలిజం ఒక ఉద్యోగం మాత్రమే కాదు.. ప్రజలు అప్పగించిన విశ్వాసం.ఆ విశ్వాసాన్ని అమ్ముకున్న రోజు ఒక వ్యక్తి మాత్రమే దిగజారడు.. మొత్తం వృత్తి ప్రతిష్ఠ దెబ్బతింటుంది. అందుకే నకిలీ జర్నలిజాన్ని ప్రశ్నించడం మీడియా వ్యతిరేక చర్య కాదు. నిజమైన జర్నలిజాన్ని కాపాడే ఉద్యమం.కలం ప్రజల కోసం పనిచేసినంతకాలం అది ప్రజాస్వామ్యానికి కవచం.కలం స్వార్థానికి అమ్ముడుపోయిన రోజు..అది కవచం కాదు.. సమాజం గుండెలపై పెట్టిన కత్తి.ఆ కత్తికి కళ్లెం వేయాల్సిన సమయం ఇదే.వనం రామకృష్ణ,9440724576

మేడ్చల్ జిల్లా లోకల్ గైడ్ ప్రతినిధి.

విలువలు విజయాలకు ప్రతీక స్వేరో ఆర్గనైజేషన్

మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్



హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్10(లోకల్ గైడ్ న్యూస్) : స్వేరో ఆత్మీయ సమ్మేళనం కన్వీనర్ మంద శ్యామ్ ఆధ్వర్యంలో హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రం వద్ద స్వేరో ఆత్మీయ సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని మంగళవారం రోజున నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ హాజరు అయ్యారు.అనంతరం పార్టీ శ్రేణులు, స్వేరో సభ్యులతో కలిసి పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం రాసిన భారత రత్న డా. బీఆర్ అంబేద్కర్ ఆలోచన విధానం, స్ఫూర్తితో తెలంగాణ ప్రజలకు ఉద్యమ నేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. కేసీఆర్1000 పైగా గురుకులాలను ఏర్పాటు చేసి పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు ఉన్నత విద్య అందేలా చేశారు.సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ లో చదివిన ఎందరో విద్యార్థులు గొప్ప గా ఎదిగారని తెలిపారు.పూర్ణ, ఆనంద్ ఎవరెస్టు అధిరోహించారు, వేలాదిమంది విద్యార్థులు డాక్టర్స్, ఇంజనీర్స్ అయ్యారని వివరించారు.కేసీఆర్ ఆలోచనను ఆచరణలో చూపిన నాటి గురుకులాల సెక్రటరీ, నీతి నిజాయితీ నిబద్ధత కలిగిన ఆఫీసర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని కొనియాడారు.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్వేరో ఆర్గనైజేషన్ స్థాపించారని, ఈ ఆర్గనైజేషన్ సమాజానికి ఎంతో మేలు చేస్తోందని అన్నారు. స్వేరో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఈ నెల 22న నిర్వహించనున్న స్వేరో ఆర్గనైజేషన్ కి సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

నిర్వాహకులు మంద శ్యామ్ కుమార్

ఈసందర్భంగా మాట్లాడుతూ...స్వేరో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని10 వేల మందితో హనుమకొండ కాళోజీ కళాక్షేత్రంలో నిర్వహించనున్నామని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్వేరో ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు,మాజీ ఐపీఎస్ అధికారి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హాజరవుతారని అన్నారు.స్వేరో సంస్థ బహుజనుల ఆర్థికం ఆత్మగౌరవం ఆకాంక్షలు మేరకు పని చేస్తుందని తెలిపారు.పార్టీలకు అతీతంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. మజీ సీఎం కేసీఆర్ విద్యకు ప్రాధాన్యం ఇచ్చి పేద పిల్లలు ఉన్నత చదువులు చదివేలా చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమానికి స్వేరోలు తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నార్లగిరి రమేష్, పులి రజినీకాంత్, వేల్పుల వేణు, జానకిరాములు, సుంచు కృష్ణ, కాటాపూర్ రాజు, అష్రఫ్, ఎస్కే మహమూద్, యాదగిరి, రఘు, గబ్బెట శ్రీనివాస్, శివకుమార్, పబ్బోజు శ్రీకాంత్ చారి, సౌరం రఘు, బీఆర్ఎస్ నాయకులు నీలం రాజ్‌కిషోర్, మూటిక రాజు యాదవ్, తక్కళ్లపల్లి వినీల్ రావు, స్వేరో వర్ధన్నపేట నియోజకవర్గం కన్వీనర్ చాతల్లా వేణుగోపాల్, పరకాల నియోజకవర్గం కన్వీనర్ ఒంటేరు చక్రి సోషల్ మీడియా ఇన్చార్జ్ తెల్లూరి సురేష్ వంశీ కో కన్వీనర్ రాజేశ్వరి, రజిత, మౌనిక, ఓంకార్ యాదవ్, భూపాలపల్లి నియోజకవర్గం కో కన్వీనర్స్ వినోద్ కిరణ్ దుగ్గొండి మండల కన్వీనర్ గోర్కటి రాజ్కుమార్, ప్రవీణ్ మురారి వాపీస హాస్టల్స్ ఇంచార్జ్ అఖిల్, మైపాల్, స్టాలిన్ రాహుల్ శ్రీహస్ అర్జున్ జుజు మొదలగు వారు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ పార్లమెంట్ ఎస్సీ డిపార్ట్‌మెంట్ ఇన్‌చార్జిగా నియమితులైన దుర్గం శేఖర్ దంపతులకు జెడ్పీ హైస్కూల్ ఉట్నూర్ 1990--91 ఎస్ఎస్‌సీ బ్యాచ్ మిత్రుల ఆత్మీయ సన్మానం

చిన్ననాటి స్నేహితుడు రాజకీయ, సామాజిక రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదగడం గర్వకారణం -- బ్యాచ్ మిత్రులు

ఆదిలాబాద్ లోకల్ గైడ్ నవంబర్ 10 : ఆదిలాబాద్: ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దుర్గం శేఖర్ గారు ఆదిలాబాద్ పార్లమెంట్ ఎస్సీ డిపార్ట్‌మెంట్ ఇన్‌చార్జిగా నియమితులైన సందర్భంగా, ఆదిలాబాద్ పట్టణంలోని కైలాష్ నగర్‌లో గల ఆయన నివాసంలో జెడ్పీ హైస్కూల్ ఉట్నూర్ 1990--91 ఎస్ఎస్‌సీ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థి మిత్రులు దుర్గం శేఖర్--లావణ్య దంపతులను ఘనంగా, ఆత్మీయంగా సన్మానించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మిత్రులంతా చిన్ననాటి పాఠశాల జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆనాటి మధుర స్మృతులను పంచుకున్నారు. తమతో కలిసి చదువుకున్న స్నేహితుడు నేడు రాజకీయ, సామాజిక రంగాల్లో వివిధ కీలక బాధ్యతలు చేపడుతూ ప్రజాసేవలో ముందుకు సాగడం తమకెంతో ఆనందంగా, గర్వంగా ఉందని మిత్రులు హర్షం వ్యక్తం చేశారు.దుర్గం శేఖర్‌కు లభించిన ఈ నూతన బాధ్యత ద్వారా ఎస్సీ వర్గాల అభ్యున్నతికి, సామాజిక న్యాయ సాధనకు మరింత కృషి చేస్తూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనదైన సేవలందించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజల మన్ననలు పొందాలని మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా దీపావళి పండుగను పురస్కరించుకుని దుర్గం శేఖర్--లావణ్య దంపతులతో కలిసి మిఠాయిలు పంచుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో తాజోద్దీన్, బి. శ్రీనివాస్, అజంఖాన్, అంజన్న, రాజేశ్వర్ రెడ్డి, శంకరయ్య, స్వరూప రెడ్డి, వాణి, వనజ, స్వామి, జి. శ్రీనివాస్, తిరుపతి, కృష్ణ, సత్యం తదితర 1990--91 బ్యాచ్ పూర్వ విద్యార్థి మిత్రులు పాల్గొన్నారు.చిన్ననాటి స్నేహం కాలంతో మారదు.. బాధ్యతలు, హోదాలు పెరిగినా ఆత్మీయత మాత్రం ఎప్పటికీ నిలిచే ఉంటుందనే సందేశాన్ని ఈ స్నేహపూర్వక సన్మాన కార్యక్రమం చాటిచెప్పింది.



వేయి స్తంభాల దేవాలయంలో కార్తీక మాసోత్సవాలు

ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి...వెల్లడి





హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్10(లోకల్ గైడ్ న్యూస్) : భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేసిన ఎమ్మెల్యే..కులమతాలకు అతీతంగా భక్తి చైతన్యాన్ని పెంపొందించే పవిత్ర మాసం కార్తీక మాసం:హనుమకొండలోని చారిత్రక శ్రీ రుద్రేశ్వర స్వామి (వేయి స్తంభాల దేవాలయం) ఆలయంలో కార్తీక మాసోత్సవాలు మంగళవారం భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ పక్షాన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్తీక మాసోత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు. తెల్లవారుజామున బ్రాహ్మీ ముహూర్తంలో మంగళ వాయిద్యాల నడుమ ఉత్తిష్ఠ గణపతి ఆరాధనతో ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. అనంతరం రుద్రేశ్వర స్వామివారికి 11 లీటర్ల ఆవుపాలతో మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించడంతో పాటు సామూహిక రుద్రాభిషేకాలు జరిపించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..కార్తీక మాసం భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని, భక్తిభావాన్ని పెంపొందించే అత్యంత పవిత్రమైన మాసమని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలు కులమతాలకు అతీతంగా సామూహికంగా దీపాలు వెలిగించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించడం ఈ మాసం ప్రత్యేకత అని తెలిపారు. ఎంతో చారిత్రక ప్రాశస్త్యం కలిగిన వేయి స్తంభాల దేవాలయంలో పరమశివుడిని దర్శించుకుని, ప్రత్యేక పూజల్లో పాల్గొనడం ఎంతో ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పుప్పాల ప్రభాకర్, నాగరాజు, తోట వెంకటేశ్వర్లు, బోడ డిన్న తదితరులుపాల్గొన్నారు. ఆలయకార్యనిర్వహణాధికారి డి. అనిల్ కుమార్, ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ ఎమ్మెల్యే కు తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు అందించి ఆశీర్వచనం చేశారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకృష్ణ రెండెళ్ళి

నారాయణ స్కూల్‌లో ఘనంగా స్పోర్ట్స్ డే వేడుకలు"





ఖమ్మం : లోకల్ గైడ్ బ్యూరో: నారాయణ ప్రీమియర్ లీగ్ (ఎన్.పి.ఎల్) 2026--27లో భాగంగా బ్రాంచ్ లెవల్ కిడ్స్ స్పోర్ట్స్ డే వేడుకలను నారాయణ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్.రాంకీ హాజరయ్యారు . ప్రత్యేక ఆహ్వానితులుగా ఆర్ అండ్ హెడ్ సంగీత , ఆర్.ఐ క్రాంతి కుమార్ , కో ఆర్డినేటర్ నీలిమ పాల్గొన్నారు . ఈ సందర్భంగా విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు శారీరక దృఢత్వం , క్రమశిక్షణ , నాయకత్వ లక్షణాలు మరియు జట్టుగా పనిచేసే నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో క్రీడలు ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని పాఠశాల ప్రిన్సిపల్ నవీన్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు . చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో ఈ కిడ్స్ టీచర్స్ , పీఈటీలు చందు , పావని , లైఫ్ స్కిల్స్ ట్రైనర్స్ యశ్వంత్ , నరేష్ పాల్గొన్నారు .

నేరాలకు దూరంగా ఉండాలి....

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు.

బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్





మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : నేర ప్రవృత్తి కలిగిన రౌడీ షీటర్లు నేరాలకు దూరంగా ఉండాలని శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్ హెచ్చరించారు.మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలోని ఆయా పోలీస్ స్టేషన్ లలోని రౌడీ షీట్లకు మంగళవారం ఏసీపీ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతు శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ ముందస్తు చర్యలు చేపడుతోందని ఆయన అన్నారు.నేరాలు,అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడంలో భాగంగా రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తోందని పేర్కొన్నారు.గతంలో వివిధ నేరాలకు పాల్పడి రౌడీషీట్లు కలిగిన వ్యక్తులు ఇకనైనా తమ ప్రవర్తన మార్చుకోవాలని సూచించారు.గొడవలు,దాడులు,బెదిరింపులు,దౌర్జన్యాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా ప్రశాంత వాతావరణానికి సహకరించాలని కోరారు.ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు,అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు.కుటుంబ సభ్యుల బాధ్యతలను గుర్తించి గౌరవప్రదమైన జీవనం సాగించాలని,సబ్ డివిజన్ పరిధిలో జరిగే అనుమానాస్పద కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంటుందని,రౌడీషీటర్ల కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తామని తెలిపారు. ప్రజల భద్రత,నేరాల నియంత్రణే పోలీసుల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించినా,ప్రజలను భయభ్రాంతులకు గురిచేసినా చట్టపరమైన చర్యలు తప్పవని,నేరరహిత సమాజ నిర్మాణానికి ప్రతిఒక్కరు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐలు శ్రీనివాసరావు,హనోక్ దేవయ్య,ఎస్సైలు నరేష్,ప్రశాంత్,రామకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

సమిష్టి కృషితో ఎలినోవా ను ఎదుర్కొందాం

ఆరుతాడి పంటల వైపు రైతులు మొగ్గుచూపాలి

రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు


చింతకుంట విజయ రమణారావు





పెద్దపల్లి జిల్లా నవంబర్ 10 (లోకల్ గైడ్) : సుల్తానాబాద్ మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఏలినోవా ప్రభావం ఉందని ప్రభావాన్ని ప్రజలు రైతులు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని భూగర్భ జలాలు అడుగంటే ప్రమాదం ఉందని రైతులు ఎవరు వరి ధాన్యాన్ని పండించవద్దని ఆరు తాడిపంటల వైపు మొగ్గు నుచూపాలని అన్నారు. వరికి బదులు మొక్కజొన్న, వేరుశనగ, నువ్వులు, పొద్దు తిరుగుడు, పత్తి, తదితర పంటలు వేయాలని తద్వారా ఎక్కువ నీరు అవసరం లేకుండా అధిక దిగుబడి పొందవచ్చునని సూచించారు. సర్పంచులు గ్రామాలలో రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. నీటిని పొదుపుగా వాడుకొని ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. జనవరి మాసం వరకే విపరీతమైన ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశాలు ఉన్నాయని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమావేశంలో ఉదయం పలు అంశాలపై సభ కొనసాగింది.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాల సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, తాసిల్దార్ బషీరుద్దీన్, ఎంపీడీవో నీలగిరి దివ్య దర్శన్ రావు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు నామని రాజిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు శ్రీగిరి శ్రీనివాస్, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌జెండర్ల హక్కుల రక్షణపై అవగాహన..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు ట్రాన్స్‌జెండర్ల సంక్షేమం,హక్కులు,వారికి కల్పిస్తున్న చట్టపరమైన రక్షణపై అవగాహన కల్పించేందుకు ట్రాన్స్‌జెండర్ ప్రొటెక్షన్ సెల్ జిల్లా ఇంఛార్జి,మంచిర్యాల మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ నందర్భంగా వారి హక్కులు,భద్రత,సంక్షేమం,చట్టపరమైన రక్షణకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల చట్టం 2019 ప్రకారం ట్రాన్స్‌జెండర్లపై ఎలాంటి వివక్ష,వేధింపులకు పాల్పడినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.విద్య,ఉపాధి,నివాసం తదితర రంగాల్లో ట్రాన్స్‌జెండర్ల హక్కులకు చట్టం రక్షణ కల్పిస్తుందని వివరించారు.ఎవరైనా అవమానించినా,వేధింపులకు గురిచేసినా,తమ హక్కులకు భంగం కలిగించినా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు.ట్రాన్స్‌జెండర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలోని ట్రాన్స్‌జెండర్ ప్రొటెక్షన్ సెల్ ద్వారా ట్రాన్స్‌జెండర్ల భద్రత,సంక్షేమం కోసం అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు.వారి హక్కులు,చట్టపరమైన రక్షణపై సోషల్ మీడియా వేదికల ద్వారా కూడా విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు.సమాజంలో ట్రాన్స్‌జెండర్ల పట్ల ఎలాంటి వివక్షకు తావులేకుండా ప్రతి ఒక్కరు వారిని గౌరవంతో,సమానత్వ భావనతో చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఎస్ఐ హైమ సిబ్బంది పాల్గొన్నారు.

రైతు సంఘం 36వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి .

రైతాంగ పోరాటాలకు యువజనోద్యమం సంపూర్ణ మద్దతు

నల్లగొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఏఐకేఎస్ జాతీయ మహాసభల కరపత్రం విడుదల.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ . : నవంబర్ 15 నుండి 18 వరకు నల్లగొండలో నిర్వహించనున్న అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభలను, ముఖ్యంగా నవంబర్ 18న నిర్వహించే బహిరంగ సభను యువతీ యువకులు, యువ రైతులు, కార్మికులు, రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య నల్లగొండ పట్టణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు గుండాల నరేష్, పాలది కార్తీక్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ నాయకులు గుండాల నరేష్ మాట్లాడుతూ, వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చారిత్రాత్మక పాత్ర పోషించిన నల్లగొండ గడ్డపై అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభలు నిర్వహించడం ఎంతో గర్వకారణమని అన్నారు. దేశవ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి, రైతాంగ పోరాటాలను మరింత బలోపేతం చేయడానికి ఈ మహాసభలు దోహదపడతాయని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాల వల్ల అన్నదాతలు, కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. వ్యవసాయ రంగాన్ని, రైతాంగ హక్కులను కాపాడుకోవడంతో పాటు కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం రైతులు, కార్మికులు, యువత ఐక్యంగా ఉద్యమించాలని అధ్యక్ష, కార్యదర్శులు గుండాల నరేష్, పాలది కార్తీక్ పిలుపునిచ్చారు.రైతాంగం చేస్తున్న న్యాయమైన పోరాటాలకు యువజనోద్యమం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రైతాంగ, కార్మిక సమస్యలపై అనేక ఐక్య ఉద్యమాలు నిర్వహించామని, భవిష్యత్తులో కూడా రైతు, కార్మిక, యువజన ఐక్యతను మరింత బలోపేతం చేస్తూ పోరాటాలను కొనసాగిస్తామని తెలిపారు.నల్లగొండకు విచ్చేస్తున్న అఖిల భారత రైతు సంఘం జాతీయ నాయకులకు స్వాగతం పలుకుతూ, రైతాంగ సమస్యలపై జరిగే చర్చలకు, పోరాటాలకు మద్దతుగా యువత, విద్యార్థులు, కార్మికులు, ప్రజాస్వామికవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ మహాసభలను, నవంబర్ 18న జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు పోకల శశిధర్, బొల్లు రవీందర్, పట్టణ కమిటీ సహాయ కార్యదర్శి గుణాలపురి బాలరాజు, గద్దపాటి రఘువరన్, కిరణ్, అశోక్, నాగయ్య, యోగేశ్వర్, సురేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ సింగిల్ విండో ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు చేసిన 24 గంటల్లోనే రైతుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ

సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్

ఆరుతడి పంటలను వేయాలి

మహిళా సంఘం భవనాలకు భూమి పూజలు



పెద్దపల్లి జిల్లా నవంబర్ 10 (లోకల్ గైడ్) : సుల్తానాబాద్ మండలం నర్సయ్యపల్లి, బొంతకుంటపల్లి, గర్రెపల్లి, భూపతిపూర్ గ్రామాల్లో ఐకేపీ సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రలను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని సూచించారు. కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని నిర్వాహకులను పేర్కొన్నారు.ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేస్తామని అలాగే సూపర్ ఎల్నినో కారణంగా భూగర్భ జలాలు రోజురోజుకూ అడుగంటుతున్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. యాసంగిలో వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో సమృద్ధిగా పండే మొక్కజొన్న (మక్కలు), శెనగ వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసుకోవాలని పిలుపునిచ్చారు. దళారుల చేతిలో రైతులు మోసపోకుండా ఉండేందుకు మండలంలో ఐకేపీ సింగిల్ విండో ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ అందిస్తున్నామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధితో ఉందని ధాన్యం కొనుగోళ్ల విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులకు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచనలు చేశారు. ధాన్యం సేకరణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాల సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, తాసిల్దార్ బషీరుద్దీన్, ఎంపీడీవో నీలగిరి దివ్య దర్శన్ రావు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు నామని రాజిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు శ్రీగిరి శ్రీనివాస్ , మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో బజారు బిక్షపతి జన్మదిన వేడుకలు

అనాథల నవ్వుల్లోనే నిజమైన ఆనందం సమాజ సేవకుడు బజారు బిక్షపతి



ఇబ్రహీంపట్నం, నవంబర్ 10(లోకల్ గైడ్) : సమాజ సేవకుడు బజారు బిక్షపతి తన 42వ జన్మదినాన్ని ఆడంబరాలకు దూరంగా, ఆదర్శప్రాయంగా నిర్వహించుకున్నారు. స్థానిక 'మాతా పితరుల సేవాసదనం'లోని అనాథ వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుక జరుపుకున్నారు. అనంతరం ఆశ్రమవాసులకు అన్నదానం చేసి, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ... కుటుంబ సభ్యులకు దూరమైన వృద్ధులు ఎవరూ ఒంటరితనంతో ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. తమలాంటి వారిని సొంత పిల్లలుగా భావించి ఆశీర్వదించాలని కోరారు. తన కుమార్తె దివంగత బజారు దీక్షిత అకాల మరణం తర్వాత కలిగిన తీవ్ర వేదనలో ఈ వృద్ధుల ప్రేమానురాగాలే తనకు సాంత్వన చేకూర్చాయని ఆయన భావోద్వేగంతో గుర్తు చేసుకున్నారు. అప్పటినుంచి కుటుంబ వేడుకలను ఈ సేవాసదనంలోనే జరుపుతున్నట్లు చెప్పారు. యువత కూడా పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాల పేరిట దుబారా ఖర్చులు చేయకుండా, ఇలాంటి అనాథలు, వృద్ధుల మధ్య జరుపుకొని వారి ఆశీస్సులు పొందాలని పిలుపునిచ్చారు...ఈ కార్యక్రమంలో సేవాసదనం నిర్వాహకులు కోలా భాస్కరరావు, సీనియర్ పాత్రికేయులు దాయి శ్రీశైలం, ఆర్టీసీ ఉద్యోగి జంగయ్య, ఎలిమినేడు గ్రామానికి చెందిన శ్రీనివాస్ తదితరులు పాల్గొని బిక్షపతికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆశ్రమంలోని వృద్ధులు ఆయనకు నిండు మనసుతో దీవెనలు అందించారు.

నేటి బాలలే రేపటి బావి భారత నిర్మాతలు..

కొందుర్గు లో బాలల పరిరక్షణ కమిటీ సమావేశం:

బాలల హక్కుల సంరక్షణ ప్రతి ఒకరి బాధ్యత

చౌడపురం ప్రభాకర్ కొందుర్గ్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్.



లోకల్ గైడ్ న్యూస్ 10 కొందుర్గ్. : కొందుర్గ్ స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో సమగ్ర బాలల పరిరక్షణ పథకం బాలల పరిరక్షణ కమిటీ సభ్యుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో కొందుర్గు గ్రామ సర్పంచ్ చౌడపురం ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గ్రామంలో బాలల హక్కుల రక్షణ, భద్రత వారి సంక్షేమం కోసం చేపట్టవలసిన వివిధ అంశాలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు ఈ కార్యక్రమంలో ఈ సి డి ఎస్ సూపర్వైజర్ ఉజ్వల రాణి ఆశ్రాత ఎన్ జీ ఓ గీత సి పి ఎస్ స్టాఫ్ సర్ లత గ అంగన్వాడీ టీచర్లు మహిళా విద్యార్థులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రిఫ్రిజిరేటర్ కంప్రెషర్ పేలి అగ్నిప్రమాదం.. ఫర్నిచర్ దగ్ధం



గండిపేట, నవంబర్ 10 (లోకల్ గైడ్): బండ్లగూడ జాగీర్ పరిధిలోని బైరాగిగూడ శివసాయినగర్ కాలనీలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. కాలనీలోని లేన్ నంబర్ 4లో ఓ ఇంట్లో రిఫ్రిజిరేటర్ కంప్రెషర్ పేలడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.మంటలు వేగంగా వ్యాపించడంతో ఇంట్లోని ఫర్నిచర్ పూర్తిగా దగ్ధమైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అగ్నిప్రమాదానికి గల పూర్తి కారణాలు, జరిగిన నష్టంపై వివరాలు తెలియాల్సి ఉంది.

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా వాసిరెడ్డి నరేష్

పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపిన వాసిరెడ్డి నరేష్



గండిపేట్, నవంబర్ 10 (లోకల్ గైడ్) : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా వాసిరెడ్డి నరేష్‌ను తెలంగాణ కాంగ్రెస్ కమిటీ నియమించిందని మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా తనకు కీలక బాధ్యతలు అప్పగించినందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్, మీడియా అండ్ పబ్లిసిటీ కమిటీ చైర్మన్, భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్యామల కిరణ్ కుమార్ రెడ్డికి వాసిరెడ్డి నరేష్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ, లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి నరేష్ మాట్లాడుతూ.. ఈ నియామకాన్ని కేవలం ఒక పదవిగా కాకుండా, పార్టీ తనపై ఉంచిన నమ్మకానికి ప్రతీకగా, ప్రజలకు సేవ చేసే గొప్ప బాధ్యతగా భావిస్తున్నానని పేర్కొన్నారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వ విధానాలు, ప్రజా సంక్షేమ నిర్ణయాలు ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తానన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం, తెలంగాణ అభివృద్ధి లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పూర్తి నిబద్ధతతో, అంకితభావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు. తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ అధిష్టానానికి మరోసారి కృతజ్ఞతలు తెలుపుతూ, పార్టీ బలోపేతానికి, ప్రజా ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రచారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని వాసిరెడ్డి నరేష్ పేర్కొన్నారు.

మహనీయుల గుర్తింపు కను మరుగు చేయాలనా మీ ప్రయత్నం..

లేక దళితుల ఆత్మ గౌరవ ప్రతీకగా ఉంటున్న వారి ఆదర్శాలను తొక్కివేయాలనా

ఆగిర్యాల గ్రామంలోనాలుగవ రోజు దీక్షకు ప్రజా సంఘాల సంపూర్ణ మద్దతు..

పంచాయతీ పాలక వర్గం కక్ష గట్టి సాధింపు లేల..



లోకల్ గైడ్ న్యూస్ 10 కొందుర్గ్ : కొందుర్గ్ మండలం ఆగిర్యాల గ్రామంలో నిరహార దీక్ష నాలుగవ రోజు కు చేరుకుంది డా బిఆర్ అంబేద్కర్ యువజన అధ్యర్యంలో నిరాహార దీక్ష చేస్తున్న వారికి నేడు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షులు గూడెం చెన్నయ్య తన మద్దతును ప్రకటించి దీక్షలో కూర్చున్నారు గ్రామంలో మహనుబావుల లైన డా బిఆర్ అంబేద్కర్,జ్యోతి రావు పూలే, ఛత్రపతి శివాజీ , చాకలి ఐలమ్మ, బాబు జగజీవన్ రామ్,, ప్రొఫెసర్ జయశంకర్, భగత్ సింగ్, కొమరం బీమ్, లాంటి మహోన్నతుల, ఆశయాలను యువత చేస్తున్న తీరును మంచి పనులను చూసి జీర్ణించుకోలేక వారి అవకాశాలను అడ్డుకట్ట ఎలాగైనా వేయాలనీ పాలక వర్గం ఎత్తు గదలు ఒక్కటిగా అమలు చేస్తున్నారు గ్రామ సర్పంచ్ ఏశేఖర్ రెడ్డి,,,పాత గ్రామ పంచాయితీ భవనం.బాగులేఖనే ప్రజాపాలన సౌలభ్యం కోసం నిర్మిస్తున్న నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మిస్తున్నారు మరి అది కూల్చివేసి నూతన భవనం అక్కడేచేపట్టాలి కానీ గ్రామ సర్పంచ్ తన ఇష్టం మటుకు అట్టు ప్రక్కన ఉన్న ప్రజా అవసరాలను ఉపయోగపడే,స్థలం ఆక్రమించి, అంగన్వాడీ విశాఖ ప్రహరీ గోడ కూల్చివేసి ఇటు చౌరస్తాను ఆక్రమించి నూతన నిర్మాణం సంకల్పిస్తున్న ,పాలక వర్గం, గ్రామంలోఅలజడిని సృష్టించింది చిన్నపిల్లలకుఆట స్థలం కరువై పిల్లలు ఎటు స్థలం లేక రోడ్ పైన పిల్లలు ఆట పాట సాగిస్తున్నారు గ్రామ ప్రజలకు ఎంతో వినోద విజ్ఞాన సువిశాల సందర్శన ప్రదేశం కనుమగుచేస్తూ మహాయుల ఆశల ఆదర్శాలపై గోడల కట్టి ,కక్ష సాధిస్తున్నారని బడిలో గుడిలో సభలలో సమావేశాలలో దేశ సర్వోన్నత మహా నాయకుల గురించి మనమందరం చాలా గొప్పగా చెప్పుకుంటాం వారి ఆలోచన విధానానాన్ని అమలుచేస్తాం కానీ,ఆ గ్రామంలో మాత్రం మహనీయుల కోసం ఏర్పాటు చేసిన స్థల ప్రదేశ్యములో కక్ష పూరితంగా నూతన పంచాయతీ పేరుతో ప్రజలకు ఎంతో ఇబ్బందినీ కలిగిస్తున్నారు ఈ విషయంలో మరో సారి పునరాలోచన చేసి , పంచాయతీ భవనం నిర్మాణం వెంటనే ఆపి గతము లో నిర్మించిన పాత భవనం కూల్చి అదే ప్రదేశయంలో నూతన భవనం నిర్మించి మహనీయుల గౌరవానికి ఎలాంటి భంగం కలుగకుండా ప్రజలకు మేలు చేయాలన్నారు, పంచాయతీ పాలక వర్గం గ్రామ సర్పంచ్ తమ మొండి పట్టింపుకు వీడ కుంటే ఆమరణ నిరాహార దీక్షకు పూను కుంటామన్నారు....

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకృష్ణ రెండెక్కి

నిర్మల్ జిల్లాలో ఖాజదీ కి చిక్కిన మున్సిపల్ ఇంచార్జి కమిషనర్..



అదిలాబాద్ లోకల్ గైడ్ నవంబర్ 10(భైసా) : భైంసా మున్సిపల్ ఇంచార్జీ కమిషనర్ జాదవ్ సంతోష్ లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖాధికారులకు పటుబడ్డారు... మంగళవారం సాయంత్రం నిర్మల్ పట్టణంలోని మంచిర్యాల్ చౌరస్తా ప్రాంతంలోని కుబేర హోటల్ సమీపంలో ఘటన జరిగింది... భైంసా మున్సిపల్ డిప్యూటీ ఇంజనీర్ తో పాటు ఇంచార్జీ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న జాదవ్ సంతోష్ ఒక కాంట్రక్టర్ కు బిల్లు చెల్లించే విషయంలో రూ.50 వేలు లంచం డిమాండ్ చేసినట్లుగా తెలిసింది... సంబంధిత విషయంలో కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించినట్లుగా తెలిసింది... ఇందులో భాగంగానే ఏసీబీ అధికారుల సూచన మేరకు సదరు కాంట్రాక్టర్ నిర్మల్ లోని కుబేర్ హోటల్ సమీపంలో రూ.50 వేలను ఇంచార్జీ కమిషనర్ జాదవ్ సంతోష్ కు లంచంగా ఇచ్చాడు... ఇదే సమయంలో అక్కడే కాపు కాచి ఉన్న ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా ఆయనను పట్టుకున్నట్లుగా తెలిసింది..

కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన చిర్రా రవీందర్ యాదవ్

దీపావళి శుభాకాంక్షలు తెలిపిన రవీందర్ యాదవ్

కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటానికి కేటీఆర్ సూచన





లోకల్ గైడ్ శేరిలింగంపల్లి : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ను ఉద్యమకారుడు, బీఆర్ఎస్ శేరిలింగంపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకుడు చిర్రా రవీందర్ యాదవ్ మంగళవారం తెలంగాణ భవన్‌లో మర్యాదపూర్వకంగా కలసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలమైందంటూ ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని కేటీఆర్ సూచించినట్లు రవీందర్ యాదవ్ తెలిపారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ , ప్రభుత్వం పైన పోరాటం చేయాలనీ ఆయన సూచించినట్లు పేర్కొన్నారు. ఈ భేటీలో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి సంబంధించిన పలు సమస్యలను వారి దృష్టికి తీసుకుపోయినట్లు రవీందర్ యాదవ్ తెలిపారు.

ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ

విశ్వవిద్యాలయంలో క్షుద్ర రాజకీయాలు, కుట్రపూరిత కుతంత్రాలు!

సాధారణ పరిపాలనా బదిలీపై కక్షగట్టి...

వీసీ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్యపై మహిళా అధ్యాపకురాలితో నిరాధార ఆరోపణలు!

11 నెలల పాటు మౌనంగా ఉండి, ఇప్పుడు బురదజల్లే యత్నం వెనుక అసలు కుట్రదారులు ఎవరు? సమగ్ర విచారణ కోరిన వీసీ ప్రొఫెసర్ జానయ్య.

రాష్ట్ర డీజీపీకి ప్రొఫెసర్ జానయ్య వినతిపత్రం

రాజేంద్ర నగర్ , నవంబర్ 9 (లోకల్ గైడ్) : ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం లో గత రెండేళ్లుగా జరుగుతున్న వ్యవస్థాగత ప్రక్షాళనను, సంస్కరణల వేగాన్ని ఓర్వలేక కొందరు అసంతృప్త శక్తులు పన్నాగం పన్నీ తనపై అసత్య ఆరోపణలు చేస్తూ నా ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారని వ్యవసాయ విద్యాలయం ఉపకులపతి డాక్టర్ అల్సఫ్ జానయ్య ప్రకటనలో తెలిపారు. యూనివర్సిటీలో పరిపాలనాపరమైన బదిలీలను అడ్డంపెట్టుకుని వ్యక్తిగత ప్రతిష్టను దిగజార్చేందుకు జరుగుతున్న కుట్రలు చేస్తూ అసత్యపు ఆరోపణలు మోపుతున్నారు. ఈ దుర్మార్గపు కుట్రపై సమగ్ర దర్యాప్తు జరిపించి, వాస్తవాలను నిగ్గు తేల్చాలని కోరుతూ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కి అధికారికంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పరిపాలనా సర్దుబాట్లలో భాగంగా, నిజామాబాద్ జిల్లా రూరూర్‌లోని కాలేజ్ ఆఫ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో గత 12 ఏళ్లుగా పనిచేస్తున్న మరో వ్యక్తిని హైదరాబాద్ కు బదిలీ చేస్తూ, సదరు మహిళా అధ్యాపకురాలిని 2026 సెప్టెంబర్ 11న నిబంధనల ప్రకారం సాధారణ గ్రూప్ బదిలీ చేయడం జరిగింది. ఈ సాధారణ బదిలీని జీర్ణించుకోలేకపోయిన సదరు అధ్యాపకురాలు వ్యవస్థలో అశాంతి రగిలించాలనే దురుద్దితో ఇలా తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. 11 నెలల మౌనం వెనుక అసలు డ్రామా ఏమిటన్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ వేదికగా నవంబర్ 7న సదరు మహిళా అధ్యాపకురాలు చేసిన వ్యాఖ్యలు పూర్తిగా కల్పితం, పరువు నష్టం కలిగించేలా ఉన్నాయన్నారు. నేడు 64 ఏళ్ల వయస్సులో, తన వ్యక్తిగత నిజాయితీని, వీసీ పదవి గౌరవాన్ని మంటగలిపేందుకు కొన్ని శక్తులు చేస్తున్న ఈ ఉద్దేశపూర్వక దుర్మార్గపు యత్నం తీవ్ర క్షోభను కలిగించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డీజీపీకి వీసీ ప్రొఫెసర్ జానయ్య విజ్ఞప్తి: మహిళా ప్రొఫెసర్ చేసిన ఆరోపణల నిజం నిగ్గు తేలాలని, ఈ కుట్ర వెనుక అసలు సూత్రధారులు ఎవరనేది తేల్చాలని కోరుతూ డీజీపీని ప్రొఫెసర్ జానయ్య కోరారు:

జర్నలిస్టుల హక్కుల సాధనకు ఐక్యంగా ముందుకు సాగాలి : ఐటీడీఏ పీవో

టీజేఎంయూ ద్వితీయ మహాసభ కరపత్రాలను ఆవిష్కరించిన ఐటీడీఏ పీవో బీ రాహుల్



భద్రాచలం : లోకల్ గైడ్ న్యూస్ : జర్నలిస్టుల హక్కుల సాధనకు, సంక్షేమానికి ఐక్యంగా ముందుకు సాగాలని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బీ రాహుల్ సూచించారు. తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ (టీజేఎంయూ), నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ ఇండియా (ఎన్‌యూజేఐ) అనుబంధంగా నిర్వహించనున్న ద్వితీయ మహాసభ కరపత్రాలను మంగళవారం ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీజేఎంయూ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు సామల ప్రవీణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జి. ఉదయ రాఘవేంద్ర, భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులు జి. రామలక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీవో రాహుల్ మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ మీడియా ప్రతినిధులు అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టుల కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. వృత్తి విలువలు, నైతిక ప్రమాణాలను పాటిస్తూ సమాజ హితం కోసం పనిచేయాలని సూచించారు. అనంతరం టీజేఎంయూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు సామల ప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు ఐ. ప్రభాకర్ ఆదేశాల మేరకు నవంబర్ 21న పినపాక, భద్రాచలం నియోజకవర్గ స్థాయి ద్వితీయ మహాసభను సారపాక--తాళ్లగొమ్మూరు గ్రామంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, వృత్తిపరమైన సమస్యల పరిష్కారమే లక్ష్యంగా యూనియన్ నిరంతరం కృషి చేస్తోందని చెప్పారు. జర్నలిస్టుల మధ్య ఐక్యతను బలోపేతం చేస్తూ హక్కుల సాధన కోసం సమష్టిగా పోరాడుతామని స్పష్టం చేశారు. ఈ ద్వితీయ మహాసభకు జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సామల ప్రవీణ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీజేఎంయూ అశ్వారావుపేట నియోజకవర్గ అధ్యక్షులు ఎన్. హనుమంతరావు, పినపాక నియోజకవర్గ ఇన్‌చార్జి జి. సతీష్ కుమార్ పాల్గొన్నారు.

దండుమైలారం గ్రామకంఠం భూములపై విచారణ ముమ్మరం

4.20 ఎకరాల వివాదంపై క్షేత్రస్థాయి పరిశీలన..

పాత రికార్డులు తేల్చాలని ఆదేశం

రికార్డుల ట్యాంపరింగ్‌పై గ్రామస్థుల తీవ్ర ఆరోపణలు

1954 పహాణీ, 1973 లింక్ డాక్యుమెంట్లను తనిఖీ చేయాలని అదనపు కలెక్టర్ కిరణ్మయి ఆదేశం

ఇబ్రహీంపట్నం నవంబర్ 10 (లోకల్ గైడ్) : ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని దండుమైలారంలో సుమారు 4.20 ఎకరాల గ్రామకంఠం భూముల వ్యవహారం తీవ్ర దుమారం రేపుతోంది. భూ రికార్డుల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి, డీపీవో సురేష్ మోహన్ మంగళవారం





వివాదాస్పద స్థలాన్ని స్వయంగా పరిశీలించారు. పాత రెవెన్యూ రికార్డులను సమగ్రంగా పరిశీలించి, భూముల యాజమాన్య హక్కులు, సరిహద్దులపై పూర్తి స్పష్టత తీసుకురావాలని రెవెన్యూ యంత్రాంగాన్ని ఆదేశించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ.. 1954 నాటి పహాణీ, పైసల్ పట్టీ రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని స్పష్టం చేశారు. అలాగే 585/1973 డాక్యుమెంట్‌తో పాటు దానికి సంబంధించిన లింక్ దస్తావేజుల ప్రామాణికతను నిర్ధారించాలని ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ సునీత రెడ్డికి సూచించారు. సర్వేయర్ పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో సమగ్ర సర్వే జరిపించి గ్రామకంఠం భూముల హద్దులను తక్షణమే గుర్తించాలని ఆదేశించారు.

రికార్డుల ట్యాంపరింగ్ ఆరోపణలు

ఈ భూముల విషయంలో పెద్ద ఎత్తున రికార్డుల ట్యాంపరింగ్ జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. 2021లో రూపొందించిన కొన్ని పత్రాలను 1991 నాటి వివాదాస్పద భూములపై చిత్రీకరించేందుకు కుట్ర పన్నారని గ్రామస్థులు పేర్కొంటున్నారు. ఇందుకు సంబంధించి అప్పటి పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, స్థానిక కారోబార్‌పై ఆక్రమణదారుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న తాడూరి జనార్దన్ రెడ్డి తీవ్ర ఒత్తిడి తెచ్చారని తెలిపారు. అయితే, ఈ ఆరోపణల్లో నిజానిజాలు, పత్రాల ప్రామాణికత అధికారుల విచారణ నివేదికతోనే తేలనుంది. 1954 నాటి రికార్డుల నుంచి తాజా దస్తావేజుల వరకు సమగ్ర పరిశీలన జరిపితేనే అసలు హక్కుదారులు ఎవరన్నది వెల్లడవుతుంది. ఉన్నతాధికారుల రంగప్రవేశంతో ఈ వివాదానికి శాశ్వత పరిష్కారం లభిస్తుందా అన్నది వేచి చూడాల్సి ఉంది. విచారణ నివేదికపై గ్రామస్థుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

ఆసియాలోనే అతిపెద్ద క్రైస్తవ జాతర..
ధరూర్‌లో 104వ మెథడిస్ట్ ఉత్సవాలు ప్రారంభం!

ఆరు రోజుల పాటు ఆధ్యాత్మిక సందడి.. దేశ, విదేశాల నుంచి లక్షలాదిగా తరలిరానున్న భక్తులు

35 ఎకరాల్లో భారీ ఏర్పాట్లు.. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక రవాణా, వైద్య, భద్రతా చర్యలు

1922లో ఇప్పచెట్టు కింద ప్రారంభమైన ప్రార్థనలు.. నేటికీ కొనసాగుతున్న 104 ఏళ్ల ఆధ్యాత్మిక సంప్రదాయం

లోకల్ గైడ్ -- వికారాబాద్ జిల్లా ప్రతినిధి : వికారాబాద్ జిల్లా ధరూర్ మండల కేంద్రంలో ఆసియాలోనే అతిపెద్ద క్రైస్తవ ఆధ్యాత్మిక జాతరగా పేరుగాంచిన 104వ మెథడిస్ట్ మహా ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆరు రోజుల పాటు కొనసాగనున్న ఈ మహా ఆధ్యాత్మిక వేడుకలు జోసెఫ్ దయానంద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాలకు తెలంగాణతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి, విదేశాల నుంచి కూడా లక్షలాది మంది క్రైస్తవ భక్తులు తరలిరానున్నారు. దీంతో ధరూర్ ప్రాంతమంతా భక్తి పారవశ్యంతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

104 ఏళ్ల చరిత్ర.. ఇప్పచెట్టు కింద మొదలైన ప్రార్థనలు!

ధరూర్ మెథడిస్ట్ మహా ఉత్సవాలకు సుదీర్ఘమైన చారిత్రక నేపథ్యం ఉంది. 1922లో హైదరాబాద్ నుంచి రైలులో ప్రయాణిస్తున్న మిషనరీ పాస్టర్ సీమన్స్, ధరూర్ రైల్వే స్టేషన్ సమీపంలో రైలు నిలిచిపోవడంతో అక్కడి నుంచి సమీపంలోని కాగ్నా నది తీరానికి చేరుకున్నట్లు చారిత్రక కథనం చెబుతోంది. అక్కడ ఉన్న ఒక ఇప్పచెట్టు కింద ప్రార్థనలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఇదే ప్రాంతంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తామని దేవునికి మొక్కుకున్నారు. ఆ తర్వాత అదే ఏడాది తిరిగి వచ్చి అక్కడ పవిత్ర సిలువను ప్రతిష్ఠించి ప్రార్థనా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. నాటి నుంచి ఏటా ఈ ఉత్సవాలు నిరంతరాయంగా కొనసాగుతూ 104 ఏళ్ల సుదీర్ఘ ఆధ్యాత్మిక సంప్రదాయంగా నిలిచాయి.

35 ఎకరాల్లో భారీ ఏర్పాట్లు.. 15 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం!

ఈ ఏడాది ఉత్సవాలకు వచ్చే భక్తుల సంఖ్యను దృష్టిలో



ఉంచుకొని నిర్వాహకులు, సంబంధిత అధికారులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. సుమారు 35 ఎకరాల విశాలమైన ప్రాంగణంలో ప్రార్థనా మండపాలు, భక్తుల విడిది కేంద్రాలు, వ్యాపార దుకాణాలు తదితర సౌకర్యాలను ఏర్పాటు చేశారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, గోవా తదితర రాష్ట్రాల నుంచి సుమారు 10 నుంచి 15 లక్షల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు.

భక్తుల సౌకర్యాల కోసం ప్రత్యేక చర్యలు

లక్షలాది మంది భక్తులు తరలివచ్చే నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించారు. భక్తులకు నిరంతర తాగునీటి సరఫరా అందించడంతో పాటు 24 గంటల వైద్య సేవల కోసం ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ వైద్య సహాయం అందించేందుకు సిబ్బందిని అందుబాటులో ఉంచారు.

రవాణా, పార్కింగ్‌పై ప్రత్యేక దృష్టి

హైదరాబాద్‌తో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక రవాణా ఏర్పాట్లు చేపట్టారు. రైళ్లు, ఆర్టీసీ బస్సుల ద్వారా భక్తులు సులభంగా ఉత్సవ ప్రాంగణానికి చేరుకునేలా చర్యలు తీసుకుంటున్నారు. వాహనాల రద్దీని నియంత్రించేందుకు ప్రత్యేక పార్కింగ్ స్థలాలను సిద్ధం చేశారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయి.

సీసీ కెమెరాలతో నిఘా.. భారీ పోలీసు బందోబస్తు

భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ పోలీసు శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. జాతర ప్రాంగణంతో పాటు పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి నిరంతర నిఘా కొనసాగిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.

విశ్వాసానికి ప్రతీకగా ధరూర్ మెథడిస్ట్ మహా ఉత్సవాలు

104 ఏళ్ల చరిత్ర కలిగిన ధరూర్ మెథడిస్ట్ మహా ఉత్సవాలు కేవలం ఒక మతపరమైన వేడుకగా మాత్రమే కాకుండా విశ్వాసం, ఐక్యత, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలుస్తున్నాయి. దేశ, విదేశాల నుంచి తరలివచ్చే భక్తులతో కాగ్నా నది తీరం మరోసారి ప్రార్థనలు, భక్తిగీతాలు, ఆధ్యాత్మిక సందేశాలతో మార్మోగనుంది. ఆరు రోజుల పాటు ధరూర్ ప్రాంతం ఆధ్యాత్మిక కేంద్రంగా భక్తజన సంద్రోహంతో కళకళలాడనుంది.

గుడిసెవాసులకు న్యాయం చేయకపోతే ఉప ముఖ్యమంత్రి పర్యటనను అడ్డుకుంటాం

మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్

హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్10(లోకల్ గైడ్ న్యూస్) : కాజీపేట ప్రెస్ క్లబ్ లో మంగళవారం రోజున బీఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకులతో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ..నెడు వస్తున్నా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ను 3 ప్రశ్నలు -3 డిమాండ్ అడుగుతున్న నేను అడిగే ఈ ప్రశ్నలకు నాయిని, భట్టి సమాధానం చెప్పాలి. ప్రశ్న 1).30 ఏండ్ల క్రితం కాంగ్రెస్ నాయకులే కాజీపేటలో సీలింగ్ ల్యాండ్, గవర్నమెంట్ ల్యాండ్ ఉందని చెప్పి కాంగ్రెస్ నాయకులే ఇక్కడ పేదలతో గుడిసెలు వేసేలా చేశారు..89 -94 వరకు ప్రజా సంఘాలు ఆ స్థలాన్ని కాపాడారు.. అక్కడ బస్టాండ్ నిర్మాణం కావాలని నాటి పాలకులు, అధికారులు ప్రకటించారు. ఆ గుడిసెవాసులకు బీఆర్ఎస్ హయాంలో ఏ ఇబ్బంది కలగనివ్వలేదు. ఆ స్థలం ఆక్రమణకు గురికాలేదు. పేద గుడిసెవాసులకు పట్టాలు ఇస్తామని చెప్పిన నాయిని రాజేందర్ రెడ్డి ఇప్పుడు మాట మార్చారు.ఈ స్థలం విషయంలో కోట్లాది రూపాయలు చేతులు మారాయి,ఈ విషయం పై నాయిని సమాధానం చెప్పాలి,ఈ స్థలం విషయంలో ఎమార్వో కు మేము వినతిపత్రం ఇచ్చి వారం గడిచిన ఇప్పటికి సమాధానం రాలేదు నాయిని రాజేందర్ బోర్డింగ్ ల మీద బొమ్మలు పెట్టుకున్నడు తప్ప చేసింది ఏమీ లేదు. 2)రెండో ప్రశ్న. బిఆర్ఎస్ హయాంలో కాజీపేట ప్రజల రవాణా సౌకర్యం కోరకు బ్రిడ్జి నిర్మాణం కోసం 76 కోట్ల నిధులు తెచ్చాం,అలాగే 80శాతం పనులు చేశాము. నాయిని రాజేందర్ రెడ్డి కాజీపేట బ్రిడ్జి నిర్మాణాన్ని 100 రోజుల్లో పూర్తి చేస్తాఅన్నాడు, కానీ100 రొజులు పోయి మూడు ఏండ్లు పూర్తి కావస్తోంది ఎందుకు పూర్తి చేయలేదు సమాధానం చెప్పాలి. 3)మూడో ప్రశ్న.కాజీపేట బస్టాండ్ రైల్వే స్టేడియం లో కడుతాను అన్నారు. 100 రోజుల్లో కాజీపేటలో బస్టాండ్ నిర్మాణం అన్నారు. మేము చేసిన పనులు తప్ప చేసింది ఏమీ లేదు,



3).డిమాండ్లు,వైఎస్ఆర్ నగర్ గుడిసె వాసుల తరపున పోరాడుతున్న బీఆర్ఎస్ నాయకుల పై పెట్టిన కేసులు తొలగించాలి.వైఎస్ఆర్ నగర్ గుడిసె వాసులపై దాడి చేసిన వారిపై కేసులు నమోదు చేయాలి, పట్టాలు ఇవ్వాలి లేదా ఆ ల్యాండ్ పేదలకు దక్కేలా చర్యలు చేపట్టాలి. భట్టి పర్యటన పూర్తి అయ్యేలోపు పేదలకు న్యాయం చేయాలి లేదా ప్రకటన చేయాలి. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, రైల్వే డివిజన్ విషయంలో మేము పోరాటం చేసినం. అప్పుడు నాయిని ఎక్కడ ఉన్నాడు, నోరు అదుపులో పెట్టుకో రాజేందర్ రెడ్డి అని అన్నారు. నెడు భట్టి విక్రమార్క వైఎస్ఆర్ నగర్ గుడిసెవాసులకు పట్టాల పంపిణీ పై సమాధానం రాకపోతే వారి పర్యటనను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ ప్రెస్ మీట్ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నార్లగిరి రమేష్, సుంచు కృష్ణ ,మాజీ కార్పొరేటర్ సంకు నర్సింగరావు, గబ్బేట శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు పాలడుగుల శివకుమార్, బేధరకోట రంజిత్, కుమ్మరి కోటిలింగం, కాటపురం రాజు ,బస్వా యాదగిరి, ఎన ఆఫ్జల్ , ంఎ మహమూద్, ఎన హుస్సేన్, మర్యాల కృష్ణ ,బండి చందర్, బరిగెల వినయ్ , పడిదెల శేఖర్, మాతంగి మెహన్ ,మంద శ్రీనివాస్, జన్ను శంకర్ తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాలకపుల్ల రెండెన్న

జర్నలిస్టుల హక్కుల సాధనకు ఐక్యంగా ముందుకు సాగాలి : ఐటీడీఏ పీవో

టీజేఎంయూ ద్వితీయ మహాసభ కరపత్రాలను ఆవిష్కరించిన ఐటీడీఏ పీవో బి రాహుల్



భద్రాచలం : లోకల్ గైడ్ న్యూస్ : జర్నలిస్టుల హక్కుల సాధనకు, సంక్షేమానికి ఐక్యంగా ముందుకు సాగాలని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బీ రాహుల్ సూచించారు. తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ (టీజేఎంయూ), నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ ఇండియా (ఎన్‌యూజేఐ) అనుబంధంగా నిర్వహించనున్న ద్వితీయ మహాసభ కరపత్రాలను మంగళవారం ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీజేఎంయూ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు సామల ప్రవీణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జి. ఉదయ రాఘవేంద్ర, భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులు జి. రామలక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీవో రాహుల్ మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ మీడియా ప్రతినిధులు అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టుల కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. వృత్తి విలువలు, నైతిక ప్రమాణాలను పాటిస్తూ సమాజ హితం కోసం పనిచేయాలని సూచించారు. అనంతరం టీజేఎంయూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు సామల ప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు ఐ. ప్రభాకర్ ఆదేశాల మేరకు నవంబర్ 21న పినపాక, భద్రాచలం నియోజకవర్గ స్థాయి ద్వితీయ మహాసభను సారపాక--తాళ్లగొమ్ముూరు గ్రామంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, వృత్తిపరమైన సమస్యల పరిష్కారమే లక్ష్యంగా యూనియన్ నిరంతరం కృషి చేస్తోందని చెప్పారు. జర్నలిస్టుల మధ్య ఐక్యతను బలోపేతం చేస్తూ హక్కుల సాధన కోసం సమష్టిగా పోరాడుతామని స్పష్టం చేశారు. ఈ ద్వితీయ మహాసభకు జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సామల ప్రవీణ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీజేఎంయూ అశ్వారావుపేట నియోజకవర్గ అధ్యక్షులు ఎన్. హనుమంతరావు, పినపాక నియోజకవర్గ ఇన్‌చార్జి జి. సతీష్ కుమార్ పాల్గొన్నారు.

వి.డి.ఓ.స్ కాలనీ ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లో రెండవ ప్రత్యేక బియ్యం

విక్రయ కేంద్రం ప్రారంభం.. జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్




ఖమ్మం, నవంబర్ - 10లోకల్ గైడ్ : స్థానిక గాంధీ చౌక్ వద్ద గల చాంబర్ ఆఫ్ కామర్స్ లో విజయవంతంగా నడుస్తున్న ప్రత్యేక బియ్యం విక్రయ కేంద్రానికి కొనసాగింపుగా, వినియోగదారులకు నాణ్యమైన బియ్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన సరసమైన ధరలకు అందుబాటులో ఉంచేందుకు ఖమ్మం పట్టణంలోని వి.డి.ఓ.స్ కాలనీలో గల ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లో మంగళవారం 2వ ప్రత్యేక బియ్యం విక్రయ కేంద్రాన్ని ప్రారంభించినట్లు జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కేంద్రంలో వివిధ రకాల బియ్యం ధరలను నిర్ణయించడం జరిగిందని, బిపిటి/కెఎన్ఎమ్ రకం బియ్యం కిలో రూ. 66, ఆర్ఎన్ఆర్/తెలంగాణ సోనా రకం బియ్యం కిలో రూ. 74, హెచ్ఎంటి/జెఎస్ఆర్ రకం బియ్యం కిలో రూ. 79 చొప్పున విక్రయించబడతాయని అన్నారు. మార్కెట్ కు వచ్చిన వినియోగదారులు బియ్యం కొనుగోలుకు విశేషంగా ముందుకు వచ్చారని, తమ ప్రాంతంలోనే నాణ్యమైన బియ్యం ప్రభుత్వం నిర్ణయించిన సరసమైన ధరలకు లభించడం పట్ల ప్రజలు సంతోషం, సంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు. ఖమ్మం పట్టణ, పరిసర ప్రాంతాల వినియోగదారులు ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పౌర సరఫరాల అధికారి ఆ ప్రకటనలో కోరారు.

పెండింగ్ కేసుల పరిష్కారానికి పక్కా ప్రణాళిక మహేశ్వరం డీసీపీ నారాయణరెడ్డి

ఇబ్రహీంపట్నం డివిజన్‌లో నెలవారీ నేర సమీక్ష

60 రోజులు దాటిన కేసులపై ప్రత్యేక నజర్

తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ భద్రతా ఏర్పాట్లపై సమీక్ష



ఇబ్రహీంపట్నం నవంబర్ 10 (లోకల్ గైడ్) : పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం అందించాలని మహేశ్వరం డీసీపీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. ఇబ్రహీంపట్నం డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులతో మంగళవారం నెలవారీ నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్ల పనితీరు, నమోదైన నేరాల దర్యాప్తు పురోగతిని డీసీపీ క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యంగా 60 రోజులు దాటి దర్యాప్తులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. గత సమీక్ష సమావేశాల్లో జారీ చేసిన ఆదేశాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. సీసీటీఎన్ఎస్ పోర్టల్‌లో పెండింగ్ పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని, ఎంఆర్ఎం, జీఆర్ఎం రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తూ విధుల్లో జవాబుదారీతనంతో వ్యవహరించాలని సూచించారు. గ్లోబల్ సమ్మిట్‌కు కట్టుదిట్టమైన భద్రత రాష్ట్రంలో త్వరలో జరగనున్న ప్రతిష్టాత్మక 'తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--2026' సదస్సును దృష్టిలో ఉంచుకుని కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల సమన్వయంతో ముందస్తు బందోబస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పెండింగ్ కేసులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ, వృత్తి నైపుణ్యంతో విధులు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమీక్ష సమావేశంలో ఇబ్రహీంపట్నం డివిజన్ ఏసీపీ, పరిధిలోని సీఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో చైన్ స్నాచింగ్ మహిళ మెడలోంచి 2.5 తులాల పుస్తెలతాడు అపహరణ

మార్కురీ సమీపంలో నడుచుకుంటూ వెళ్తుండగా దుండగుడి చేతివాటం

రంగంలోకి దిగిన పోలీసులు.. సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా గాలింపు



ఇబ్రహీంపట్నం, నవంబర్ 10 (లోకల్ గైడ్) : ఇబ్రహీంపట్నం పట్టణంలో మంగళవారం సాయంత్రం పట్టపగలే ఓ గుర్తుతెలియని దుండగుడు చైన్ స్నాచింగ్‌కు పాల్పడ్డాడు. నడుచుకుంటూ వెళ్తున్న ఓ మహిళ మెడలోని బంగారు గొలుసును క్షణాల వ్యవధిలో తెంచుకుని పరారయ్యాడు. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. పట్టణానికి చెందిన ఐతరాజు అనురాధ (40) సాయంత్రం కాలినడకన ఇంటికి బయలుదేరారు. స్థానిక మార్కురీ సమీపంలోకి రాగానే, వెనుక వైపు నుంచి అకస్మాత్తుగా దూసుకొచ్చిన గుర్తుతెలియని వ్యక్తి ఆమె మెడలోని సుమారు 2.5 తులాల బంగారు మంగళసూత్రాన్ని లాక్కుని పరారయ్యాడు. బాధితురాలు కేకలు వేసేలోపే దుండగుడు అక్కడి నుంచి పరారయ్యాడు. బాధితురాలి నుంచి సాయంత్రం 6:50 గంటల ప్రాంతంలో సమాచారం అందుకున్న ఇబ్రహీంపట్నం పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఈ ఘటనపై ఇబ్రహీంపట్నం సీఐ (ఎస్‌హెచ్ఓ) ఎం. మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు. ఘటనా స్థలంతో పాటు పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ కెమెరాల ఫుటేజీని నిశితంగా పరిశీలిస్తున్నామని, నిందితుడి ఆచూకీ కనుగొనేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. నిందితుడిని త్వరలోనే పట్టుకుని కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

బడ్జెట్ ప్రతిపాదనలను ఖచ్చితమైన అంచనాలతో సిద్ధం చేయాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : గోదావరి పుష్కరాలు 2027 నిర్వహణలో భాగంగా అవసరమైన బడ్జెట్ ప్రతిపాదనలను ఖచ్చితమైన అంచనాలతో,పూర్తి వివరాలతో సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం జిల్లా కార్యాలయంలో డిసిపి ఎ భాస్కర్,జిల్లా అదనపు కలెక్టర్లు పి చంద్రయ్య,వి రాములు లతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు,సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు గోదావరి పుష్కరాలకు సంబంధించి ప్రభుత్వ శాఖల వారీగా చేపట్టవలసిన అభివృద్ధి పనులు,నిర్వహణ పనులు,భూసేకరణ,విద్యుత్ ఛార్జీలు,ఇరిగేషన్ తదితర అవసరాలకు సంబంధించి బడ్జెట్ ప్రతిపాదనలను ఖచ్చితమైన అంచనాలతో సిద్ధం చేయాలని తెలిపారు.అన్ని శాఖలకు అవసరమైన నిధుల కేటాయింపులు,ప్రొవిజన్లకు సంబంధించిన వివరాలను తెలియజేయడంతో పాటు గ్రూపులలో కూడా షేర్ చేయడం జరిగిందని,సంబంధిత అధికారులు మరోసారి సమగ్రంగా పరిశీలించి ఏవైనా అంశాలు చేర్చవలసి ఉన్నా,ప్రతిపాదనల్లో తప్పిపోయిన పనులు ఉన్నా వెంటనే వివరాలు సమర్పించాలని తెలిపారు.ప్రతి పనికి వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా సరైన అంచనాలు రూపొందించాలని,అంచనా వ్యయం కంటే తక్కువ మొత్తంతో ప్రతిపాదనలు పంపించి తరువాత అదనపు నిధుల కోసం ఇబ్బందులు సృష్టించవద్దని సూచించారు.ఇరిగేషన్ శాఖలో ఈ తరహా సమస్యలు తలెత్తుతున్నాయని,భూసేకరణ వంటి పనులకు సంబంధించి భూమి



విస్తీర్ణం,ప్రస్తుత మార్కెట్ విలువ తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని సరైన అంచనాలు రూపొందించాలని తెలిపారు.బడ్జెట్‌లో అవసరమైన ప్రొవిజన్ ఉన్నప్పుడే సంబంధిత పనులకు టోకెన్ జనరేట్ చేసి తదుపరి ప్రక్రియ చేపట్టడం సాధ్యమవుతుందని,కాబట్టి ఏ అంశం కూడా ప్రతిపాదనలలో తప్పకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.పనులు పూర్తయ్యాక బడ్జెట్‌లో ప్రొవిజన్ లేదని,అవసరమైన అంశం తప్పినట్లు తెలియజేస్తే సంబంధిత శాఖల నోడల్ అధికారులే బాధ్యత వహించవలసి ఉంటుందని తెలిపారు.విద్యుత్ శాఖకు సంబంధించి గతంలో వచ్చిన విద్యుత్ ఛార్జీలను ప్రాతిపదికగా తీసుకొని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తగిన అంచనాలతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.అదనంగా చేర్చవలసిన అంశాలపై సంబంధిత అధికారులు తమ పేరుతో మెమోరాండం సమర్పించి,అవసరమైన ప్రతిపాదనలను జత చేయవచ్చని తెలిపారు.చెన్నూరు గోదావరి పుష్కర ఘాట్ల అభివృద్ధి పనులపై ప్రత్యేకంగా సమీక్షిస్తు,ఇప్పటికే ఎడమవైపు ఘాట్‌కు మంజూరైన వసులు,మరమ్మతులు,ఇతర సదుపాయాలను పరిశీలించి,కుడివైపు ఘాట్‌కు సంబంధించిన అవసరాలను సమగ్రంగా అంచనా వేయాలని సూచించారు.గతంలో ఆమోదించిన అంచనాలలో పొందుపరిచిన పనులు,మిగిలిన పనుల వివరాలను స్పష్టంగా పరిశీలించాలని తెలిపారు.ఇరిగేషన్ శాఖలో మంచిర్యాల,చెన్నూర్ డివిజన్లకు సంబంధించిన అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని,జిల్లా స్థాయి ఇరిగేషన్ అధికారి 2డివిజన్ల అధికారులతో సంప్రదించి సమగ్ర ప్రతిపాదనలు రూపొందించే బాధ్యత తీసుకోవాలని తెలిపారు. ముఖ్యమైన పనుల సమీక్షలకు సంబంధిత శాఖల బాధ్యతాయుతమైన అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు.గోదావరి పుష్కరాల నేపథ్యంలో ఘాట్ల భద్రత,పటిష్టతపై ప్రత్యేక దృష్టి సారించాలని,ఇప్పటికే ఉన్న నిర్మాణాల పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన మరమ్మతులు,పరిష్కరణ పనులను గుర్తించాలని సూచించారు.పుష్కరాలు ప్రారంభమయ్యే సమయానికి ఘాట్లు సురక్షితంగా,వినియోగానికి అనువుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశించారు.అన్ని శాఖల అధికారులు తమ పరిధిలోని పనులు,అవసరాలు,అదనపు ప్రతిపాదనలను మరోసారి పరిశీలించి అవసరమైన సమర్థనతో కూడిన వివరాలను వెంటనే సమర్పించాలని,సంబంధిత పనులన్నింటిపై సమగ్ర సమీక్ష నిర్వహించి ఈనెల 14లోగా ప్రతిపాదనల ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు.అనంతరం మంచిర్యాల పట్టణంలో బాలాజీ ట్రేడర్స్, రవీందర్ ట్రేడర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బియ్యం విక్రయ కేంద్రాలను జిల్లా పౌరసరఫరాల అధికారి వేణుగోపాల్,మండల తహసిల్దార్ రఫతుల్లా అధికారులతో కలిసి ప్రారంభించారు.బియ్యం వ్యాపారులు,ట్రేడర్లు అందరు మానవతా దృక్పథంతో వ్యవహరిస్తు ప్రజలకు బియ్యం ధరలను అందుబాటులో ఉంచాలని తెలిపారు.26కిలోల బరువుతో కూడిన బిపిటి పచ్చి బియ్యం బ్యాగ్ ను1వేయి 352,బిపిటి స్టీమ్ బియ్యం1వేయి 560,హెచ్ఎంటి స్టీమ్ రకం బియ్యం బస్తా1వేయి 898,జైశ్రీరామ్ బియ్యం 2వేల 28 చొప్పున అవుట్ లెట్ ద్వారా నిబంధనల ప్రకారం విక్రయించాలని నిర్వాహకులకు సూచించారు.

అక్రమాలపై ప్రశ్నిస్తే జర్నలిస్టులపై దుర్భాషలా

ఊట్లపల్లిలో షాడో సర్పంచ్ పెత్తనం

మీ బతుకులే బజారు బతుకులు అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన సర్పంచ్



లోకల్ గైడ్ : అశ్వారావుపేట : ప్రజా సమస్యలను ప్రశ్నించడం మీడియా బాధ్యత. ప్రజాధనం వినియోగంలో పారదర్శకత కోరడం ప్రజాస్వామ్య హక్కు. అయితే ఈ ప్రశ్నలకే కొందరు ఆగ్రహంతో ఊగిపోతూ, ప్రశ్నించిన గొంతులను దూషణలతో అణచివేయాలని ప్రయత్నిస్తే ప్రజాస్వామ్య విలువలకే విఘాతం కలిగినట్లవుతుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం ఊట్లపల్లి గ్రామపంచాయతీలో తాజాగా చోటుచేసుకున్న ఘటన ఇప్పుడు ఇదే చర్చకు దారితీస్తోంది. ఫిర్యాదు నుంచి వివాదం వరకు ఊట్లపల్లి గ్రామపంచాయతీలో నిధుల వినియోగం, అభివృద్ధి పనులకు సంబంధించిన వ్యవహారాల్లో అక్రమాలు జరిగాయంటూ ఉపసర్పంచ్ సాధు జోసెఫ్ కులకర్ణి ప్రజాపాలన గ్రీవెన్స్‌లో వినతిపత్రం సమర్పించారు.. పంచాయతీ వ్యవహారాలపై సమగ్ర విచారణ జరిపించి, ఆరోపణల్లో వాస్తవాలను నిగ్గుతేల్చాలని ఆయన అధికారులను కోరారు. ఈ ఫిర్యాదుకు సంబంధించిన అంశాలు మీడియాలో కథనాలుగా ప్రచురితం కావడంతో వివాదం మొదలైంది. కథనాలను చూసి ఆగ్రహానికి గురైనట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న సర్పంచ్ సత్యం లక్ష్మి కుమారి, భర్త సత్యం రామకృష్ణ స్థానిక మీడియా ప్రతినిధులపై తీవ్రస్థాయిలో విరుచుకుపడినట్లు తెలుస్తోంది. విలేకరులను ఉద్దేశించి మీ బతుకులే బజారు బతుకులు అంటూ బహిరంగంగా వాట్సాప్ గ్రూపులో దుర్భాషలాడినట్లు జర్నలిస్టులు ఆరోపిస్తున్నారు. ఆరోపణలకు సమాధానం చెప్పాలి.. అవమానించడం కాదు! పంచాయతీలో అక్రమాలు జరిగాయంటూ ఉపసర్పంచ్ ఫిర్యాదు చేసినప్పుడు సంబంధిత అధికారులు విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలి. ఆరోపణలు అసత్యమైతే ఆధారాలతో వాటిని ఖండించాలి. పంచాయతీ నిధుల వినియోగం సక్రమంగానే జరిగిందని ప్రజలకు వివరించాలి. అంతేకానీ, ఆ అంశాలను వెలుగులోకి తెచ్చిన విలేకరులను వ్యక్తిగతంగా దూషించడం ఎంతవరకు సమంజసం? ప్రజాప్రతినిధులైనా, వారి కుటుంబ సభ్యులైనా ప్రజాధనానికి సంబంధించిన ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత నుంచి తప్పించుకోలేరు. గ్రామాభివృద్ధి పనులు, వాటి అంచనాలు, ఖర్చుల వివరాలు ప్రజలకు తెలియజేయడం పాలకుల బాధ్యత. మీడియా ప్రశ్నలను వ్యక్తిగత ప్రతిష్ఠకు సంబంధించిన అంశంగా భావించడం సరైన ప్రజాస్వామ్య పద్ధతి కాదు. గ్రామాల్లో షాడో సర్పంచ్ పెత్తనంపై చర్చ! ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన సర్పంచ్ గ్రామపంచాయతీకి నాయకత్వం వహించాలి. అధికారిక బాధ్యతలు లేని ఇతర వ్యక్తులు తెరవెనుక ఉండి పంచాయతీ వ్యవహారాలను నడిపిస్తున్నారనే ఆరోపణలు గ్రామీణ ప్రాంతాల్లో తరచూ వినిపిస్తున్నాయి. ఊట్లపల్లి ఘటన కూడా ఇలాంటి అనధికారిక పెత్తనంపై చర్చకు తెరలేపింది. అయితే ఈ ఆరోపణలపై కూడా సంబంధిత అధికారులు వాస్తవాలను పరిశీలించాల్సిన అవసరం ఉంది. అధికారులు స్పందించాలి.. విచారణ జరపాలి! ఊట్లపల్లి గ్రామపంచాయతీలో నిధుల వినియోగంపై ఉపసర్పంచ్ సమర్పించిన ఫిర్యాదును అధికారులు నిర్లక్ష్యం చేయకుండా సమగ్ర విచారణ చేపట్టాలి. అభివృద్ధి పనుల రికార్డులు, బిల్లులు, ఖర్చుల వివరాలను పరిశీలించి ఆరోపణల్లో నిజానిజాలను ప్రజల ముందు ఉంచాలి. అదే సమయంలో మీడియా ప్రతినిధులపై జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న దుర్భాషల ఘటనపైనా తగిన విచారణ జరపాలి. చివరిగా ఒక్కటే ప్రశ్న ఊట్లపల్లి పంచాయతీలో ఎలాంటి అక్రమాలు జరగలేదని నిరూపించుకోవాల్సిన బాధ్యత సంబంధిత పాలకులపై ఉంది. కానీ ప్రశ్నించిన విలేకరులను కించపరిస్తే ఆరోపణలు సమసిపోతాయా? ప్రజాధనంపై ప్రశ్నించడం నేరమా? ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం మీడియా చేసిన తప్పా? ప్రజాస్వామ్యంలో ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలి కానీ ప్రశ్నించే గొంతులను అవమానించకూడదు. అక్రమాల ఆరోపణలపై విచారణ జరగాలి. మీడియాపై దుర్భాషల వ్యవహారానికి బాధ్యులైన వారు సంయమనం పాటించి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని, ఊట్లపల్లి ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలని ప్రజలు కోరుతున్నారు.

భూసేకరణలో రైతుల భూముల విలువతో పాటు వారి భావోద్వేగాలు, జీవనోపాధిని కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి !

రైతులకు న్యాయమైన పరిహారం అందించాలి -- భూములపై ఆధారపడిన వ్యవసాయ కూలీలకు కూడా ప్రభుత్వం భరోసా కల్పించాలి- బీజేపీ రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్): లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు భూసేకరణకు సంబంధించి రైతుల సమస్యలు, వారి న్యాయమైన డిమాండ్లపై జరిగిన గ్రామ సభలో బీజేపీ రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి రైతుల పక్షాన పలు కీలక అంశాలను అధికారుల దృష్టి తెచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు భూమి అనేది కేవలం ఆర్థిక విలువ కలిగిన ఆస్తి మాత్రమే కాదని, తరతరాలుగా వారి కుటుంబాలు జీవనం సాగిస్తున్న భూమితో ఎంతో భావోద్వేగ అనుబంధం ఉంటుందన్నారు. తాతముత్తాతల నుంచి వారసత్వంగా వచ్చిన భూములు, ఆ భూములకు పెట్టుకున్న పేర్లు, కుటుంబ జ్ఞాపకాలు, పూర్వీకుల సమాధులు ఇలా ఎన్నో అనుబంధాలు ఆ భూమితో ముడిపడి ఉంటాయని వివరించారు.సుప్రీంకోర్టు భూసేకరణకు సంబంధించిన పలు సందర్భాల్లో మానవీయ దృక్పథం, బాధితుల ప్రయోజనాలు, న్యాయమైన పరిహారం వంటి అంశాల ప్రాధాన్యతను గుర్తించిందని పేర్కొంటూ, రైతుల సంతృప్తి, వారి కుటుంబాల భవిష్యత్తు, భావోద్వేగాలను కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు.ప్రస్తుతం ప్రతిపాదిస్తున్న ఎకరాకు రూ.40 లక్షల పరిహారం సరిపోదని, రైతులు ఎకరాకు రూ.100,00,000 (కోటీ రూపాయలు) పరిహారం కోరుతున్న నేపథ్యంలో ప్రభుత్వం వారి డిమాండ్లను సానుకూలంగా పరిశీలించి సాధ్యమైనంత మెరుగైన పరిహారం అందించాలని కోరారు.

ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని లిఖితపూర్వక హామీ ఇవ్వాలి!

ఈ ప్రాజెక్టు కోసం రైతులు తమ భూములను త్యాగం చేయడం వెనుక షాద్‌నగర్ ప్రాంతంతో పాటు దిగువ ప్రాంతాల్లోని రైతులకు అన్యాయం చేయకూడదని , ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం వ్యవసాయానికి సాగునీరు అందించడమే కావాలని స్పష్టం చేశారు.

రైతులతో పాటు వ్యవసాయ కూలీల ఉపాధికి కూడా భరోసా కల్పించాలి

సుమారు 200 ఎకరాల వ్యవసాయ భూములు కోల్పోవడం వల్ల కేవలం రైతులు మాత్రమే కాకుండా, ఆ భూములపై ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ కూలీలు కూడా ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన గుర్తుచేశారు. ఒక గ్రామంలోని వ్యవసాయ భూములు కోల్పోతే అక్కడ పనిచేసే కూలీల కుటుంబాల జీవనోపాధి కూడా దెబ్బతింటుందని తెలిపారు.కాబట్టి రైతులకు పరిహారం అందించడంతో పాటు వ్యవసాయ కూలీలకు ప్రత్యామ్నాయ ఉపాధి, జీవనోపాధి కల్పించేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.చివరిగా, భూసేకరణ విషయంలో ప్రభుత్వం కేవలం ఆర్థిక లెక్కలకే పరిమితం కాకుండా రైతుల కుటుంబాల భవిష్యత్తు, భావోద్వేగాలు, జీవనోపాధి, గ్రామీణ వ్యవస్థపై పడే ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని నిర్ణయాలు తీసుకోవాలని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి గారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఏదిర రాజు,వీరన్నపేట డిప్యూటీ సర్పంచ్ పరిగి శివకుమార్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మాల నవీన్, గొల్ల మల్లేష్, రవీందర్ రెడ్డి, భీమయ్య, యాదయ్య, మండల కార్యదర్శి నరేష్ గుంజల్ పహాడ్, చనగల యాదగిరి, జె నరేష్, ఎస్టీ మోర్చా అధ్యక్షులు విట్టల్, కృష్ణయ్య, సత్యం,పాల్గొన్నారు..

డేటా సెంటర్లకు నీటి మళ్లింపుపై రైతుల్లో ఉన్న అపోహలను నివృత్తి చేయాలి

లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు నుంచి డేటా సెంటర్లకు కూడా నీటిని మళ్లిస్తారనే అపోహ రైతుల్లో ఉందని, ఈ విషయంపై ప్రభుత్వం స్పష్టమైన వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇది ఆరోపణ కాదని, రైతుల్లో ఉన్న సందేహాన్ని నివృత్తి చేయాల్సిన అవసరమని తెలిపారు.రైతుల భూములను సేకరించి ప్రాజెక్టు నిర్మించిన తర్వాత ఆ నీటిని పరిశ్రమలకు లేదా ఇతర అవసరాలకు మళ్లించి రైతులకు

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ఎడిటర్: లంకమర్తి తండ్రి
ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com

బయటకు వెళ్లి ఇంటికి రాగానే.. ఈ 5 వస్తువులను శుభ్రం చేస్తున్నారా?

ఇంటికి రాగానే చేతులు కడుక్కుంటే బయటి మురికి మాయం

వాటర్ బాటిళ్ల మూతలను శుభ్రం చేయకపోతే సూక్ష్మజీవులు చేరే అవకాశం

లంచ్ బాక్సులను వెంటనే కడగకపోతే బ్యాక్టీరియా పెరిగే ప్రమాదం

చెమట పట్టిన, దుమ్ము చేరిన దుస్తులను వెంటనే మార్చుకోవడం మేలు

షాపింగ్ బ్యాగులను క్రమం తప్పకుండా శుభ్రం చేస్తే బెటర్

రోజంతా బయట గడిపి ఇంటికి రాగానే చాలామంది బ్యాగు పక్కన పెట్టి, దుస్తులు మార్చుకుని విశ్రాంతి తీసుకుంటారు. అయితే బయటకు వెళ్లినప్పుడు మనతోపాటు వచ్చే కొన్ని వస్తువులపై దుమ్ము, ధూళి, చెమటతో పాటు సూక్ష్మజీవులు చేరే అవకాశం ఉంటుంది. వాటిని అలాగే ఇంట్లో ఉంచితే ఇతర వస్తువులు, ఉపరితలాలకూ మురికి వ్యాపించవచ్చు. అందుకే ఇంటికి రాగానే కొన్ని వస్తువులను శుభ్రం చేయడం అలవాటు చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

1. చేతులు

బయట ఉన్నప్పుడు లిఫ్ట్ బటన్లు, తలుపుల హ్యాండిళ్లు, ప్రజా రవాణా వాహనాల్లోని పట్టీలు, షాపింగ్ బ్యాగులు ఇలా ఎన్నో వస్తువులను చేతులతో తాకుతాం. వాటి ద్వారా చేతులకు మురికి, సూక్ష్మజీవులు చేరవచ్చు. ఇంటికి రాగానే సబ్బు, నీటితో చేతులను శుభ్రంగా కడుక్కోవాలి. ముఖ్యంగా తినే ముందు, వంట చేసే ముందు, ముఖాన్ని తాకే ముందు ఈ జాగ్రత్త తప్పనిసరి.

2. మళ్లీ ఉపయోగించే వాటర్ బాటిళ్లు

ఆఫీసు, జిమ్, రెస్టారెంట్ ఇలా ఎక్కడికి వెళ్లినా వాటర్ బాటిళ్లను వెంట తీసుకెళుతుంటాం. వాటి మూతలు, నీళ్లు తాగే భాగంపై లాలాజలం, దుమ్ము, సూక్ష్మజీవులు చేరే అవకాశం ఉంది. అందుకే బాటిళ్లను క్రమం తప్పకుండా కడగాలి. ముఖ్యంగా మూత, స్ట్రా, లోపలి ఇరుకైన భాగాలను శుభ్రం చేయాలి. తేమ మిగలకుండా ఆరబెట్టాలి.

3. లంచ్ బాక్సులు

ఆఫీసు, కళాశాలలకు భోజనం తీసుకెళ్లే డబ్బాలను ఇంటికి రాగానే శుభ్రం చేయాలి. ఆహార పదార్థాల అవశేషాలు డబ్బా మూలల్లో, గాలిలో విషపూరిత ధూళి కణాలు.. నిత్యం వాటినే పీలుస్తూ జీవనం. బయటకు వెళ్లకుండా ఉండలేం.. కాలుష్యాన్ని పూర్తిగా నియంత్రించలేం. మరి ఇలాంటి పరిస్థితుల్లో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎలా? మనం తీసుకునే ఆహారంతోనూ కాలుష్య ప్రభావాన్ని కొంతమేర తగ్గించుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా కొన్ని విటమిన్లు, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు శరీర కణాలను దెబ్బతినకుండా కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయి. అయితే ఆహారం ఒక్కటే కాలుష్యం నుంచి పూర్తి రక్షణ ఇవ్వలేదని గుర్తుంచుకోవాలి.

ఒమేగా-3 ఉండే ఆహారం

కాలుష్యం గుండె ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఈ ముప్పును కొంతవరకు తగ్గించడంలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు ఉపయోగపడవచ్చని అధ్యయనాలు సూచిస్తున్నాయి. సాల్మన్, ట్యూనా వంటి చేపలు, ఇతర సీ ఫుడ్‌లో ఇవి పుష్కలంగా ఉంటాయి. కాలుష్యం ఎక్కువగా ఉన్న సమయంలో వీటిని ఆహారంలో చేర్చుకోవడం ప్రయోజనకరం.

విటమిన్లు 'సి', 'డి', 'ఈ'తో మేలు

విటమిన్ సి శరీర రోగనిరోధక శక్తిని పెంచడంతోపాటు కణాలను ఆక్సీకరణ ఒత్తిడి నుంచి కాపాడుతుంది. ఉసిరి, నారింజ, నిమ్మకాయల్లో ఇది సమృద్ధిగా లభిస్తుంది. విటమిన్ డి, ఇ కూడా శరీర ఆరోగ్యానికి కీలకం. బాదం, వాల్‌నట్స్, ఆలివ్‌లు, ఆకుకూరలు విటమిన్ ఇ అందిస్తాయి. పాలు, వెన్న, గుడ్డు పచ్చసొన వంటి ఆహారాలు కాల్షియం అందిస్తాయి. ఇది సీసం వంటి భారలోహాల శోషణను తగ్గించడంలో తోడ్పడవచ్చు.

నూనె పదార్థాలు, ప్రాసెస్డ్ ఫుడ్‌కు దూరం

కాలుష్యం ఎక్కువగా ఉన్న సమయంలో శరీరంలో ఇన్‌ఫ్లమేషన్ సమస్యలు పెరిగే అవకాశం ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో నూనెలో వేయించిన పదార్థాలు, ప్రాసెస్డ్ ఆహారాలు తీసుకోవడం మరింత ఇబ్బంది కలిగించవచ్చు. వీటికి బదులుగా ఇంట్లో తయారు చేసిన పరిశుభ్రమైన, పోషకాలు సమృద్ధిగా ఉండే ఆహారం తీసుకోవాలి.

హెర్బల్ టీతోనూ ప్రయోజనం

హెర్బల్ టీలు రోగనిరోధక శక్తికి తోడ్పడతాయని హార్వర్డ్ హెల్త్ ప్రస్తావించిన అధ్యయనం సూచిస్తోంది. అయితే వీటిని కాలుష్య ప్రభావాన్ని తొలగించే డిటాక్స్ పానీయాలుగా భావించకూడదు.

ఆహారంతోపాటు జాగ్రత్తలూ అవసరం

సమతుల ఆహారంతోపాటు తగినంత నిద్ర, రోజువారీ వ్యాయామం కూడా అవసరం. కాలుష్యం ఎక్కువగా ఉన్నప్పుడు బయట వ్యాయామానికి దూరంగా ఉండాలి. తప్పనిసరిగా బయటకు వెళ్లాల్సి వస్తే మాస్కులు ధరించాలి. ఇంట్లో ఎయిర్ ప్యూరిఫయర్లు వాడటం, కాలుష్యం ఎక్కువగా ఉండే ప్రాంతాలకు దూరంగా ఉండటం మంచిది. ఈ జాగ్రత్తలన్నీ పాటించినప్పుడే కాలుష్య ముప్పును కొంతవరకు తగ్గించుకోవచ్చు.




4. రద్దీ ప్రాంతాల్లో ధరించిన దుస్తులు

బస్సులు, రైళ్లు, కార్యాలయాలు, వ్యాయామశాలల వంటి రద్దీ ప్రదేశాల్లో గడిపినప్పుడు దుస్తులకు చెమట, దుమ్ము, ధూళి అంటుకోవచ్చు. ఇంటికి రాగానే వాటిని మార్చుకోవాలి. చెమట పట్టిన లేదా మరీ మురికిగా ఉన్న దుస్తులను ఉతికేందుకు వేయాలి.

5. మళ్లీ ఉపయోగించే షాపింగ్ బ్యాగులు

కూరగాయలు, నిత్యావసర వస్తువులు తీసుకెళ్లే బ్యాగులను చాలామంది శుభ్రం చేయడం మరిచిపోతుంటారు. వీటిని సూపర్ మార్కెట్ కౌంటర్లు, వాహనాల సీట్లు, నేలపై ఉంచుతుంటాం. దీంతో వాటికి మురికి అంటుకోవచ్చు. వస్త్రంతో చేసిన బ్యాగులను వాటిపై ఉన్న సూచనల ప్రకారం ఉతకాలి. ప్లాస్టిక్ బ్యాగులను తగిన శుభ్రపరిచే ద్రావణంతో తుడిచి, పూర్తిగా ఆరిన తర్వాతే భద్రపరచాలి. ఇంటిని శుభ్రంగా ఉంచడం అంటే నేలను తుడవడం, ఫర్నిచర్‌పై దుమ్ము దులపడం మాత్రమే కాదు. బయటకు వెళ్లి ఇంటికి తీసుకొచ్చే వస్తువులపైనా శ్రద్ధ పెట్టాలి. ఈ చిన్న అలవాట్లు ఇంట్లోకి మురికి వ్యాపించకుండా నియంత్రించడంలో తోడ్పడతాయి.

ప్రతి మూడు ఉద్యోగాల్లో ఒకదానిపై ఏఐ ప్రభావం



కృత్రిమ మేధస్సు తో ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ వ్యవస్థలో పెనుమార్పులు సంభవించబోతున్నాయని తాజా అంతర్జాతీయ అధ్యయనం హెచ్చరించింది. సుమారు ప్రతి మూడు ఉద్యోగాల్లో ఒకదానిలో 50 శాతం కంటే ఎక్కువ పనులు జనరేటివ్ ఏఐ ద్వారా అభివృద్ధి (ఆగ్మెంటేషన్) చెందే అవకాశం ఉందని ఈ పరిశోధన వెల్లడించింది. అమెరికాలోని మిన్నెసోటా రాష్ట్ర ఉద్యోగ ధోరణులపై చేసిన ఈ అధ్యయనం.. వేగంగా మారుతున్న భారతీయ జాబ్ మార్కెట్‌కు కూడా వర్తిస్తుంది. రాబోయే కాలంలో పని విధానంలో రాబోయే నిర్మాణాత్మక మార్పులకు సిద్ధంగా ఉండాలని పరిశ్రమలను ఈ నివేదిక హెచ్చరిస్తోంది.

భారతీయ వర్సిటీ భాగస్వామ్యం


మిన్నెసోటాలోని యూనివర్సిటీ ఆఫ్ సెయింట్ థామస్, నార్త్ స్టార్ పాలసీ యాక్షన్ సంస్థలతో కలిసి భారత్‌కు చెందిన వోక్సెన్ విశ్వవిద్యాలయం ఏఐ రీసెర్చ్ సెంటర్ ఈ పరిశోధనలో కీలక పాత్ర పోషించింది. ఈ భాగస్వామ్యంలో భాగంగా రూపొందించిన 'GenAI Job Intelligence Dashboard'విధాన నిర్ణేతలకు, పరిశ్రమలకు దిక్సూచిలా మారనుంది. వోక్సెన్ ఎంబీఏ విద్యార్థులు సాక్షి పాఠక్, హేమాంగ్ జోషి ఈ డ్యాష్‌బోర్డ్ రూపకల్పనలో డా. అమిత్ కుమార్ బాల్, డా. వ్రజిత కొండపాకల మార్గదర్శకత్వంలో పాలుపంచుకున్నారు. సంక్లిష్టమైన ఉద్యోగ డేటాను సులభంగా అర్థమయ్యేలా విశ్లేషించే ఈ ప్లాట్‌ఫామ్, ఏఐ ప్రభావం చూపే ఉద్యోగాలను గుర్తించడంలోనూ, మారుతున్న నైపుణ్య అవసరాలను ట్రాక్ చేయడంలోనూ సహాయపడనుంది. ఈ అధ్యయనం ప్రకారం, ఏఐ వల్ల ఉద్యోగాలు కోల్పోతారనే ఆందోళన కంటే, పనుల స్వరూపం మారుతుందనే అంశాన్ని గమనించాలని నిపుణులు సూచిస్తున్నారు. 'ఏఐ అంటే ఉద్యోగ నష్టం కాదు, పనుల పునర్నిర్వచనం, కొత్త అవకాశాల సృష్టి' అని వోక్సెన్ ఏఐ రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ డా. హేమచంద్రన్.కె పేర్కొన్నారు. ఏఐ సాంకేతికతకు అనుగుణంగా తమ నైపుణ్యాలను మార్చుకోలేని సంస్థలు భవిష్యత్తులో వెనుకబడే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా వర్క్‌ఫ్లో మార్పులు, డేటా ఆధారిత నిర్ణయాలు, ప్రతిభా వ్యూహాల్లో ఈ మార్పు స్పష్టంగా కనిపిస్తోంది.

రీ-స్కిల్లింగ్ అనివార్యం!

వ్యాపార సంస్థలు ఏఐని విస్తృతంగా అవలంబిస్తున్న తరుణంలో రీ-స్కిల్లింగ్ (మళ్లీ నైపుణ్యం పొందడం), మానవ వనరుల ప్రణాళిక, విద్యా విధానాల సమన్వయం అత్యవసరంగా మారాయి. విద్యాసంస్థలు కేవలం సిద్ధాంతాలకే పరిమితం కాకుండా, వోక్సెన్ విద్యార్థుల మాదిరిగా నిజజీవిత డేటాతో పని చేస్తూ భవిష్యత్ సవాళ్లకు సిద్ధం కావాలని ఈ ప్రాజెక్టు స్పష్టం చేస్తోంది. అదే సమయంలో, ఆవిష్కరణలకు, ఉద్యోగుల సంక్షేమానికి మధ్య సమతుల్యత పాటిస్తూ, బాధ్యతాయుతమైన ఏఐ వినియోగాన్ని ప్రోత్సహించాలని ఈ అధ్యయనం ప్రభుత్వాలను, సంస్థలను కోరుతోంది.

కాలుష్యం నుంచి ఆహారం రక్షిస్తుందా? ఈ పోషకాలు మీ డైట్‌లో ఉండాల్సిందే!

- కాలుష్య దుష్ప్రభావాలను పోషకాహారంతో కొంతవరకు తగ్గించవచ్చంటున్న నిపుణులు
- ఒమేగా-3తో కాలుష్యాల నుంచి గుండె ఆరోగ్యానికి తోడ్పాటు
- ఉసిరి, నారింజ, నిమ్మలో ఉండే విటమిన్ 'సి'తో రోగనిరోధక శక్తి
- బాదం, వాల్‌నట్స్‌లో విటమిన్ 'ఇ' లభిస్తుందన్న నిపుణులు
- వేయించిన, ప్రాసెస్డ్ ఆహారాలకు దూరంగా ఉండాలని సూచన



టైప్ 2 డయాబెటిస్ వచ్చే ముందు మన శరీరంలో కనిపించే లక్షణాలు ఇవే..!



ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం అధిక శాతం మంది గుండె జబ్బుల బారిన పడుతున్న విషయం తెలిసిందే. కోవిడ్ అనంతరం హార్ట్ ఎటాక్‌ల బారిన పడుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగిందని సర్వేలు చెబుతున్నాయి. అయితే ఇలా ఎందుకు జరుగుతోంది అన్న విషయంపై ఇప్పటికీ చాలా వరకు స్పష్టత లేదు, కానీ గుండె జబ్బుల మరణాలు అందరినీ కలవర పెడుతున్నాయి. చాలా మందికి గుండె జబ్బులు వచ్చేందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. అయితే గుండె జబ్బులతోపాటు ప్రస్తుతం చాలా మందికి టైప్ 2 డయాబెటిస్ కూడా వస్తోంది. ఏటా ప్రపంచ వ్యాప్తంగా టైప్ 2 డయాబెటిస్ బాధితుల సంఖ్య కూడా గణనీయంగా పెరుగుతోంది. భారత్‌లో ఈ సంఖ్య మరీ అధికంగా ఉందని గణాంకాలు చెబుతున్నాయి. అందుకనే భారత్‌ను ప్రస్తుతం డయాబెటిస్‌కు ప్రపంచ రాజధానిగా చెబుతున్నారు. అయితే టైప్ 2 డయాబెటిస్ వచ్చేందుకు అనేక కారణాలు ఉంటున్నాయి.

డయాబెటిస్ వచ్చేందుకు కారణాలు..

టైప్ 2 డయాబెటిస్ ప్రస్తుతం చాలా మందికి వస్తోంది. ఇందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. అస్తవ్యవస్తమైన జీవనశైలిని ఇందుకు ప్రధాన కారణంగా చెబుతున్నారు. సరైన ఆహారపు అలవాట్లను కలిగి ఉండకపోవడం, జంక్ ఫుడ్‌ను అధికంగా తినడం, పోషకాలు ఉండే ఆహారాలను తీసుకోకపోవడం, రాత్రి పూట ఆలస్యంగా భోజనం చేయడం, ఆలస్యంగా నిద్రించడం, నిద్ర సరిగ్గా పోకపోవడం, ఒత్తిడి, ఆందోళన వంటి అనేక కారణాల వల్ల టైప్ 2 డయాబెటిస్ వస్తోంది. అయితే టైప్ 2 డయాబెటిస్ వచ్చిన తరువాత బాధ పడడం కన్నా రాక ముందే దాన్ని నివారించాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే ప్రీ డయాబెటిస్ దశలో ఉన్నప్పుడే మన శరీరం మనకు పలు లక్షణాలను సంకేతాలను తెలియజేస్తుంది. టైప్ 2 డయాబెటిస్ రావడానికి ముందే మనకు కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. వాటిని గమనించడం ద్వారా ముందుగానే జాగ్రత్త పడితే టైప్ 2 డయాబెటిస్ రాకుండా అడ్డుకోవచ్చు. ఆరోగ్యంగా ఉండవచ్చు.

లక్షణాలు..

టైప్ 2 డయాబెటిస్ వచ్చే ముందు బరువు సడెన్‌గా తగ్గుతారు. గాయాలు, పుండ్లు నెమ్మదిగా మానుతాయి. లేదా ఎంత కాలం ఉన్నా అవి అసలు మానవు. తీవ్రమైన నీరసం, అలసట ఉంటాయి. చిన్న పని చేసినా సులభంగా అలసిపోతారు. విపరీతమైన దాహం ఉంటుంది. తరచూ మూత్ర విసర్జనకు వెళ్లాల్సి వస్తుంది. రాత్రి పూట మూత్ర విసర్జనకు నిద్రకు ఆటంకం కలుగుతుంది. అలాగే అతిగా ఆకలి ఉంటుంది. చర్మం దురదలు పెట్టి దద్దుర్లు వస్తాయి. మూడ్ మారుతుంది. డిప్రెషన్ బారిన పడతారు. ఒత్తిడి, ఆందోళన అధికంగా ఉంటాయి. తల తిరిగినట్లు అనిపిస్తుంది. కొందరికి వికారం, వాంతికి వచ్చినట్లు ఉండడం వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. ఇలా ఆయా లక్షణాలు కనిపిస్తే ఏమాత్రం నిర్లక్ష్యం చేయకూడదు. వెంటనే డాక్టర్‌ను కలిసి షుగర్ టెస్టులు చేయించుకోవాలి. షుగర్ పెరిగినట్లు తేలితే వెంటనే చికిత్స తీసుకోవాలి. దీంతో టైప్ 2 డయాబెటిస్ రాకుండా జాగ్రత్త పడవచ్చు.

ఈ జాగ్రత్తలను పాటించాలి..

టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు డాక్టర్లు ఇచ్చే మందులను వాడడంతోపాటు ఆహారం విషయంలోనూ అనేక మార్పులు చేసుకోవాలి. దీంతో వ్యాధి త్వరగా తగ్గే అవకాశాలు ఉంటాయి. షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. సాధారణంగా ఏ డయాబెటిస్ ఉన్నవారికి అయినా సరే ఉదయం భోజనం చేయకముందు షుగర్ లెవల్స్ 80 నుంచి 110 మధ్య ఉండాలి. అదే ఉదయం బ్రేక్ ఫాస్ట్ చేసిన తరువాత అయితే షుగర్ లెవల్స్ 110 నుంచి 150 మధ్య ఉండాలి. అంతకు మించితే దాన్ని డయాబెటిస్ అంటారు. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు రోజూ వ్యాయామం చేయాలి. కనీసం 30 నిమిషాల పాటు అయినా సరే తేలికపాటి వాకింగ్ చేస్తుంటే ఉపయోగం ఉంటుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతాయి. అలాగే తాజా పండ్లు, కూరగాయలను అధికంగా తినాలి. ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు ఉండే ఆహారాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. తెల్లని పదార్థాలను తినడం తగ్గించాలి. రాత్రి పూట త్వరగా భోజనం చేసి త్వరగా నిద్రించాలి. ఇలా ఆయా జాగ్రత్తలను పాటిస్తుంటే షుగర్ లెవల్స్‌ను నియంత్రణలో ఉంచుకోవచ్చు. ఆరోగ్యంగా ఉండవచ్చు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com

నవంబరు 25 వరకు, రాకెట్లు, ఏరియల్ క్రాకర్స్‌పై నిషేధం



ముంబై: ముంబై బ్రిహన్‌ముంబై మున్సిపల్ కార్పొరేషన్ సంచలన నిర్ణయం తీసుకుంది. దీపావళి సందర్భంగా చోటుచేసుకున్న వరుస అగ్నిప్రమాదాల నేపథ్యంలో, ముంబై డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ నగరంలో రాకెట్లు ,ఆకాశంలో పేలే బాణసంచా కాల్చడాన్ని నిషేధించింది. ఈ నిషేధం నవంబర్ 9 నుండి నవంబర్ 25 రాత్రి 11:59 గంటల వరకు అమల్లో ఉంటుందని బీఎంసీ ప్రకటించింది. బీఎంసీ పరిధిలోని అన్ని నివాస భవనాలు, భవనాల పైకప్పులు (రూఫ్‌టాప్‌లు), బాల్కనీలు ,మురికివాడల ప్రాంతాల్లో ఈ నిషేధం అమల్లో ఉంటుంది. అలాగే రాకెట్ల , ఆకాశంలో పేలే టపాసులు తప్ప మిగిలిన సాధారణ బాణసంచా కాల్చడం మునుపటి చట్టాలు, కోర్టుల నిబంధనలకు లోబడి ఉంటుంది. అదనపు మున్సిపల్ కమిషనర్ ప్రాజక్తా వర్మ-లవాంగరే జారీ చేసిన ఈ ఉత్తర్వుల ప్రకారం, ఆకాశంలోకి ఎగిరే రాకెట్లు గృహాల బాల్కనీలు, విండోలు లేదా సులభంగా మంటలు అంటుకునే పదార్థాలపై పడి ప్రమాదాలకు కారణమవుతున్నాయి. భారీ జనాభా, ఎత్తైన భవనాలు, ఇరుకైన రహదారులు ఉన్న ముంబైలో ఇటువంటి ప్రమాదాలు ప్రాణ, ఆస్తి నష్టాలకు దారితీస్తున్నాయని పేర్కొన్నారు. పౌరులు బాధ్యతాయుతంగా పండుగ జరుపుకోవాలని, నివాస ప్రాంతాల వద్ద బాణసంచా కాల్చొద్దని ముంబై మేయర్ రీతు తవ్డే విజ్ఞప్తి చేశారు. అలాగే రాకెట్ల వల్ల ఇళ్లలో అగ్నిప్రమాదాలు కలిగించిన వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని శివసేన (ఖదీ) నాయకుడు ఆదిత్య ఠాక్రే డిమాండ్ చేశారు. దీపావళి రాత్రి నగరంలో చోటుచేసుకున్న మూడు భారీ అగ్నిప్రమాదాలలో పలు గుడిసెలు, దుకాణాలు, ఒక గ్యారేజీ మరియు ఒక వాణిజ్య భవనంలోని భాగాలు అగ్నికి ఆహుతయ్యాయి.

మోదీకి రాహుల్ గాంధీ సవాల్



న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ చేసిన 'దిమాగీ నక్సల్స్' వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. తనను నక్సలైట్‌గా అభివర్ణించడంపై ఆయన మండిపడ్డారు. జాతి వ్యతిరేకులు ఎవరు? విదేశీ శక్తుల నియంత్రణలో ఉన్నది ఎవరు? అనే అంశాలపై తనతో బహిరంగ చర్చకు రావాలని మోదీకి సవాల్ విసిరారు. 'ప్రధాని చెప్పిన అబద్ధాలను మీరు నమ్మలేదని మీ ముఖాలే చెబుతున్నాయి. ఆయన మమ్మల్ని నక్సలైట్లు అన్నారు. నా సవాల్ అలాగే ఉంది. ఎప్పుడైనా, ఎక్కడైనా చర్చకు సిద్ధం' అని రాహుల్ ఎక్స్‌లో పోస్టు చేశారు. అయితే ఈ చర్చ జరిగితే తర్వాత ప్రధాని ఏ ఒక్క జవాన్ ఎదుట నిలబడే ధైర్యం కూడా చేయలేరని రాహుల్ వ్యాఖ్యానించారు. ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్‌లో సైనికులతో దీపావళి జరుపుకున్న సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. సాయుధ నక్సలిజం తగ్గినా, పలు సంస్థలు, రాజకీయ పార్టీల్లో 'దిమాగీ నక్సల్స్' చొరబడి రాజ్యాంగం, ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ప్రజలను రెచ్చగొడుతున్నారని ఆయన ఆరోపించారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో మోదీ, రాహుల్ మధ్య రాజకీయ విమర్శలు మరోసారి వేడెక్కాయి.

ఇవి ఒక ఎన్నికలా?, ఇదొక గెలుపా? పేర్ని నాని



తాడేపల్లి: ఆవుతోలు కప్పుకున్న తోడేలుగా చంద్రబాబు మాట్లాడుతున్నారని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని విమర్శించారు. చంద్రబాబుది ఉకదంపుడు ఆత్మస్తుతి తప్పితే, ఇవి ఒక ఎన్నికలా.. ఇదొక గెలుపా? అంటూ ధ్వజమెత్తారు. అధికారులను, పోలీసుల్ని ఉపయోగించి గెలిచిన చంద్రబాబు.. ప్రజాబలంతో గెలిచామని పచ్చి అబద్ధాలు చెబుతున్నారన్నారు. దొంగ ఓట్లతో గెలిచి, గెలిచామని చెప్పకోవడానికి చంద్రబాబు సిగ్గుపడటం లేదని పేర్ని నాని మండిపడ్డారు. సోమవారం, నవంబర్ 9వ తేదీ తాడేపల్లి వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యాలయం నుంచి పేర్ని నాని మాట్లాడుతూ.. 'స్థానిక ఎన్నికల్లో ధనాన్ని విచ్చలవిడిగా వెదజల్లారు. అధికారం, పోలీసులను ఉపయోగించి గెలిచారు. ఇది ప్రజాబలం అని చంద్రబాబు చెబుతున్నారు. టీడీపీ గూండాలకు పోలీసులు బాగా సహకరించారు. టీడీపీ గూండాలను పోలీసులను వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు దాటి వెళ్తే అధికారులు నామినేషన్లు తీసుకోరు. అధికారులను సీసీ టీవీ ఫుటేజ్ అడిగితే లేదని చెబుతున్నారు. ఇవన్నీ అక్రమాలు కాదా?, కడప కార్పొరేషన్‌లో కూడా దందా చేశారు. చాలా మున్సిపాలిటీల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల్ని లేకుండా చేశారు. నామినేషన్లు వేస్తే చించేశారు, బీ ఫామ్‌లను చించేశారు. స్క్రూటినీలో ఎన్నో నామినేషన్లు వాంటెడ్‌గా తిరస్కరించారు. వైఎస్సార్‌సీపీలో యాక్టివ్‌గా ఉండేవారిని బైండోవర్ చేశారు.. రౌడీ షీట్ తెరిచారు. టీడీపీ గూండాలు, హంతకులు, రౌడీలను బైండోవర్ చేయలేదు. కంచే చేను మేసిన చందనా, అధికార దుర్వినియోగంతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు చంద్రబాబు మనుషులు.. దుశ్శాసన మూకలు.. పులివెందులలో దుశ్శాసన మూకలతో ఓట్లు వేయించుకుని చంద్రబాబు గెలిచారు. చిత్తూరు కార్పొరేషన్‌లో 60 డివిజన్లలో ఫ్యాన్ గుర్తు లేదు. చంద్రబాబు ప్రెస్‌మీట్ పెట్టి బరితెగించి మాట్లాడారు. చంద్రబాబు మాటలు.. ప్రజాస్వామ్యానికి చేటు. చంద్రబాబు మాటలు.. నీచాతి నీచం. పోలింగ్ బూత్‌లో చొరబడి దొంగ ఓట్లతో రిగ్గింగ్ చేశారు. వైఎస్సార్‌సీపీ గెలిచిన స్థానాలను కూడా అక్రమాలు చేసి తమ ఖాతాలో వేసుకున్న ఘనత చంద్రబాబుది. అన్ని పోలింగ్ కేంద్రాల్లో సీసీ టీవీ ఫుటేజ్ ఇచ్చే ధైర్యం ఉందా?' అని సవాల్ చేశారు.


హైదరాబాద్‌లో వరుస అగ్నిప్రమాదాలు..

రాత్రంతా భయానకం

హైదరాబాద్: దీపావళి పండుగ వేళ హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో అగ్నిప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఈ ప్రమాదాల కారణంగా ప్రాణ నష్టం లేకపోయినప్పటికీ రూ.లక్షల్లో ఆస్తి నష్టం జరిగిందని బాధితులు వాపోతున్నారు. బేగంబజార్, కూకట్‌పల్లి, జీడిమెట్ల, మైలార్‌దేవ్‌పల్లి ప్రాంతాల్లో ఈ ప్రమాదాలు జరిగాయి. కూకట్‌పల్లిలోని ఆస్బెస్టాస్ కాలనీలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. పేపర్ టీ కప్పులు, ప్లేట్స్ తయారీ కంపెనీలో సోమవారం తెల్లవారుజామున మంటలు చెలరేగాయి. దీంతో నెయ్యి, కుర్‌కురే, హల్దీరామ్ స్టాక్ గోదాములకు మంటలు వ్యాపించి ఎగిసిపడుతున్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకొని 4 ఫైర్‌ఇంజిన్లతో మంటలు అదుపుచేసేందుకు యత్నిస్తున్నారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం జరిగి ఉండొచ్చని అనుమానిస్తున్నారు. ఈ ఘటనలో భారీగా ఆస్తి నష్టం జరిగి ఉంటుందని అంచనా వేస్తున్నారు. బేగంబజార్‌లోని ఓ భవనంలో బాణసంచా నిప్పులు పడి మంటలు చెలరేగాయి. అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశాయి. జీడిమెట్లలోని ఓ స్క్రాప్ దుకాణంలో నిప్పులు పడి మంటలు వ్యాపించాయి. ప్రమాదం ధాటికి షాపులోని స్క్రాప్ అగ్నికి ఆహుతైంది. మైలార్‌దేవ్‌పల్లి ఓల్డ్ విలేజ్‌లోని డెకరేషన్ గోదాంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. సికింద్రాబాద్ బండిమెట్‌లోని డిస్ట్రిబ్యూటర్ డ్రగ్ మార్ట్'లో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అగ్నిప్రమాదాల ధాటికి రూ. లక్షల్లో ఆస్తి నష్టం జరిగిందని బాధితులు వెల్లడించారు.

బాధ్యతాయుత సంబరం.. గ్రీన్ క్రాకర్స్ మంత్రం!

మార్కెట్‌లో అసలైన హరిత బాణసంచాను గుర్తించడమెలా? వీటితో శబ్ద, వాయు కాలుష్యం తగ్గుదల పరిమితంగా కాల్చుదాం.. పండుగను ఆస్వాదిద్దాం



స్పెషల్ డెస్క్ : దీపావళి పండుగ వేళ మతాబుల వెలుగులు, కాకరపువ్వొత్తుల కాంతులు అందరికీ ఆనందాన్నిస్తాయి. కానీ ఆ బాణసంచా వెలుగుల వెనుక ఉన్న పొగ, రసాయన, శబ్ద, వాయు కాలుష్యాలు ప్రజల ఆరోగ్యానికి పెనుముప్పుగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో పండుగ సంప్రదాయాన్ని బతికించుకుంటూనే కాలుష్యాన్ని తగ్గించేందుకు అందుబాటులోకి వచ్చినవే 'గ్రీన్ క్రాకర్స్'(హరిత బాణసంచా). పేరులో 'గ్రీన్' ఉన్నంత మాత్రాన ఇవి పర్యావరణానికి పూర్తిగా మేలు చేస్తాయని, అసలు పొగ రాదని చాలామంది అపోహపడుతుంటారు. అందుకే అసలు వాస్తవాలేంటి? ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలేంటి? మార్కెట్లో అసలైన హరిత వెలుగులను గుర్తించడమెలా? తెలుసుకుందాం!

సాధారణ బాణసంచాకు, గ్రీన్ క్రాకర్స్‌కు తేడా ఏమిటి?

కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన 'కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్' (సీఎస్ఐఆర్), 'నేషనల్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్' (ఎన్ఈఈఆర్ఐ) సంయుక్తంగా 'గ్రీన్ క్రాకర్స్' ప్రమాణాలను 2018లో రూపొందించాయి. రసాయనాల నియంత్రణ: సాధారణ బాణసంచాలో వాడే బేరియం నైట్రేట్, ఆర్సెనిక్, సీసం, పాదరసం వంటి ప్రమాదకరమైన రసాయనాలను ఇందులో తొలగించారు. వాటి స్థానంలో తక్కువ హానికరమైన ప్రత్యామ్నాయ రసాయనాలను ఉపయోగిస్తారు.

తగ్గిన ఉద్గారాలు: సాధారణ బాణసంచాతో పోలిస్తేగ్రీన్ క్రాకర్స్ దాదాపు 30% నుంచి 35% తక్కువ ఉద్గారాలను, ధూళి కణాలను (పీఎం 2.5) విడుదల చేస్తాయి. శబ్ద తీవ్రతకు కళ్లెం: సాధారణ బాణాసంచా 160 డెసిబెల్స్ వరకు శబ్దం చేస్తే హరిత బాణాసంచా శబ్ద తీవ్రత 110 నుంచి 125 డెసిబెల్స్ మాత్రమే ఉంటుంది. దుమ్మును అణచివేసే ఆవిరి: గ్రీన్ క్రాకర్స్ పేల్చినప్పుడు వాటిలోని రసాయన చర్యల వల్ల నీటి ఆవిరి విడుదలవుతుంది. ఈ ఆవిరి గాలిలోని దుమ్ము కణాలను కిందకు అణిచివేయటంలో ఇది సహాయపడుతుంది.

ఒరిజినల్ గ్రీన్ క్రాకర్స్‌ను ఇలా గుర్తించండి

మార్కెట్లో నకిలీ గ్రీన్ క్రాకర్స్ బెడద ఎక్కువగా ఉంది. కొనుగోలు చేసేటప్పుడు బాక్సులపై ఈ అంశాలను తప్పనిసరిగా తనిఖీ చేయాలి. బాక్సుపై 'సీఎస్ఐఆర్-- ఎన్ఈఈఆర్ఐ' అధికారిక లోగో ముద్రించి ఉండాలి. ప్రతి బాక్సుపై ఒక ప్రత్యేకమైన క్యూఆర్ కోడ్ ఉంటుంది. స్మార్ట్‌ఫోన్‌తో స్కాన్ చేస్తే తయారీ వివరాలు కనిపిస్తాయి. వీటిని ప్రధానంగా సేఫ్ వాటర్ రిలీజర్ (గిఅ), సేఫ్ థర్మైట్ క్రాకర్ (ఖీఅఖ), సేఫ్ మినిమల్ అల్యూమినియం (అఊఅఐ) అనే పేర్లతో విక్రయిస్తారు. ముఖ్యంగా లైసెన్స్ పొందిన షాపుల వద్దే అసలైన గ్రీన్ క్రాకర్స్ లభిస్తాయి. కాబట్టి అక్కడే కొనుగోలు చేయండి.

పరిమిత వాడకమే శ్రేయస్కరం!

'గ్రీన్ క్రాకర్స్' అంటే కాలుష్యం సున్నా అని కాదు.. కేవలం 'తక్కువ కాలుష్యాన్ని విడుదల చేస్తాయి. వీటి తయారీలోనూ స్వల్ప స్థాయిలో రసాయనాలు ఉంటాయి. పెద్ద ఎత్తున కాల్చితే గాలి నాణ్యత పడిపోవడం ఖాయం. పర్యావరణ పరిరక్షణ, శ్వాసకోశ సమస్యలతో బాధ పడేవారు, పసి పిల్లలు, మూగజీవాల రక్షణ దృష్ట్యా వీటిని కూడా పరిమితంగానే కాల్చి బాధ్యతాయుతంగా పండుగ జరుపుకోవడమే ప్రతి ఒక్కరి కర్తవ్యం.

పూర్వ ప్రాథమిక విద్యను విస్మరిస్తే..



తల్లిదండ్రులు ఫీజు కట్టి తమ పిల్లలను ప్లే స్కూల్‌లోకి పంపిస్తున్నారు. కానీ ఆ స్కూలు ప్రమాణాలను గమనించడం లేదు. టీచర్ల చేతుల్లో పెడుతున్నారు, కానీ చిన్నారి భద్రతా రక్షణను గమనించడం లేదు. పూర్వ ప్రాథమిక విద్య కూడా విద్యా విధానంలో భాగమే. పూర్వ ప్రాథమిక విద్య అంటే, సాధారణంగా మూడునుంచి ఆరు సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఒకటవ తరగతిలో చేరకముందు అందించే విద్య. ఈ దశలో పిల్లలకు అక్షరాలు, సంఖ్యలు, భాష, ఆటలు పాటలు, మంచి అలవాట్లు, సామాజిక నైపుణ్యాలు నేర్పడంతోపాటు, శారీరక మానసిక వికాసానికి ప్రాధాన్యం ఇస్తారు.

ముఖ్యమైన ప్రభుత్వ చర్యలు..

2025-26 సంవత్సరంలో 1000 పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విభాగాలు ప్రారంభించేందుకు సమగ్ర శిక్ష ద్వారా మార్గదర్శకాలు జారీ చేశారు. 2026-27 విద్యా సంవత్సరంలో 2769 ప్రభుత్వ, స్థానిక సంస్థల ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించేందుకు అనుమతి ఇచ్చినట్లు 2026 మే 26 నాటి ఉత్తర్వులపై ప్రచురితమైన సమాచారం పేర్కొంటుంది. తెలంగాణ విద్యా కమిషన్-2026 విద్యా విధాన నివేదిక ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో దశలవారీగా పూర్వ ప్రాథమిక తరగతులను ప్రవేశపెట్టడం జరిగింది. పూర్వ ప్రాథమిక విద్యను పాఠశాల విద్యాశాఖతో అనుసంధానించడం జరిగింది.

పాఠ్యప్రణాళిక ద్వారా అభ్యాసం..

తెలంగాణలో పూర్వ ప్రాథమిక విద్యకు సంబంధించిన చర్యలు జాతీయ విద్యా విధానం-2020, ప్రాథమిక దశకు సంబంధించిన జాతీయ పాఠ్యప్రణాళిక మార్గదర్శకాలు, సమగ్ర శిక్ష వంటి కార్యక్రమాలతో అనుసంధానమవుతున్నాయి. చిన్నారుల సంరక్షణ, విద్య, సమగ్ర వికాసం ఈసీసీఈ. అంగన్వాడీ కార్యకర్తలకు పోషకాహారంతో పాటు, ప్రారంభవిద్య అందించడంపై శిక్షణ. పిల్లలకు ప్రాథమిక భాష, గణిత నైపుణ్యాలను కల్పించడం. కథలు, పాటలు, పద్యాలు, ఆటల ద్వారా నేర్పించడం. అక్షరాలు, పదాలు, సంఖ్యలపై ప్రాథమిక అవగాహన కల్పించడం. చిత్రలేఖనం, రంగులు, చేతి కదలికలు, పరిశీలన, సంభాషణ ద్వారా సృజనాత్మకత పెంపొందించడం, పిల్లల్లో ఆత్మవిశ్వాసం, ఇతరులతో కలిసిమెలిసి ఉండే నైపుణ్యాలు, స్వయంగా పనులు చేసుకునే అలవాట్లను అభివృద్ధి చేయడం. ప్రైవేట్ రంగంలో కూడా అనేక ప్లే స్కూల్ నగరంలోనే కాకుండా అనేక పట్టణాల్లో, పల్లెల్లో సైతం ఆవిర్భవించాయి. ఈనాడు తల్లిదండ్రులు ఇద్దరు ఉద్యోగాలకు వెళ్ళవలసిన అవసరం ఉంది కావున తమ పిల్లలను మూడేళ్ల వయసులోనే ప్లే స్కూల్ డే కేర్ సెంటర్స్‌కు పంపిస్తున్నారు.

తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

మూడు నుండి ఆరేళ్ల వయసు వరకు పిల్లలందరికీ పూర్వ ప్రాథమిక విద్య అందించే ప్లే స్కూల్‌లకు ప్రభుత్వ గుర్తింపు ఉండాలి. ప్రతి 20 మంది పిల్లలకు ఒక ఉపాధ్యాయుడు, సంరక్షకుడు, ఆయా, శానిటేషన్ కొరకు అవసరమైన సిబ్బందిని నియమించాలి. పిల్లలకు స్నేహపూర్వక వాతావరణంతో పాటు, భవనం పటిష్టంగా ప్రమాదాలకు తావు లేకుండా ఉండాలి. ప్రహరీ, చిన్నారులకు ప్రత్యేక విశ్రాంతి గది, మరుగుదొడ్లు, సబ్బు, పరిశుభ్రమైన టవల్, రక్షిత త్రాగునీరు, ఆటస్థలం, సీసీటీవీ నిఘా, అగ్నిమాపక, ఫైస్ట్ కంట్రోల్ వ్యవస్థలు తప్పనిసరిగా ఉండాలి. రోజువారి మూడు గంటలు అభ్యసన సామగ్రితో బోధన చేయాలి.

ఆటపాటల ద్వారా అభ్యాసం..

ప్రతి ప్లే స్కూల్లో విద్యార్థులకు సంబంధించిన రికార్డులు, ఆరోగ్య సమాచారం తోపాటు, వైద్య పర్యవేక్షణ ఉండాలి. పేరెంట్స్ అసోసియేషన్ ఉండాలి. పిల్లలపై శారీరక మానసిక వేధింపులు లేని వాతావరణం ఉండాలి. తల్లిదండ్రులు పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయుల ప్రవర్తన, వాతావరణం పిల్లలకు అనుకూలంగా ఉందా లేదా చూడాలి. పిల్లలపై ఒత్తిడి లేకుండా ఆటపాటల ద్వారా అభ్యాసం ఉండాలి. మరుగుదొడ్డికి వెళ్లేటప్పుడు ఆయా తోడుగా ఉండాలి. విద్యార్థులకు చదువు విషయంలో ఎలాంటి పరీక్షలు నిర్వహించరాదు. ఈ విధంగా ప్రభుత్వం, ప్రజలు కలిసి పూర్వ ప్రాథమిక విద్య అభివృద్ధికై పాటుపడతారని ఆశిద్దాం.

సర్కారు బడుల్లో డిజిటల్ విప్లవం రావాలి!



భవిష్యత్ భారత దేశ అభివృద్ధికి విద్యావంతులైన యువతే ప్రధాన బలం. నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలు, వైద్యులు, ఇంజనీర్లు, అధికారులు, పారిశ్రామికవేత్తలు. ప్రపంచం కృత్రిమ మేధస్సు, రోబోటిక్స్, డిజిటల్ సాంకేతికత వైపు వేగంగా అడుగులు వేస్తున్న తరుణంలో తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కూడా ప్రపంచ స్థాయి విద్యా అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

నాణ్యమైన విద్య ప్రభుత్వ బాధ్యత!

ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువగా పేద, గ్రామీణ, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువుతున్నారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా వారు ప్రైవేట్ పాఠశాలల విద్యా సదుపాయాలకు దూరం కాకుండా, ప్రభుత్వమే వారికి నాణ్యమైన విద్యను అందిం చాలి. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి దశలవారీగా అమలు చేయాలి. ముందుగా ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఆధునిక కంప్యూటర్ ల్యాబ్‌లు, ఇంటర్నెట్, ప్రొజెక్టర్లు, యూపీఎస్, స్మార్ట్ టీవీలు లేదా ఇంటరాక్టివ్ డిజిటల్ బోర్డులు ఏర్పాటు చేయాలి. ప్రతి తరగతికి సంబంధించిన గణితం, సైన్స్, ఇంగ్లీష్ తదితర సబ్జెక్టుల వీడియో పాఠాలు, డిజిటల్ పుస్తకాలు, నమూనా పరీక్షలు అందు బాటులో ఉంచాలి. రాష్ట్రస్థాయిలో నిపుణుల ద్వారా ఆన్‌లైన్ బోధన నిర్వహిస్తూ, పాఠశాల ఉపాధ్యాయుల ప్రత్యక్ష బోధనకు అనుబంధంగా ఉపయోగించాలి.

చిరువయస్సు నుంచే భావి నైపుణ్యాలు..

విద్యార్థులకు చిన్న వయస్సు నుంచే కంప్యూటర్ పరిజ్ఞానం, ప్రాథమిక ప్రోగ్రామింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, సైబర్ భద్రత వంటి భవిష్యత్ నైపుణ్యాలను పరిచయం చేయాలి. ఇందుకోసం ఉపాధ్యాయులకు నిరంతర శిక్షణ అందించాలి. అలాగే ప్రతి మండలంలో సాంకేతిక సహాయక బృందాలను ఏర్పాటు చేసి పాఠశాలల్లోని కంప్యూటర్లు, ఇంటర్నెట్, డిజిటల్ పరికరాల నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థ కల్పించాలి. గ్రామీణ ప్రాంతాల్లో దూరంగా నివసించే విద్యార్థుల కోసం అవసరమైన చోట ఎలక్ట్రిక్ మినీ వ్యాన్ల ద్వారా సురక్షిత రవాణా సౌకర్యం కల్పించాలి. పాఠశాలల్లో పరి శుభ్రమైన భోజనశాలలు, శుద్ధమైన తాగునీరు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, నాలుగు జతల నాణ్యమైన యూనిఫామ్‌లు, గ్రంథాలయాలు, సైన్స్ ల్యాబ్‌లు, క్రీడా మైదానాలు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులను మెరుగుపరచాలి.

అందుబాటులో స్కాలర్‌షిప్‌ల వివరాలు..

విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల స్కాలర్‌షిప్‌ల వివరాలను ప్రతి పాఠశాలలో అందుబాటులో ఉంచాలి. క్విజ్‌లు, సైన్స్ ఫెయిర్లు, గణిత పోటీలు, క్రీడలు, సాంస్కృ తిక కార్యక్రమాలను ప్రోత్సహించాలి. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక బోధన, ప్రతిభావంతులకు అదనపు అభ్యాస అవకాశాలు కల్పించాలి. పాఠశాలల్లో పర్యావరణ తోటలు, యోగా, కళలు, సంగీ తం ద్వారా విద్యార్థుల సమగ్ర వికాసానికి ప్రాధాన్యత ఇవ్వాలి. ఈ కార్యక్రమాల అమలుకు రాష్ట్రస్థాయిలో ప్రత్యేక విద్యాభివృద్ధి నిధిని ఏర్పాటు చేసి, జూ= నిధులు, పారిశ్రామిక సంస్థలు, బ్యాంకులు, పూర్వ విద్యార్థులు, దాతల సహకారాన్ని స్వచ్ఛందంగా సమీకరించాలి. నిధుల వినియోగంలో పూర్తి పారదర్శకత పాటించాలి. ప్రతి మండలంలో పాఠశాలల అభివృద్ధిని సమీక్షించి, వెనుకబడిన పాఠశా లలకు అదనపు వనరులు అందించాలి.

ప్రతి విద్యార్థికి డిజిటల్ పరిజ్ఞానం!

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రతిపాదనలపై నిపుణుల కమిటీని ఏర్పాటు చేసి, అవసరమైన బడ్జెట్‌తో స్పష్టమైన కాలపరిమితి గల కార్యాచరణ ప్రణాళికను రూపొందించి తక్షణమే అమలు చేయాలి. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడం అంటే పేద విద్యార్థుల భవిష్యత్తును బలోపేతం చేయడమే. "ప్రతి గ్రామానికి నాణ్యమైన విద్య- ప్రతి విద్యార్థికి డిజిటల్ పరిజ్ఞానం - ప్రతి యువతకు ప్రపంచస్థాయి అవకాశాలు" అనే లక్ష్యంతో తెలంగాణను విద్యారంగంలో దేశానికే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దాలని కోరుతున్నాను.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: ఎలకమర్తి రంగస్వామి
www.localguidenews.com

ఊపేయడానికి రెడీ అయిన క్లాస్ భామలు!



వెండి తెరపై సరైన మాస్ పాటలు చూసి చాలా కాలమవుతోంది. హీరోలంతా పాన్ ఇండియా..కంటెంట్ బేస్డ్ చిత్రాలంటూ ముందుకెళ్లడంతో మాస్ పాటలకు ఆస్కారం లేకుండా పోతుంది. స్టార్ హీరోల చిత్రాల్లో స్టార్ హీరోయిన్లే ఐటం భామలగా మారడంతో? అసలైన మాస్ కనెక్ట్ అవ్వడం కష్టమవుతుంది. అడపా దడపా కొన్ని చిత్రాల్లో ఐటం పాటలు కనిపిస్తున్నా? ఆయా చిత్రాలు జనాలకు రీచ్ అవ్వకపోవడంతో? వాటికి పాజిటివ్ టాక్ వచ్చినా? ఫలితం లేకుండా పోతుంది. ఈ నేపథ్యంలో ఉర మాస్ పాటలతో రంజింప జేయడానికి నవ నటీమణులు సిద్ధమవుతున్నారు.

ఓసారి ఆ వివరాల్లోకి వెళ్తే...బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా సాగర్ కే. చంద్ర దర్శకత్వంలో -టైసన్ నాయుడు- తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇందులో హీరోయిన్ గా నేహా శెట్టి నటిస్తోంది. అమ్మడు మద్రాసి రబ్బర్ బొమ్మ పాటతో హైలైట్ కానుంది. మాస్ పాటలతో నేహా శెట్టి కనెక్ట్ అవ్వడం సులభమే. అమ్మడు ఇప్పటికే టాలీవుడ్ కి వెల్ సోన్ పేస్ గా మారిపోయింది. యువతను ఆకట్టుకునే రోల్స్ తో తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ ను సంపాదిం చుకుంది. కెరీర్ ఆరంభంలో క్లాస్ సినిమాలు చేసినా? అటుపై సొగసరి ఎంచుకునే పాత్రలు మాస్ కు ఈజీగాకనెట్ట్ అవ్వడం అమ్మడికిప్పుడు కలిసొస్తుంది.


ఈ నేపథ్యంలో రబ్బర్ బొమ్మ పాటతో థియేటర్లో అభిమానులకు పూనకాలు తెప్పించడం ఖాయం. అలాగే ప్రియదర్శి హీరోగా వంశీ రెడ్డి దొండపాటి దర్శకత్వంలో -ఇడుపు కాయితం- తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. టైటిల్ తోనే సినిమా పై పాజిటివ్ బజ్ నెలకొంది. ఇందులో హీరోయిన్ గా తెలుగు అమ్మాయి నాగదుర్గ నటించడం మరో ఆసక్తిర విషయం. ఈ సినిమా నిర్మాణంలో సుకుమార్ రైటింగ్స్ భాగమైంది. ఈ నేపథ్యంలో రొమాంటిక్ యాంగిల్ కూడా హైలైట్ అవుతుంది. ఇందులో తెలంగాణ స్టైల్ బారాత్ సాంగ్ ఇప్పటికే వైరల్ అవుతుంది. ఇందులో నాగ దుర్గ మాస్ అప్పిరియన్స్ సినిమాకు అదనపు అస్సెట్ గా చెప్పొచ్చు. స్వచ్ఛమైన తెలుగు అమ్మాయి మాస్ సాంగ్ చేస్తే ఎలా ఉంటుందో? నాగదుర్గ నిరూపింస్తుందనే నమ్మకంతో మేకర్స్ ఉన్నారు. ఇక నటసింహ బాలకృష్ణ కథానాయకుడిగా గోపీచంద్ మలినేని -దాదా- చిత్రాన్ని తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో ఐటం పాటలో బాలీవుడ్ ఐటం బాంబ్ నర్గీస్ పక్రీ నటిస్తుంది. స్పెషల్ నెంబర్స్ లో నర్గీస్ పెర్ఫార్మెన్స్ ఎలా ఉంటుందిన్నది చెప్పాల్సిన పనిలేదు. బాలయ్య మాస్ ఇమేజ్..గోపీచంద్ ఎలివేషన్ తో పాట ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది.

క్లాస్ + మాస్ కలిపి కొడతాడు బాస్!



నటసింహ బాలకృష్ణ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో ఓ చిత్రం లాక్ అయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం బాలయ్య -దాదా- షూటింగ్ లో బిజీగా ఉన్నారు. మరికొన్ని రోజుల్లో ఆ సినిమా షూట్ ముగించుకుని బయటకు రానున్నారు. అనంతరం కొరటాల చిత్రాన్ని పట్టాలెక్కించనున్నారు. ఈ నేపథ్యంలో కొరటాల సింహం కోసం ఎలాంటి కథ రాసి ఉంటారు? ఎలాంటి పాయింట్ తీసుకుని ఉంటారు? దానికి కొరటాల మార్క్ మాస్ ట్రీట్ మెంట్ ఎలా ఉంటుంది? అన్న దానిపై సర్వత్రా చర్చ జరుగుతోంది. -ఆచార్య- మినహా ఇప్పటివరకూ కొరటాల తెర క్కించిన అన్ని సినిమాలు మంచి విజయాలు సాధించినవే. దమ్మీ థియేటర్లు.. బల్క్ బుకింగ్స్ -మిర్చి- నుంచి -దేవర- వరకూ ప్రతీ కథలోనూ తనదైన క్లాసిక్ స్టైల్ అండ్ ఓ రేంజ్లో హైలైట్ అయింది. హీరో పాత్ర బ్యాలెన్స్ గా చెబుతూనే అవసరం మేర ఒక్కసారిగా మాస్ అప్పిరియన్స్ తో పైకి లేపడంలో కొరటాల మాస్టర్. అందులో ఎలాంటి డౌట్ లేదు. ఈ నేపథ్యంలో బాలయ్య కోసం కొరటాల అదే పార్మెట్ ను అనుసరించే అవకాశం కనిపిస్తుంది. అయితే స్టోరీ పరంగా గత చిత్రాలకు భిన్నంగా ఉన్నా? పాత్రల పరంగా పాత విధానమే అనుసరించే అవకాశం ఉంది. అందుకు బాలయ్య మాస్ ఇమేజ్ యాడ్ అవుతుంది? కాబట్టి ఆ అంశాన్ని దృష్టిలో పెట్టుకుని మాస్ ప్లస్ క్లాస్ కంటెంట్ నే సిద్ధం చేసి ఉంటారని తెలుస్తోంది. వాస్తవానికి గతంలో రాసిన ఓ పవర్ పుల్ కథ కొరటాలదే అన్న ప్రచారం గతంలో జరిగింది. బాలయ్యకు సరికొత్త మాస్ ఇమేజ్ ను అతడే తీసుకురావాలని ఎంతో ఇష్టపడి ఆ కథ రాసారని అంటారు. కానీ కొన్ని కారణాలతో అది చేతులు మారడంతో కొరటాల డ్రీమ్ అప్పటి నుంచి అలాగే ఉండిపోయింది. ఇప్పుడా ఛాన్స్ కొరటాలకు రావడంతో? విశ్వరూపం చూపించే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. కొరటాల క్లాసిక్ ఐడియాకి బాలయ్య మాస్ ఇమేజ్ తోడైతే ఆ రచ్చ ఏ రేంజ్లో ఉంటుందో? ఊహకే అందదు. పైగా కొరటాల సక్సెస్ కోసం ఎంతో కాలంగా ఎదురు చూస్తున్నారు.

నాగచైతన్య వృషకర్మ ఫస్ట్ సింగిల్..



అర్జున్ హై వోల్టేజ్ వైబ్ విరూపాక్షతో సూపర్ హిట్ అందుకున్న దర్శకుడు కార్తీక్ దండు, ఈసారి నాగచైతన్యతో వృషకర్మ అనే మిస్టీరియస్ అడ్వెంచర్ థ్రిల్లర్ ను తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. సుకుమార్ రైటింగ్స్, బివిఎస్ఎన్ ప్రసాద్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్ నుంచి ప్రమోషన్లు స్టార్ట్ చేస్తూ స్వాగ్ ఆఫ్ అర్జున్ అనే ఫస్ట్ సింగిల్ లిరికల్ ట్రాక్ ను వదిలారు. నార్మల్ గా చైతూ అనగానే గుర్తొచ్చే క్లాస్ రొమాంటిక్ ఇమేజ్ కి పూర్తి భిన్నంగా, ఈ పాటతో అర్జున్ క్యారెక్టర్ మూడ్ ను పరిచయం చేశారు. ఈ పాటకు కన్నడ పాపులర్ కంపోజర్ బి. అజనీష్ లోక్‌నాథ్ ట్యూన్ కంపోజ్ చేయడంతో పాటు స్వయంగా పాడటం విశేషం. హెడ్‌ఫోన్స్ పెట్టుకుని వింటేనే అసలైన స్వాగ్ తెలుస్తుందంటూ స్టార్టింగ్‌లోనే హింట్ ఇచ్చారు. ఇంగ్లీష్ రాప్ టెక్నో రిథమ్స్, హై వోల్టేజ్ ఎలక్ట్రానిక్ బీట్స్‌తో సాంగ్ ను చాలా వెస్ట్రన్ స్టైల్ లో నడిపించారు. వినగానే క్యాచ్ చేసే రెగ్యులర్ మాస్ బీట్ కాకపోయినా, స్క్రీన్ పై చూస్తున్నప్పుడు ఒక డిఫరెంట్ స్పీడ్ ను తీసుకొచ్చేలా ట్రాక్ కుదిరింది. లిరికల్ వీడియోలో చూపించిన విజువల్స్ లో చైతన్య లుక్ బాగా అట్రాక్ట్ చేస్తోంది. బాడీ ఫిట్‌నెస్ చూస్తే ఈ రోల్ కోసం ఆయన పడ్డ హోమ్‌వర్క్ కనిపిస్తోంది. స్లీవ్‌లెస్ బనియన్, కళ్లజోడుతో వర్క్‌షాప్‌లో మెషిన్లు నడిపించే షాట్స్ లో చైతూ ప్రెజెన్స్ చాలా రఫ్‌గా ఉంది. లవర్‌బాయ్ రోల్స్ నుంచి బయటపడి ఒక సరికొత్త రగ్గడ్ అవతారంలో కనిపించడానికి చేసిన ప్రయత్నం స్క్రీన్ పై ఫ్రెష్ ఫీల్ ఇస్తోంది. అభినవకవి అందించిన లిరిక్స్ అర్జున్ పాత్రలోని ఆటిట్యూడ్‌ను, లైఫ్ ఫిలాసఫీని ఎలివేట్ చేసేలా సాగాయి. తలరాతను తానే తిరగరాసుకుంటూ ముందుకు సాగే ఒక కాన్ఫిడెంట్ యువకుడి ఆలోచనలను ఇందులో రాశారు. పుట్టుకతోనే స్వాగ్ నాలో అంటూ వచ్చే లైన్స్ యువతకు కనెక్ట్ అయ్యేలా ఉన్నాయి.

హీరోయిన్ అవ్వాలంటే.. అందమే ముఖ్యమా.. జాన్వీ..?



హీరోయిన్లు అంటే అందంగా ఉండాలా.. ఇప్పుడు ఈ ప్రశ్న మరోసారి జాన్వి కపూర్ వల్ల సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అవుతోంది. జాన్వి కపూర్ తెలిసి మాట్లాడుతుందో, తెలియక మాట్లాడుతుందో.. తెలియదు కానీ.. ఆమె మాట్లాడే ప్రతి మాట ప్రస్తుతం మాత్రం ఎన్నో వివాదాలకు దారితీస్తోంది. ఈ మధ్యనే ఈ హీరోయిన్ పెద్ది సినిమా విషయంలో సౌత్ దర్శకులపై చేసిన వ్యాఖ్యలు ఎంత దుమారం రేపాయో తెలిసిందే. ఇప్పుడు మరోసారి ఆమె చేసిన వ్యాఖ్యలు హీరోయిన్.. రూపురేఖలపై వివాదాలు తీసుకొస్తున్నాయి. ముఖ్యంగా ఆమె మాటలు విన్న తర్వాత హీరోయిన్లు కావాలనుకునే అమ్మాయిలు, సాధారణ యువతులు తమ సహజమైన అందం గురించి ఆలోచించే పరిస్థితి వస్తోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల జాన్వి కపూర్ ఆమె పిన్ని మహేశ్వరి తో.. ఇచ్చిన ఇంటర్వ్యూలో జాన్వీ తన తల్లి, దివంగత నటి శ్రీదేవి గురించి ఆసక్తికర విషయాలు చెప్పింది. మొదట్లో తాను సినిమాల్లోకి రావడంపై శ్రీదేవికి అంతగా ఆసక్తి లేదని జాన్వీ వెల్లడించింది. అయితే ముక్కు సర్జరీ చేయించుకున్న తర్వాత తన తల్లికి తనపై నమ్మకం వచ్చిందని సరదాగా పేర్కొంది. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. జాన్వి కపూర్ కేవలం.. తన లైఫ్ లో జరిగిందే చెప్పి ఉండవచ్చు. కానీ ఒక హీరోయిన్ మాట్లాడేటప్పుడు.. చాలా విషయాలు ఆలోచించి మాట్లాడాలి. ఎందుకంటే వాళ్లు మాట్లాడేవి నేటితరం యువకులపై కూడా ప్రభావం చూపుతూ ఉంటాయి. అందుకే ఇప్పుడు చాలామంది జాన్వి వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో మండిపడుతున్నారు. ఇలాంటి మాటలు విన్నప్పుడు సాధారణ అమ్మాయిల్లో అభద్రతా భావం పెరిగే అవకాశం ఉంది. హీరోయిన్ కావాలంటే ముక్కు, ముఖం అందంగా ఉండాలని, సహజమైన రూపంలో మార్పులు చేసుకోవాలని భావించే పరిస్థితి రావచ్చు. కానీ మన సినిమా ఇండస్ట్రీలో కేవలం అందం అనేదే కీలక పాత్ర అయితే పోషించడం లేదు.. అని ఎంతోమంది ప్రూవ్ చేసిన హీరోయిన్లు కూడా ఉన్నారు. ఒకప్పుడు సావిత్రి నుంచి ఇప్పటి సాయి పల్లవి వరకు ఎంతోమంది హీరోయిన్లు తమ సహజమైన అందంతోనే ప్రేక్షకుల మనసులు గెలుచుకున్నారు. ఈ తరంలోనే..సాయి పల్లవి సహజమైన రూపంతోనే స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. ఇలా ఎటువంటి సర్జరీ చేసుకోకుండా హీరోయిన్లు అయిన వాళ్ళు కూడా ఉన్నారు. సర్జరీలు చేయించుకోవడం ప్రతి ఒక్కరి వ్యక్తిగత నిర్ణయం. కానీ హీరోయిన్ కావాలంటే అందులో మార్పులు తప్పనిసరి అనే భావన మాత్రం సరైంది కాదు. ఈ క్రమంలో ఏకంగా శ్రీదేవి లాంటి హీరోయిన్ తన కూతురికి అలాంటి మాటలు చెప్పింది అని తెలియడంతో.. చాలామంది.. ఆశ్చర్యపోవడమే కాకుండా విమర్శలు కూడా చేస్తూ ఉన్నారు.



రజనీ కొత్త పోస్టర్.. ఈసారి గన్ కూడా అవసరం పడలేదే!



రజనీకాంత్ సినిమా అంటే చేతిలో గన్, పవర్‌ఫుల్ యాక్షన్, మాస్ ఎలివేషన్స్ గుర్తొస్తాయి. అయితే ఆయనకు అలాంటివేమీ లేకుండానే ప్రేక్షకులను ఆకట్టుకునే స్టైల్ కూడా ఉంది. ఇప్పుడు 'ధర్మన్' దీపావళి పోస్టర్‌లో అదే కనిపిస్తోంది. బ్లూ కలర్ షర్ట్, బ్లాక్ ట్రౌజర్, సన్‌గ్లాసెస్‌తో రజనీ చాలా సింపుల్‌గా ఉన్నారు. మెడ దగ్గర చైన్ సరిచేసుకుంటూ నిలబడిన స్టిల్‌లో ఆయన మార్క్ స్టైల్ కనిపిస్తోంది. 75 ఏళ్ల వయసులోనూ రజనీ ఇలాంటి లుక్స్‌తో ఆకట్టుకోవడం విశేషం. నిజానికి రజనీకాంత్ కెరీర్ మొదటి నుంచి ఆయన స్టైల్‌కు ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. సిగరెట్ తిప్పడం, కళ్లజోడు పెట్టుకోవడం, నడిచే విధానం.. ఇలా చిన్న చిన్న మూమెంట్స్‌తోనే ఎన్నో సినిమాల్లో అభిమానులను అలరించారు. 'బాషా'లో ఆటోడ్రైవర్‌గా కనిపించినా, 'పడయప్ప'లో నార్మల్ దుస్తుల్లో ఉన్నా ఆయన స్టైల్‌కు మంచి క్రేజ్ వచ్చింది. అప్పట్లో రజనీ చేసిన కొన్ని మూమెంట్స్‌ను ఇప్పటికీ అభిమానులు అనుకరిస్తుంటారు. ఇటీవల వచ్చిన 'జైలర్', 'కూలీ' సినిమాల్లో రజనీని ఎక్కువగా సీరియస్ లుక్స్‌తో చూపించారు. ముఖ్యంగా యాక్షన్ సన్నివేశాల్లో ఆయన స్క్రీన్ ప్రెజెన్స్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. కానీ 'ధర్మన్' పోస్టర్‌లో మాత్రం ఆయుధం లేకుండా, భారీ కాస్ట్యూమ్స్ లేకుండా కనిపించారు. వెనకాల కార్లు, సిటీ బ్యాక్‌గ్రౌండ్ ఉన్నప్పటికీ రజనీ స్టైలింగ్‌కే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. సన్‌గ్లాసెస్, హెయిర్ స్టైల్, ఆయన నిలబడిన విధానం పోస్టర్‌లో హైలెట్ అయ్యాయి. ఇక డిసెంబర్ 12తో ఆయన 76వ ఏట అడుగుపెట్టబోతున్నారు. ఈ వయసులోనూ వరుసగా భారీ సినిమాలు చేస్తూ, యువ దర్శకులతో పనిచేస్తున్నారు. 'జైలర్ సీరిస్' కోసం నెల్సన్ దిలీప్ కుమార్, 'కూలీ' కోసం లోకేష్ కనగరాజ్‌తో కలిసి పనిచేశారు. ఇప్పుడు 'ధర్మన్' కోసం అశ్వత్ మారిముతును ఎంచుకున్నారు. ఆయన గతంలో చేసిన 'ఓ మై కడవులే', 'డ్రాగన్' సినిమాలు యువ ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయ్యాయి. అయితే రజనీ స్టైల్‌లో వయసుతో పాటు కొన్ని మార్పులు కూడా వచ్చాయి. ఒకప్పుడు వేగంగా చేసే స్టెప్పులు, ఫైట్లు అసలైక కిక్ ఇచ్చేవి. ఇప్పుడు నెమ్మదిగా నడవడం, చిన్న ఎక్స్‌ప్రెషన్ ఇవ్వడం, కళ్లజోడు సరిచేసుకోవడం వంటి మూమెంట్స్‌తోనే అభిమానులను అలరిస్తున్నారు. 'జైలర్' లో ముత్తువేల్ పాండియన్ పాత్రకు ఈ తరహా స్క్రీన్ ప్రెజెన్స్ బాగా ఉపయోగపడింది. 'ధర్మన్' పోస్టర్‌లోనూ అలాంటి స్టైలింగ్ కనిపిస్తోంది. కమల్ హాసన్ నిర్మిస్తున్న 'ధర్మన్'కు అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు. నయనతార, సిమ్రాన్, శ్రీలీల, రాశీ ఖన్నా వంటి నటీనటులు సినిమాలో కనిపించనున్నారు. దర్శకుడు అశ్వత్ మారిముతు రజనీని జెన్ జీ ప్రేక్షకులకు నచ్చేలా చూపించాలనుకుంటున్నట్లు గతంలో చెప్పారు.

'టిప్ టిప్ బర్సా పానీ' షూటింగ్‌లో నరకం చూశా: రవీనా టండన్

మూడు రోజుల పాటు రోజూ 12 గంటలు చల్లటి నీళ్లలో తడిశానని వెల్లడి

ట్యాంకర్లలో నిల్వ ఉంచిన నీటితో షూట్ చేయడం చాలా కష్టంగా ఉండేదని వ్యాఖ్య

ఆ రోజుల్లో నటీనటుల పరిస్థితి ఇలాగే ఉండేదన్న మాధురీ దీక్షిత్

ఏడాదికి 30 సినిమాలు చేసిన రోజులున్నాయని నాటి షెడ్యూళ్లను గుర్తుచేసుకున్న రవీనా



బాలీవుడ్ ఐకానిక్ గీతాల్లో ఒకటిగా నిలిచిన 'టిప్ టిప్ బర్సా పానీ' చిత్రీకరణ సమయంలో తాను ఎదుర్కొన్న ఇబ్బందులను సీనియర్ నటి రవీనా టండన్ వెల్లడించింది. తెరపై ఎంతో ఆకర్షణీయంగా కనిపించే ఈ పాట వెనుక తాము నరకయాతన అనుభవించామని ఆమె గుర్తుచేసుకుంది. 'కోన్ హోనార్ కరోడ్‌పతి' క్విజ్ షోలో మరో సీనియర్ నటి మాధురీ దీక్షిత్‌తో కలిసి పాల్గొన్న సందర్భంగా రవీనా ఈ ఆసక్తికర విషయాలను పంచుకుంది. 1994లో విడుదలైన 'మోహ్రా' చిత్రంలోని ఈ పాట చిత్రీకరణకు మూడు రోజుల సమయం పట్టిందని రవీనా తెలిపింది. ఆ మూడు రోజులు ప్రతిరోజూ దాదాపు 12 గంటల పాటు కృత్రిమ వర్షంలో తడవాల్సి వచ్చిందని ఆమె పేర్కొంది. షూటింగ్ కోసం ట్యాంకర్లలో రోజుల తరబడి నిల్వ ఉంచిన నీటిని వాడటం వల్ల అవి గడ్డకట్టే చలిని కలిగించేవని, ఆ వాతావరణంలో వణుకుతూ నటించడం అత్యంత కష్టతరంగా ఉండేదని ఆమె వివరించింది. రవీనా అభిప్రాయంతో మాధురీ దీక్షిత్ సైతం ఏకీభవించింది. అప్పట్లో వర్షం పాటల చిత్రీకరణలు అలాగే ఉండేవని, షాట్ గ్యాప్‌లో తడి బట్టలపైనే టవల్ కప్పుకుని వణుకుతూ కూర్చునేవారమని ఆమె తెలిపింది. మళ్ళీ పిలుపు రాగానే ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఆ చల్లటి నీళ్లలోనే నటించాల్సి వచ్చేదని గుర్తుచేసుకుంది.ఆ కాలంలో నటీనటుల షెడ్యూళ్లు విపరీతమైన పని ఒత్తిడితో ఉండేవని రవీనా గుర్తుచేసుకుంది. ఒకే ఏడాదిలో తాను దాదాపు 30 సినిమాల్లో నటించిన సందర్భాలు కూడా ఉన్నాయని, విశ్రాంతి లేకుండా వరుసగా 24 గంటల పాటు వేర్వేరు సెట్లలో పనిచేసేవాళ్లమని ఆమె తెలిపింది. ఎన్ని సవాళ్లు ఎదురైనప్పటికీ, 'టిప్ టిప్ బర్సా పానీ' పాట తన సినీ కెరీర్‌లో ఒక చిరస్మరణీయ మైలురాయిగా నిలిచిపోయిందని రవీనా పేర్కొంది.



PRINTED. "EDITOR... PUBLISHED AND OWNED BY : P. JAYARAJU PRINTED AT. SMILE GRAPHICS & PRINTERS 41-289– 2 KOTHAPETA KURNOOL (Dist) ANDHRA PRADESH PUBLISHED FORM : PERUMALA JAYARAJU
5 – 40 MILITARY COLONY NANDANAPALLE. Dist.KURNOOL. ANDHRA PRADESH 518452: EDITOR : P. JAYARAJU : RNI No.APTEL/2018/76727 Cell No. 9849366709 Email : perumalajayaraju123@gmail.com

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చలకపల్లి రెండెడ్డి

ప్రపంచ సంక్షోభాల్లో భారత్ వైపే చూపు.. మోదీ నాయకత్వంపై బీజేపీ వ్యాఖ్యలు


మోదీకి ప్రపంచ నేతల్లో విస్తృత ఆదరణ ఉందన్న బీజేపీ

గత 12 ఏళ్లలో భారత్ ప్రతిష్ఠ పెరిగిందని వెల్లడి

విదేశాంగ అంశాలపై జాగ్రత్తగా మాట్లాడాలన్న కాంగ్రెస్

భారత్–ఉక్రెయిన్ సంబంధాల బలోపేతంపై జెలెన్స్కీ–మోదీ చర్చ

శాంతియుత పరిష్కారానికి సహకరిస్తామని మోదీ హామీ



ప్రపంచ దేశాల మధ్య యుద్ధాలు, ఉద్రిక్తతలు నెలకొన్నప్పుడు అందరి దృష్టి భారత్‌పైనే ఉంటోందని బీజేపీ పేర్కొంది. ప్రధాని నరేంద్ర మోదీకి ప్రపంచ నేతల్లో విస్తృత ఆదరణ ఉందని తెలిపింది. ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్స్కీతో మోదీ ఫోన్‌లో మాట్లాడిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేసింది. బీజేపీ ఎంపీ ప్రవీణ్ ఖండేల్వాల్ మాట్లాడుతూ.. గత 12 ఏళ్లలో భారత ప్రతిష్ఠను మోదీ పెంచారని అన్నారు. ప్రపంచంలో ఏ సంక్షోభం తలెత్తినా, రెండు దేశాల మధ్య యుద్ధ పరిస్థితులు ఏర్పడినా అంతర్జాతీయ సమాజం భారత్ వైపు చూస్తోందని చెప్పారు. జెలెన్స్కీతో తాజా సంభాషణ దీనికి నిదర్శనమని పేర్కొన్నారు. అయితే ఈ అంశంపై కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ మసూద్ భిన్నంగా స్పందించారు. అంతర్జాతీయ రాజకీయాల్లో భారత్ ఉన్న స్థానం దృష్ట్యా ఇలాంటి అంశాలపై చాలా జాగ్రత్తగా మాట్లాడాలని సూచించారు. జెలెన్స్కీతో సోమవారం ఫోన్‌లో మాట్లాడిన వివరాలను మోదీ ‘ఎక్స్’ వేదికగా వెల్లడించారు. భారత్–ఉక్రెయిన్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని ఇరువురు నేతలు నిర్ణయించినట్లు తెలిపారు. ఉక్రెయిన్‌లో కొనసాగుతున్న యుద్ధం, మానవతా సమస్యలు, శాంతి ప్రయత్నాలపై చర్చించినట్లు పేర్కొన్నారు. యుద్ధానికి శాంతియుత పరిష్కారం లభించేలా భారత్ అన్ని విధాలా సహకరిస్తుందని స్పష్టం చేశారు. మరోవైపు, అబుదాబిలో జరగనున్న శాంతి చర్చలకు ముందు తాజా పరిణామాలను మోదీకి వివరించినట్లు జెలెన్స్కీ తెలిపారు. చర్చల కోసం ఉక్రెయిన్ సిద్ధమవుతోందని చెప్పారు. ఉద్రిక్తతలు తగ్గించేందుకు రష్యా కూడా ముందుకు రావాలని కోరారు. యుద్ధాన్ని కొనసాగించడం కంటే ముగించడమే ముఖ్యమని మోదీ గతంలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు చెప్పారని గుర్తుచేశారు.

సోనియా ‘బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్’ పుస్తకం విడుదల

చిన్నప్పటి నుంచే రాహుల్‌కు రాజకీయాలంటే ఆసక్తి అని వెల్లడి

ముప్పని తెలిసినా రాజీవ్ రాజకీయాల్లో కొనసాగాడని వ్యాఖ్య

తండ్రి నిర్ణయాలను రాహుల్ గౌరవించేవాడని రాసిన సోనియా

అమేథీతో రాహుల్, ప్రియాంకకు ప్రత్యేక అనుబంధం ఉందని వెల్లడి



భర్త రాజీవ్ గాంధీ రాజకీయాల్లోకి రావడాన్ని తాను తీవ్రంగా వ్యతిరేకించానని, ఆయన ఆ రంగంలోకి వెళ్లవద్దని వేడుకున్నానని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ వెల్లడించారు. అయితే కుమారుడు రాహుల్ గాంధీ రాజకీయాల్లోకి రావాలనుకున్నప్పుడు మాత్రం తాను అడ్డుకోలేదని తెలిపారు. తన జీవిత ప్రయాణాన్ని వివరిస్తూ రాసిన ‘బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్’ పుస్తకంలో ఈ విషయాలను ప్రస్తావించారు. ఈ పుస్తకం మంగళవారం ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది. రాహుల్‌కు చిన్నప్పటి నుంచే రాజకీయాలపై ఆసక్తి ఉండేదని సోనియా గుర్తుచేసుకున్నారు. ముప్పు ఉందని తెలిసినా రాజీవ్ ధైర్యంగా రాజకీయాల్లో కొనసాగిన తీరును రాహుల్ గౌరవించేవారని తెలిపారు. రాజీవ్ రాజకీయాల్లోకి వెళ్లవద్దని దశాబ్దాల క్రితమే తాను వేడుకున్నానని, ఆ నిర్ణయం వల్ల కుటుంబం కూడా ప్రమాదకరమైన పరిస్థితుల్లోకి వెళ్లాల్సి వస్తుందని ఆందోళన చెందానని పుస్తకంలో రాశారు. తండ్రి రాజకీయాల్లో కొనసాగడంపై రాహుల్ విభేదించిన సందర్భాలు కూడా ఉన్నాయన్నారు. అయినప్పటికీ రాజీవ్ విలువలు, ధైర్యం పట్ల ఆయనకు ఎంతో గౌరవం ఉండేదని పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని అమేథీ నియోజకవర్గంతో రాహుల్, ప్రియాంక గాంధీ వాద్రాలకు విడదీయలేని అనుబంధం ఉందని సోనియా తెలిపారు. రాహుల్‌ను చిన్నతనంలోనే రాజీవ్ పలుమార్లు అమేథీకి తీసుకెళ్లారని, గ్రామీణ ప్రాంతాల వాస్తవ పరిస్థితులను దగ్గరగా పరిచయం చేసేందుకు కూడా ప్రయత్నించారని గుర్తుచేసుకున్నారు. ప్రియాంక కూడా కుటుంబం పోటీ చేసిన ప్రతి ఎన్నికలో అమేథీలోనే ఉండి పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు దగ్గరయ్యారని చెప్పారు. అయితే ఆ సమయంలో ప్రియాంక ప్రధానంగా తన పిల్లల పెంపకం, బౌద్ధ అధ్యయనాల్లో పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లొమా పూర్తి చేయడంపై దృష్టి పెట్టారని సోనియా వివరించారు. రాహుల్ విదేశాల నుంచి భారత్‌కు వచ్చినప్పుడల్లా తాను లేదా ప్రియాంకతో కలిసి అమేథీకి వెళ్లేవారని తెలిపారు. ఆ పర్యటనల సమయంలోనే అక్కడి ప్రజలతో మరింతగా మమేకమై, వారి తరఫున పనిచేయాలనే ఆసక్తి రాహుల్‌లో పెరిగిందని పేర్కొన్నారు. కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో రాహుల్ ఎంఫిల్ కోసం డెవలప్‌మెంట్ స్టడీస్ ఎంచుకున్నారని సోనియా తెలిపారు. విదేశాల్లో ఉద్యోగం చేస్తున్న సమయంలోనూ భారత్‌లో రాజకీయ పరిణామాలను నిశితంగా గమనించేవారని చెప్పారు. రాహుల్ క్రియాశీల రాజకీయాల్లోకి రావాలని పార్టీ నేతలు బలంగా కోరారని, ఆ నిర్ణయం తీసుకుంటే ఆయన జీవన విధానం పూర్తిగా మారిపోతుందని వివరించారు. ప్రజా జీవితంలోకి వచ్చాక ప్రతి అడుగునా పరిశీలన, విమర్శలు ఎదుర్కోవాల్సి ఉంటుందని రాహుల్‌కు తెలుసన్నారు. తనతో, ప్రియాంకతో చర్చించిన తర్వాత, చాలాసేపు ఆలోచించి ఆయన రాజకీయాల్లోకి రావాలని నిర్ణయించుకున్నారని సోనియా వెల్లడించారు. 2004 మార్చిలో అమేథీ నుంచి పోటీ చేస్తానని రాహుల్ ప్రకటించారు. సోనియా గాంధీ పక్కనే ఉన్న రాయ్‌బరేలీ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగారు. తొలి ఎన్నికలోనే రాహుల్ భారీ మెజార్టీతో గెలిచారని సోనియా పేర్కొన్నారు. అనంతరం తన బాధ్యతలను ఉత్సాహంగా స్వీకరించి, రాజీవ్ గాంధీ తరహాలో గ్రామీణ అమేథీలో పరిశ్రమలు, వ్యాపార సంస్థల ఏర్పాటుకు కృషి చేశారని తెలిపారు.

రైతు భరోసా నిధుల విడుదలకు లైన్ క్లియర్.. త్వరలోనే అకౌంట్లోకి..! ఈ సారి అందరికీ..



రైతు భరోసా నిధుల విడుదలకు రంగం సిద్ధమైంది. ప్రభుత్వం త్వరలో విడుదల చేసేందుకు సిద్ధమవుతోంది. యాసంగి సీజన్ మొదలుకావడంతో రైతులు పెట్టుబడి సాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఎల్‌నినో పరిస్థితుల క్రమంలో ప్రభుత్వం కూడా త్వరగా విడుదల చేయాలని భావిస్తోంది. దీంతో త్వరలోనే రైతులకు అందే అవకాశముంది. తెలంగాణలో యాసంగి సీజన్ మొదలైంది. దీంతో పెట్టుబడి సాయం ఎప్పుడెప్పుడు అందుతుందా అని రైతులు ఎదురుచూస్తున్నారు. ప్రతీ ఏటా వానాకాలం, యాసంగి సీజన్లలో ప్రభుత్వం రైతు భరోసాను అందిస్తోంది. ఈ ఏథకం కింద ప్రతీ ఏడాది ఎకరానికి రూ.12 వేలు అందిస్తోందగా.. వీటిని రెండు విడతలుగా జమ చేస్తోంది. తొలి విడత వానాకాలం సీజన్‌లో ఎకరానికి రూ.6 వేల చొప్పున ఇస్తోండగా.. ఆ తర్వాత యాసంగి సీజన్‌లో రెండో విడతను అందిస్తోంది. ప్రస్తుతం యాసంగి సీజన్ మొదలుకావడంతో త్వరలోనే రైతు భరోసా విడుదలకు రేవంత్ సర్కార్ సిద్ధమవుతోంది. ఎల్‌నినో క్రమంలో త్వరగానే రిలీజ్ చేయాలని భావిస్తోంది. ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో కూడా దీనిపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. త్వరలోనే రైతు భరోసా నిధులు..! ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షాలు లేకపోవడంతో చాలామంది రైతులు పంట సాగుకు దూరమయ్యారు. పంట సాగు చేసే భూములకు మాత్రమే రైతు భరోసా అందిస్తామని గతంలో ప్రభుత్వం కండీషన్ పెట్టింది. దీంతో యాసంగి సీజన్‌లో పంటలు వేయని రైతుల అకౌంట్లలో రైతు భరోసా జమ కాదనే ప్రచారం జరుగుతోంది. దీంతో రైతుల ఆందోళనలో ఉన్నారు. ఈ క్రమంలో రేవంత్ సర్కార్ కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఎల్‌నినో పరిస్థితుల వల్ల పంట సాగు చేపట్టని రైతులకు కూడా యాసంగి సీజన్లో రైతు భరోసా అందించాలని నిర్ణయించారు. కరువు పరిస్థితుల క్రమంలో పంట సాగు చేయని రైతులకు కూడా డబ్బులు జమ చేయనున్నారు. పంట సాగు చేసినా, చేయకపోయినా ప్రతీ లబ్ధిదారుడికి నగదు అందించే దిశగా ప్రభుత్వం కసరత్తులు చేస్తోంది. వానాకాలం సీజన్‌లో 1.48 కోట్ల ఎకరాలకు రూ.8,759 కోట్లు అందించారు. దీని వల్ల 70.40 లక్షల మంది రైతులకు లబ్ధి పొందారు. ప్రతీ రైతు అకౌంట్లోకి డబ్బులు.. ఈ సారి కూడా పంట సాగుతో సంబంధ లేకుండా ప్రతీ రైతుకు రైతు భరోసా అందించనున్నారు. దీంతో అర్హులైన ప్రతీ లబ్ధిదారుడి ఖాతాలో డబ్బులు పడనున్నాయి. త్వరలోనే దీనికి సంబంధించి ప్రభుత్వం నుంచి ప్రకటన వచ్చే అవకాశముంది. గత ప్రభుత్వం రైతుబంధు పథకం ద్వారా ప్రతీ ఏడాది ఎకరానికి రూ.10 వేల చొప్పున అందించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పెట్టుబడి సాయాన్ని రూ.12 వేలకు పెంచింది. దీంతో ప్రతీ ఏడాది ఎకరానికి రూ.12 వేల చొప్పున అందిస్తోంది. అయితే కేవలం పంట సాగు చేస్తున్న భూములకు మాత్రమే రైతు భరోసా అందిస్తామని కొత్త రూల్ తీసుకొచ్చారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చ్ఞపట్టి వ్యసాయ భూములను గుర్తించారు. వారికి మాత్రమే పెట్టుబడి సాయం అందించారు.

జనక్సల్ రహిత భారత్ తర్వాత ఇదే మన ప్రధాన లక్ష్యం: అమిత్ షా

2028 డిసెంబర్ 31 నాటికి డ్రగ్స్ రహిత గుజరాత్ లక్ష్యమన్న అమిత్ షా

దేశవ్యాప్తంగా 2029 నాటికి డ్రగ్ ఫ్రీ ఇండియా సాధన

డ్రగ్స్ సమాచారం కోసం డిసెంబర్ 1 నుంచి హెల్ప్‌లైన్ 1033

అహ్మదాబాద్‌లో రూ.1,400 కోట్ల పనులను ప్రారంభించిన అమిత్ షా

మాదకద్రవ్యాల నిరోధానికి ప్రజా భాగస్వామ్యం తప్పనిసరి



2028 డిసెంబర్ 31 నాటికి గుజరాత్‌ను పూర్తిగా మాదకద్రవ్యాల రహిత (డ్రగ్ ఫ్రీ) రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా ‘డ్రగ్ ఫ్రీ ఇండియా’ సాధనకు 2029 డిసెంబర్ 31ని గడువుగా నిర్ణయించామని, అయితే ప్రధాని నరేంద్ర మోదీ, తానూ గుజరాత్‌కు చెందిన వారం కావడంతో రాష్ట్రం ఏడాది ముందే ఈ లక్ష్యాన్ని అందుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అహ్మదాబాద్‌లో సోమవారం జరిగిన కార్యక్రమంలో సుమారు రూ.1,400 కోట్ల విలువైన అభివృద్ధి పనులను అమిత్ షా ప్రారంభించారు. వీటిలో ఇస్కాన్-సనంద్ ఎలివేటెడ్ కారిడార్‌తో పాటు పలు గృహ నిర్మాణ ప్రాజెక్టులు ఉన్నాయి. అనంతరం ఆయన మాట్లాడుతూ, దేశాన్ని నక్సల్స్ రహితంగా మార్చిన తర్వాత తదుపరి ప్రధాన లక్ష్యం డ్రగ్స్ రహిత భారత్‌ను నిర్మించడమేనని అన్నారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాల నియంత్రణ కోసం డిసెంబర్ 1 నుంచి ‘1033’ టోల్‌ఫ్రీ నంబర్‌ను అందుబాటులోకి తెస్తున్నట్లు వెల్లడించారు. ప్రజలు డ్రగ్స్ అక్రమ రవాణా, వినియోగంపై ఈ నంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చని, వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ప్రత్యేక కంట్రోల్ రూమ్ ద్వారా తక్షణమే కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. డ్రగ్స్ విక్రయాల ద్వారా వచ్చే నిధులు ఉగ్రవాద కార్యకలాపాలకు చేరుతున్నాయని హెచ్చరించారు. డ్రగ్స్ మహమ్మారిని అంతం చేయడంలో ప్రజల భాగస్వామ్యం కీలకమని అమిత్ షా పేర్కొన్నారు. విద్యార్థుల ప్రవర్తనను ఉపాధ్యాయులు నిశితంగా గమనించాలని సూచించారు. బాధితులకు చికిత్స అందించేందుకు డీ-అడిక్షన్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, వారి వివరాలు కూడా బయటకు రానివ్వమని ఆయన స్పష్టం చేశారు.

క్లింటన్ ఆకర్షణీయమైన మహిళలను దొంగచాటుగా గమనించడం చూశాను: సోనియా గాంధీ

ఆత్మకథలో సోనియా గాంధీ సంచలన వివరాలు

2000వ సంవత్సరంలో భారత పర్యటనకు వచ్చిన బిల్ క్లింటన్

అధికారిక విందు ఏర్పాటు చేసిన అప్పటి ప్రధాని వాజ్ పేయి

తన ఆత్మకథలో క్లింటన్ తీరును వివరించిన సోనియా

తోడికోడలు మేనకా గాంధీతో సంబంధాలు క్షీణించిన తీరును కూడా ప్రస్తావించిన సోనియా



కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ (సీపీపీ) చైర్‌పర్సన్ సోనియా గాంధీ తన ఆత్మకథ ‘బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్’లో కుటుంబ, వ్యక్తిగత, అంతర్జాతీయ అంశాలపై ఎన్నో కీలక విషయాలను పంచుకున్నారు. 2000 సంవత్సరంలో అప్పటి అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ భారత పర్యటనకు సంబంధించిన పలు ఆసక్తికర జ్ఞాపకాలను కూడా సోనియా గాంధీ పుస్తకంలో ప్రస్తావించారు. అప్పట్లో ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి ఏర్పాటు చేసిన అధికారిక విందులో క్లింటన్ ప్రవర్తనను ఆమె గమనించిన తీరును వివరించారు. అప్పటికే మోనికా లెవిన్స్కీ వివాదం సద్దుమణిగినప్పటికీ, ‘పాత అలవాట్లు అంత త్వరగా పోవు’ అన్నట్లుగా విందులో ఉన్న ఆకర్షణీయమైన మహిళలను క్లింటన్ చాటుగా గమనిస్తూ ఉండటాన్ని తాను చూశానని ఆమె రాశారు. అలాగే కశ్మీర్ అంశాన్ని క్లింటన్ ఒక ప్రమాదకరమైన ‘న్యూక్లియర్ ఫ్లాష్‌పాయింట్’గా అభివర్ణించారని తెలిపారు. వీరితో పాటు 2008లో ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు నికోలస్ సర్కోజీ భారత్ పర్యటన, ఆ తర్వాత ఆయన కార్లా బ్రూనీతో కలిసి వచ్చిన సందర్భాలను, బ్రిటన్ ప్రిన్సెస్ డయానాతో తనకు గల పరిచయాన్ని కూడా సోనియా ఈ పుస్తకంలో విస్తృతంగా వివరించారు. ముఖ్యంగా 1992లో భారత్ వచ్చినప్పుడు డయానాలోని విషాదం, తన తల్లితో డయానా ఇటాలియన్‌లో మాట్లాడిన తీరు, లండన్‌లోని ఓ హెయిర్ డ్రెస్సర్ వద్ద డయానాను అనుకోకుండా కలిసినప్పుడు జరిగిన చిన్నపాటి సంభాషణలను సోనియా గాంధీ తన ఆత్మకథలో నెమరువేసుకున్నారు. ముఖ్యంగా తన తోడికోడలు, ప్రస్తుత బీజేపీ నాయకురాలు మేనకా గాంధీతో ఉన్న సంబంధాలు, కాలక్రమంలో అవి ఎలా క్షీణించాయనే విషయాన్ని ఆమె వివరంగా ప్రస్తావించారు. 1973 చివరి నాటికి సంజయ్ గాంధీ ద్వారా మేనక కుటుంబానికి పరిచయమయ్యారని, అప్పట్లో ఆమె ఎంతో ఉత్సాహవంతురాలైన చురుకైన అమ్మాయి అని సోనియా పేర్కొన్నారు. ఏడాది తిరిగేసరికి 18 ఏళ్ల వయసులో మేనక, సంజయ్ వివాహం జరిగిందని, తొలినాళ్లలో మేనక రాక ఇంట్లో ఎంతో ఆహ్లాదకరమైన మార్పు తెచ్చిందని గుర్తుచేసుకున్నారు. ప్రియాంకా గాంధీ తరచూ తన పిన్ని గదికి వెళ్లి ఆమె చెప్పే కథలను ఎంతో ఆసక్తిగా వినేవారని తెలిపారు. అయితే క్రమంగా ఇంట్లోని పరిస్థితులు మారడం ప్రారంభించాయని సోనియా వివరించారు. ఇంట్లోని సిబ్బంది తనను ‘బహురాణి’ అని, మేనకను ‘ఛోటీ బహు’ అని పిలిచేవారని, అత్తగారు ఇందిరా గాంధీ ఇద్దరినీ సమానంగా చూసినప్పటికీ, మేనక ఆ సంబోధనలను తనను కించపరిచేలా ఉన్నట్లు భావించేవారని తెలిపారు. సంజయ్, మేనకల మధ్య మనస్పర్థలు క్రమంగా తీవ్రస్థాయికి చేరి, నాలుగు గోడల దాటి బయటకు వచ్చేవని రాశారు. కోపం వచ్చినప్పుడు మేనక ఇందిరా గాంధీ సమక్షంలోనే ఇంట్లో మాట్లాడకూడదని అసభ్య పదజాలాన్ని ఉపయోగించేవారని, అది తమకు తీవ్ర దిగ్భ్రాంతి కలిగించేదని పేర్కొన్నారు. 1977 ఎమర్జెన్సీ తర్వాత జరిగిన ఎన్నికల్లో ఇందిరా గాంధీ, సంజయ్ గాంధీ ఓటమి పాలైన నేపథ్యంలో మేనక ప్రభావం వల్ల రాజీవ్, సంజయ్ సోదరుల మధ్య దూరం పెరిగిందని సోనియా వివరించారు. సంజయ్ మొండితనం, తొందరపాటు నిర్ణయాలే ఆ ఘోర పరాజయానికి కారణమని రాజీవ్ ఆగ్రహం వ్యక్తం చేయగా, మేనక జోక్యం చేసుకోవడంతో కుటుంబంలో విభేదాలు మరింత పెరిగాయన్నారు. 1980 జూన్ 23న విమాన ప్రమాదంలో సంజయ్ గాంధీ మరణించిన తర్వాత పరిస్థితులు మరింత విషమించాయి. కేవలం 23 ఏళ్ల వయసు ఉన్న మేనకకు అప్పుడే క్రియాశీల రాజకీయ బాధ్యతలు అప్పగించడం తొందరపాటు అవుతుందని, పైగా మూడు నెలల పసికందు ఉన్నందున ఓపిక పట్టాలని ఇందిరా గాంధీ భావించారు. కానీ 1981 మార్చిలో ఆరెస్సెస్, రాజకీయ ప్రత్యర్థులకు చెందిన వసుంధర రాజే ఇంట్లో వరుణ్ గాంధీ మొదటి పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం వివాదానికి దారితీసింది. ఆ తర్వాత ఇందిరా గాంధీ లండన్ పర్యటనలో ఉండగానే మేనక తన సామాన్లు సర్దుకుని, ఇందిరపై తీవ్ర ఆరోపణలు చేస్తూ ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయారని సోనియా పేర్కొన్నారు.తొలి బిడ్డ మరణం.. గుండె పగిలిన విషాదంతోడికోడలితో విభేదాల అంశాన్ని ప్రస్తావించిన అనంతరం, తన వైవాహిక జీవితంలో ఎదురైన అత్యంత తీవ్రమైన వ్యక్తిగత విషాదాన్ని సోనియా గాంధీ గుర్తుచేసుకున్నారు. రాహుల్ గాంధీ పుట్టడానికి ఏడాది ముందు, అంటే 1969 జనవరి 18న నెలలు నిండకుండానే తమకు తొలి సంతానంగా పండంటి మగబిడ్డ జన్మించాడని తెలిపారు. నల్లటి జుట్టు, సన్నటి వేళ్లతో ఎంతో అందంగా కనిపించిన ఆ బిడ్డను చూసి తాము ఎంతగానో మురిసిపోయామని, అయితే ఆ ఆనందం కొన్ని గంటలకే ఆవిరైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంక్యుబేటర్‌లో ఉన్న ఆ చిన్నారి హఠాత్తుగా కన్నుమూశాడన్న వార్త తమను తీవ్ర దిగ్భ్రాంతికి, శోకసంద్రానికి గురిచేసిందని పేర్కొన్నారు.ఆ వార్త వినగానే తాను, రాజీవ్ గాంధీ తట్టుకోలేక కన్నీరుమున్నీరయ్యామని, అప్పటికే ప్రధానిగా అధికారిక పర్యటనల్లో ఉన్న ఇందిరా గాంధీ వెంటనే పర్యటనలను రద్దు చేసుకుని ఆసుపత్రికి చేరుకున్నారని తెలిపారు. కళ్లు వాచిపోయి, ఎర్రబడిన స్థితిలో ఇందిర తమను హత్తుకుని ఓదార్చారని రాశారు. ఆ సమయంలో సంప్రదాయం ప్రకారం బిడ్డ భౌతికకాయాన్ని నదిలో కలపడానికి తాను అంగీకరించలేదని, దీంతో దక్షిణ ఢిల్లీలోని మెహ్రౌలీలో ఉన్న ఫిరోజ్ గాంధీ వ్యవసాయ క్షేత్రంలో బొగన్‌విల్లా పూల చెట్టు కింద ఖననం చేశామని వెల్లడించారు. చాలా కాలం పాటు తాము అక్కడికి వెళ్లిన ప్రతిసారీ ఆ చెట్టు వద్ద ఒక పువ్వును ఉంచి నివాళులర్పించేవారమని ఆమె గుర్తుచేసుకున్నారు.

సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ భేటీ

కొత్త పారిశ్రామిక పాలసీలకు గ్రీన్ సిగ్నల్

భారీ పరిశ్రమలకు ఏపీ కేబినెట్ ఆమోదముద్ర



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన వెలగపూడిలోని సచివాలయంలో ఈరోజు జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం లభించింది. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి, పెట్టుబడుల ఆకర్షణ, యువతకు భారీగా ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా కేబినెట్ పలు ప్రధాన ప్రాజెక్టులకు ఆమోద ముద్ర వేసింది. ఈ సమావేశంలో ఏవీజీసీ-ఎక్స్‌ఆర్ పాలసీ 2026-31, ఏపీ రోబోటిక్స్ - ఫిజికల్ ఏఐ విధానాలతో పాటు సెమీ కండక్టర్ పాలసీ సవరణలకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విశాఖ జిల్లా భీమునిపట్నంలో రూ.31,387 కోట్లతో ఏఎం ఇంటెలిజెన్స్ ఆధ్వర్యంలో 512 మెగావాట్ల గ్రీన్ ఇంటిగ్రేటెడ్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. నాయుడుపేటలో రూ.4,000.20 కోట్లతో కార్బన్ కాస్మో బ్యాటరీ మెటీరియల్ తయారీ ప్లాంట్ ఏర్పాటుకు మార్గం సుగమమైంది. అలాగే భోగాపురంలో రిలయన్స్ గిగా స్కేల్ ఏఐ డేటా సెంటర్‌కు 25 ఎకరాలు, తిరుపతిలో డిక్సన్ టెక్నాలజీస్‌కు స్థలం కేటాయింపునకు ఆమోదం లభించింది. అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో రూ.570.20 కోట్లతో ఈపాక్ యూనిట్ కు ఆమోదముద్ర వేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా 2,565 మందికి ఉపాధి లభించనుంది. పశ్చిమ గోదావరిలో రూ.236.92 కోట్లతో రవళి స్పిన్నర్స్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ ప్రాజెక్టు ద్వారా 1,569 మందికి ఉపాధి లభించనుంది. నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్కులో హెటిరో సంస్థలకు 173.82 ఎకరాలు కేటాయించారు. మరోవైపు, రాష్ట్రంలో రోడ్డు భద్రత కోసం డీజీపీ ఆధ్వర్యంలో ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటు, తిరుమల శ్రీవారి ఆలయంలో ‘ప్రధాన సన్నిధి యాదవ’, ‘సన్నిధి యాదవ’ పోస్టుల సృష్టికి కేబినెట్ నిర్ణయించింది. థర్మల్ విద్యుత్‌కు ప్రత్యామ్నాయంగా ఎస్ఎంఆర్ టెక్నాలజీతో అణు విద్యుత్ ప్లాంట్ల సాధ్యాసాధ్యాల పరిశీలనకు, రాజధాని పరిధిలోని శాఖమూరులో కేంద్రీయ విద్యాలయానికి భూ కేటాయింపునకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.local-guidenews.com,contact:8977761499\\\